

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

5-6-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 124 పేజీలు: 16 వెల: 6.50


ముజిబుర్ రహ్మాన్ జాతిపిత గుర్తింపు రద్దు 5లో

హమాస్ కొత్త అధినేతగా అల్ హద్దాద్!



విజయోత్సవంలో విషాదం..

## బెంగళూరు స్టేడియంలో
# తొక్కిసలాట

**11 మంది మృతి, 50మందికి పైగా గాయాలు**

కోహ్లి బృందం అభినందన సమావేశానికి తరలివచ్చిన లక్షల మంది అభిమానులు

చిన్నస్వామిస్టేడియం గేట్లు బద్దలు కొట్టి తోసుకువచ్చిన ఘటనలో పలువురికి గాయాలు

పరిస్థితి అదుపు తప్పడంతో లాఠీఛార్జి

ఘటనపై న్యాయవిచారణకు ఆదేశించిన సిఎం సిద్దరామయ్య

మృతుల కుటుంబాలకు రూ.10లక్షల పరిహారం

ప్రధాని మోడీ, బిసిసిఐ దిగ్భ్రాంతి

**బెంగళూరు, జూన్ 4:** ఐపిఎల్ 18వ సీజన్‌లో ఛాంపియన్‌ట్రోఫీ గెలుచుకుని స్వరాష్ట్రానికి తిరిగివచ్చిన రాయల్‌ఛాలెంజర్స్ విజయోత్సవ వేడుకలు విషాదాన్ని నింపాయి. భారీ ఎత్తున తరలివచ్చిన కోహ్లి, ఆర్సీబీ అభిమానులు తోసుకురావడంతోపోలీసులకు సైతం కట్టడిచేయడం కష్టం అయింది. ఈ తొక్కిసలాటలో 11 మంది చనిపోగా 50 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ట్రోఫీని గెలుచుకని బెంగళూరుకు ప్రత్యేక విమానంలో వచ్చిన కోహ్లి బృందానికి కర్ణాటక ప్రభుత్వం అభినందన సభ ఏర్పాటుచేసింది. నగరంలోనిచిన్నస్వామి స్టేడియంలో ఈకార్యక్రమం ఏర్పాటుచేసారు. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈసభ ఏర్పాటయింది. ఈ కార్యక్రమానికి ఉచిత పాస్‌లు అందించినట్లు కూడా తేలింది. పాస్‌లు లేని అభిమానులు ఒక్కసారిగా భారీ సంఖ్యలో వచ్చిపడ్డారు. భద్రతా బలగాలు ఉన్నప్పటికీ అభిమాన గుంపులు ఎక్కువ కావడంతోపరిస్థితి అదుపు తప్పింది. 18వ నెంబరు గేట్ వద్ద పెద్ద ఎత్తున తొక్కిసలాటజరిగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీఛార్జిచేసారు. అయినా కూడా అభిమానులు ఎక్కడా తగ్గలేదు. ఎయిర్ పోర్టునుంచి చిన్నస్వామి స్టేడియం వరకూ ఆర్సీబీ జెండాలు చేతబూనిన అభిమానులు ఇంత భారీ సంఖ్యలో వస్తారని ఎవ్వరూ ఊహించలేదు. లక్షమందికిపైగా వచ్చినట్లు కెసిఏ అంచనా >>2

ఆర్‌సిబి అభిమానులకు క్షమాపణ చెప్పిన డికె 2లో

## అన్ని జిల్లా కేంద్రాలలో
# పి-4 కార్యాలయాలు



బుధవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశ దృశ్యం

సిఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రి మండలి భేటీ

సిఆర్‌డిఎ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం

వివిధ సంస్థలకు భూకేటాయింపులపై రాయితీలకు ఆమోదం

248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి

17మంది యావజ్జీ ఖైదీలకు క్షమాభిక్ష

వైఎస్సార్ జిల్లాపేరు వైఎస్సార్ కడపగా మార్పు

జగన్ తప్పులు చేసినట్లు రుజువైతేనే చర్యలు: సిఎం

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** తనను జైల్లో పెట్టారని జగన్‌ను కూడా జైలులో పెడతామంటే ఎలా కుదురుతుంది..అది కరెక్ట్ కాదు కదా అని మంత్రులతో సీఎం అన్నారు. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా.. జగన్ తప్పుచేశాడు కదా? మనం ఎందుకు చర్యలు తీసుకోకూడదు అని మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రశ్నించగా అతను తప్పులు చేసినట్లు రుజువులు ఉంటే చట్టానికి దొరికితే మనం చర్యలు తీసుకోవాలి. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం భేటీ జరిగింది. వివిధ సంస్థలకు చేసిన భూకేటాయింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అదే విధంగా సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆమోదించారు. సత్ప్రవర్తన కలిగిన 17 మంది జీవిత ఖైదీల విడుదలకు ఆమోదం తెలిపిన మంత్రివర్గం, జైళ్లలో సంస్కరణలు తేవాలని నిర్ణయించారు. ఉద్దానం, కుప్పం రక్షితనీటి సరఫరాకు వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చేందుకు ఆమోదించారు. 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు, వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ సమావేశంలో ఆమోదముద్ర వేశారు. పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు నిర్ణయించారు. పరిశ్రమలకు సంబంధించి 2025 చట్టంలో పలు నిబంధనల సవరణలపై చర్చించారు. మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదించారు. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యాలు కల్పించాలని, పరిశ్రమలు, కార్పొరేట్ రంగంలో పనిచేసేందుకు మహిళలకు అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం తెలిపిన మంత్రివర్గం,కుప్పం నియోజకవర్గంలో రూ.8.22 కోట్లు వయబిలిటీ గ్యాప్ ఫండ్ విడుదల చేయాలని నిర్ణయించారు. పలు సంస్థలకు >>2

# నియంతలు కొట్టుకుపోయిన రోజు జూన్-4

## యేడాది కూటమి పాలన సందర్భంగా సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** మహా ప్రజా విప్లవంతో ఏపీలో దుష్టుని రాజ్యం అంతరించిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.ఇక జనం జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రజలు దగ్గరకు రానివ్వరన్నారు. వైకాంగ్రెస్ పార్టీ అదృశ్యం కావడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి సరిగ్గా ఏడాది కావడంతో ఈ ఘనవిజయాన్ని గుర్తు చేస్తుకుంటూ సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. జూన్ 4న ప్రజల తీర్పుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని గుర్తు చేశారు. అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు అని, సైకో పాలనకు అంతం పలికి ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు అని స్పష్టం చేశారు. ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు అని వెల్లడించారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమా >>2

# 700 ఎలక్ట్రికల్ బస్సులు

## ఆర్టీసి రీజనల్ ఛైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి

**వెంకటగిరి, జూన్ 4, ప్రభాతవార్త:** కాలుష్య నివారణకు మొదట విడుదల 700 ఎలక్ట్రికల్ బస్సులను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు నెల్లూరు ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్, రాష్ట్ర బోర్డు డైరెక్టర్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి ఆర్టీసీ డిపో, బస్టాండ్లను ఆయన పరిశీలించారు. మొదటి విడుదల 700 బస్సులను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వనున్నట్లు తెలిపారు. అంచలంచెలుగా అన్ని డిపోలకు ఎలక్ట్రికల్ బస్సులను తెప్పిస్తామని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఆర్టీసీ సమస్త లక్ష్యమని చెప్పారు. బస్సులను పరిశుభ్రంగా ఉంచడం, సమయానికి నడపడం వంటి కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఆర్టీసీ డిపో కార్యాలయం, బస్టాండు పైన పెచ్చులు ఊడుతున్నాయని వీటి రిపేర్లకు నిధులు తెప్పిస్తానని తెలిపారు. ఆగస్టు నెల 15 నుండి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో 300 మె.వా సౌర విద్యుత్ ప్లాంట్లు

## ఎస్ఎఇఎల్ సంస్థ ఏర్పాటు

**విజయవాడ, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో భారీ సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుంది.ఎస్ఏఈఎల్ సోలార్ ఎంహెచ్‌పీ1 ప్రైవేటు లిమిటెడ్ సంస్థ దీన్ని ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు రూ.1130 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకి) నిర్వహించిన కాంపిటీటివ్ బిడ్డింగ్‌లో ఎస్ఏఈఎల్ 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్‌ను దక్కించుకుంది. రాష్ట్రంలో ప్రాజెక్టు ఏర్పాటు చేయనుండటంతో, ఆ సంస్థతో డిస్కంలు విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని(పీపీఏ)కుదుర్చుకోవాల్సిన అవసరం లేదు. విద్యుత్ ఎక్స్‌పోర్ట్ పాలసీ నిబంధనలు వర్తిస్తాయి. దీని ప్రకారం ప్రాజెక్ట్ నుండి వచ్చే విద్యుత్‌ను తొలి ప్రాధాన్యత కింద రాష్ట్రం కోరితే ఇవ్వాల్సి ఉంటుంది. లేకుంటే ఆ విద్యుత్‌ను ఇతర రాష్ట్రాల్లో సంస్థ విక్రయిస్తుంది. ఎస్ఏఈఎల్ సుమారు 6.5 గిగావాట్ల కంటే ఎక్కువ ఇండిపెండెంట్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను(ఐపీపీ) నిర్వహిస్తోంది. ఆధునాతన టన్నెల్ ఆక్సైడ్ పాసివేటెడ్ కాంట్రాక్ట్(టాప్‌కాన్)సాంకేతికను వినియోగించి 3.5 గిగావాట్ల సామర్థ్య ఉన్న సౌరమాడ్యూల్ తయారీ యూనిట్‌నూ నిర్వహిస్తోంది. పంజాబ్,హర్యానా,రాజస్థాన్‌లలో 11 వేస్ట్ టు ఎనర్జీ (చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి) ప్లాంట్లను నిర్వహిస్తోంది. వాటి ద్వారా ఏటా 2 మిలియన్ టన్నుల వ్యవసాయ వ్యర్థాలను సంస్థ వినియోగిస్తోంది.ప్రాజెక్ట్ ఏర్పాటుకు అవసరమైన నిధులను విదేశీ ఆర్థిక సంస్థల నుంచి సమకూర్చుకోనున్నట్లు సంస్థ తెలిపింది. ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్(ఏఐఐబీ) న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్(ఎన్‌డీబీ).సొసైటీ జనరల్ గ్రూప్‌లు ఒక్కొక్కటి 44 మిలియన్ డాలర్ల (రూ.377కోట్లు) చొప్పున అందిస్తాయని సెకికి దాఖలు చేసిన బిడ్డింగ్ ప్రతిపాదనల్లో తెలిపింది. ఈ మొత్తాన్ని ప్రాజెక్ట్ అమలు, అభివృద్ధి, నిర్వహణకు సంస్థ వినియోగించనుంది. విద్యుత్ ఎక్స్‌పోర్ట్‌పాలసీ కింద 16 వేల మెగావాట్ల >>2



ఆచార్య ఎవివిఎస్ స్వామి

## నేడే ఎపి ఎడ్‌సెట్ పరీక్ష

### ఏర్పాట్లు పూర్తి: ఆచార్య ఎవివిఎస్ స్వామి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్ 4, ప్రభాతవార్త:**రాష్ట్రవ్యాప్తంగా 2025-26విద్యా సంవత్సరంలో బిఈడి కోర్సుల్లో ప్రవేశాల కొరకు నిర్వహించే ఏపి ఎడ్‌సెట్-2025 ఆన్‌లైన్ కంప్యూటర్ బెస్డ్ టెస్టుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పర్యావరణ విభాగం ప్రొఫెసర్,ఏపి ఎడ్‌సెట్ -2025 కన్వీనర్ ఆచార్య ఏవివిఎస్ స్వామి తెలిపారు. ఎడ్‌సెట్ ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్టుకు మొత్తం 17,795మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నట్లు వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 87 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గురువారం >>2

# యేడాదైనా హామీల అమలు హుళక్కి..

**వైఎస్సార్సీ ఆధ్వర్యంలో రాష్ట్రమంతా 'వెన్నుపోటు దినం'**

ఒక్క యేడాదిలో రూ.లక్షా యాభైవేల కోట్ల అప్పు చేసిన కూటమి ప్రభుత్వం: మాజీ మంత్రి బుగ్గన

**విజయవాడ, జూన్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** సూపర్ సిక్స్ సహా 143 హామీలతో ప్రజలను నమ్మించి ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయలేదు. చంద్రబాబు చేసిన ఈ మోసంపై ప్రజల తరపున వైఎస్సార్‌సీపీ ఉద్యమబాట పట్టింది. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ పిలుపు మేరకు ఏపీ ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజైన ఇవాళను వెన్నుపోటు దినంగా పాటించాలని నిర్ణయించి నిరసనలకు దిగింది. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ఆందోళన, వెన్నుపోటు దినంలో పాల్గొంటున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు, కూటమి సర్కార్ ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిందని ప్రజాగ్రహం, చంద్రబాబు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని నినాదాలు చేశారు. చంద్రబాబు అబద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రోజు, ఓట్లేసిన ప్రజలకే వెన్నుపోటు పొడిచిన రోజు ఈ రోజు. అప్పుడు మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారనుకుంటే ఏడాది కాలంగా ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారు. చంద్రబాబు గతంలో కూడా చెప్పిన హామీలను నెరవేర్చిన ఘనత ఎప్పుడూ లేదని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. చంద్రబాబు మారాడు మారాడు అనుకుంటే చంద్రబాబు ఎప్పటికీ మారడు. డోన్‌లో వైఎస్సార్‌సీపీ వెన్నుపోటు దినం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మూడ లక్షల కోట్లు అప్పు చేస్తే నేడు కూటమి ప్రభుత్వం సంవత్సరంలోనే లక్ష యాభై వేల కోట్లు అప్పు చేసిందన్నారు. కరెంటు బిల్లులు పెంచబోమని చెప్పి ఇష్టం వచ్చినట్లు పెంచి సూపర్ సిక్స్ అంటూ పిల్లల నుంచి ముసలి వారి వరకు మోసం చేశారు. సంపద సృష్టిస్తాం అని చెప్పి చివరకు పథకాల హామీలలో చేతులు ఎత్తేస్తున్నారని విమర్శించారు.

పులివెందులలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలప్పుడు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెం టీ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, నెలకు రూ.1500, రైతన్నలకు ఏడాదికి రూ.20000, అమ్మఒడి, ఫీజు రీయింబర్స్ మెంట్ ఆరోగ్యశ్రీ పథకాలను నిర్వీర్యం చేశారు.

పులివెందుల మెడికల్ కాలేజీకి 50 సీట్లు వస్తే వెనక్కు పంపిన నీచ చరిత్ర చంద్రబాబుది అన్నారు. పులి వెందుల నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో 90శాతం పనులు అయితే మిగిలిన 10 శాతం పనులను ఈ ప్రభుత్వం చేయలేదని వైఎస్సార్సీ నేతలు విమర్శించారు.

# జులై 21 నుంచి వర్షాకాల పార్లమెంటు 2లో

ఆగస్టు 12 దాకా సమావేశాలు




## 'కల్తీ' నెయ్యి కేసులో
# 'మాజీ'లకు నోటీసులు!

### సిట్ అదుపులో వైవి పిఎ అప్పన్న

### సాక్ష్యాధారాలతో లోతుగా విచారణ

**తిరుమల,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీకి స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరాలో కల్తీనెయ్యితో సరిపెట్టుకున్నారని బలమైన ఆరోపణలపై సిబిఐ సిట్ అధికారులు సాక్ష్యాధారాలు సేకరించారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు ప్రధాన నిందితులు తమిళనాడు ఏఆర్ డెయిరీ ఎండి రాజశేఖరన్, నెయ్యిసరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌లోని పరాగ్‌డెయిరీ, ప్రీమియర్ అగ్రిఫుడ్స్,అల్ఫామిల్క్‌ఫుడ్స్, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాలను సిట్ నాలుగునెలల క్రిందటే అరెస్టుచేసి కీలక ఆధారాలు రాబట్టింది. వీరేగాక మరో ఐదారుగురు టిటిడి ఉద్యోగులను సిట్ అరెస్టుచేసింది. ఇప్పుడు టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వ్యక్తిగత సహాయకుడు(పిఏ) అప్పన్నను, మరో ఆరుగురు టిటిడి ఉద్యోగులను అదుపులోకి తీసుకున్న సిట్ >>2



# ముంబయి, చెన్నై, విశాఖ మునిగి పోతాయా?

శరవేగంగా కరిగిపోతున్న హిమనీ నదాలు

మూడు నగరాలకు జలప్రమాదం ఉందంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ, జూన్ 4:** అభివృద్ధి పేరుతో మానవ జాతి సృష్టిస్తున్న విధ్వంసం కారణంగా ఈ శతాబ్దం చివరి నాటికి భూమి సగటు ఉష్ణోగ్రత 2.7సెంటిగ్రేడ్ పెరిగే అవకాశం ఉందని దీనివల్ల ప్రపంచంలోని పలు దేశాలు మునిగిపోయే ముప్పు ఎదుర్కొంటాయని ఒక సర్వే నివేదిక సంచలనం సృష్టిస్తోంది. పైగా అందులో భారతదేశం కూడా ఉందంటూ ముంబై, విశాఖ, చెన్నై నగరాలు జల సమాధి అవుతాయని కూడా ఆనివేదికలో ప్రస్తావించారు. ఉష్ణోగ్రత పెరుగుదల కారణంగా ఈ శతాబ్దం చివరినాటికి భూమిపై ఉన్న మంచు పర్వతాలు, హిమనీ నదాలు కేవలం పావు వంతు మాత్రమే మిగిలి ఉంటాయని, మిగిలిన మూడు వంతులు కరిగిపోతాయని పేర్కొన్నారు. దీని కారణంగా ప్రపంచంలోని కొన్ని దేశాలతో పాటు భారతదేశంలో ముంబై, చెన్నై, విశాఖపట్నం వంటి తీరప్రాంత నగరాలు జలమయం అవుతాయని చెబుతున్నారు. దాదాపు రెండు అడుగుల మేర నీటిలో మునిగిపోతాయని ఈ సర్వేలో పేర్కొన్నారు అధ్యయనకారులు. ఇప్పటికే స్విట్జర్లాండ్‌లో ఎత్తైన పర్వతాల నుండి ఒక మంచు చరియలు విరిగిపడి దిగువప్రాంతాలలో విధ్వంసం సృష్టించింది. ఈ మంచు తుఫాను దిగువలోయలోని బ్లాటెన్‌అనే గ్రామాన్ని నామరూపాల్లేకుండా చేసింది. అక్కడి ప్రజలకు కనీసం దాని నుండి బయటపడే అవకాశం కూడా లేకుండాపోయింది.క్షణాల్లోనే ఆ ప్రాంతమంతా స్మశానంలా మారింది. బార్చ్ అని పిలువబడే ఈ హిమనీనది వల్ల గ్రామంలోని తొంభైశాతం ప్రాంతం పూర్తిగా నాశనమైంది. ఈ విలయం నుంచి 300మంది తప్పించుకుని బయటపడ్డారు. ఉష్ణోగ్రత మరో తాజా అధ్యయనం ప్రకారం ప్రపంచంలోని హిమానీనదాలు గతంలో అంచనా వేసిన దానికంటే చాలా వేగంగా కరుగుతున్నాయి.



డిప్యూటీ సీఎం పవన్‌కు బుధవారం యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని అందిస్తున్న మంత్రి నారా లోకేష్

# పవన్‌కు లోకేష్ 'యువగళం'

## పాదయాత్రపై రూపొందించిన పుస్తకం బహూకరణ

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అందజేశారు. మంత్రివర్గ సమావేశం సందర్భంగా అమరావతి సచివాలయంలో పుస్తక ప్రతిని పవన్‌కు అందజేశారు. నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృతమైందని పవన్ కల్యాణ్ అన్నారు. ఆనాటి అనుభవాలను కళ్లకి కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేశ్‌ను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. ఈ రోజుకి అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదని చెప్పారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను పవన్ కల్యాణ్‌తో లోకేశ్ పంచుకున్నారు. పవన్ కల్యాణ్‌తో పాటు సహచర మంత్రులందరికీ లోకేశ్ పుస్తకాలు అందజేశారు. ఈ పుస్తకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా 3 వేల 132 కిలోమీటర్ల మేర నారా లోకేశ్ పాదయాత్ర చేశారు. చరిత్రాత్మకంగా సాగిన యువగళం విధానాన్ని వివరిస్తూ ప్రచురించిన కాఫీ టేబుల్ బుక్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ఆవిష్కరించారు.

# నియంతలు కొట్టుకుపోయిన రోజు జూన్-4

>> లు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు అని అన్నారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున విధ్వంసపాలనపై ప్రజలు గెలిచారని, నాటి ప్రజా తీర్పుతో ఉన్మాద పాలన కొట్టుకుపోయిందని వ్యాఖ్యానించారు. వచ్చే నాలుగేళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నాను. విధ్వంస పాలకులపై రాజకీయ పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలు. ఈ రోజు మంత్రి మండలి సమావేశంలో ముఖ్యమంత్రిని మంత్రులంతా అభినందించారు. ప్రజాస్వామ్యం గెలిచిన రోజు అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అరాచక, కక్షపూరిత పాలనపై ప్రజా ఆగ్రహంతో ఘన విజయం సాధించామని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు పాలనానుభవం, పవనన్న ఆశయానికి మోదీ ఆశీస్సులు పుష్కలంగా లభించడంతో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం ప్రారంభమైందని లోకేశ్ పేర్కొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ఐదు కోట్ల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పట్టాలెక్కించామని పేర్కొన్నారు. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ప్రజలిచ్చిన తీర్పుకు ఇవాల్టితో ఏడాది పూర్తి అయిందన్న సీఎం నాటి విజయాన్ని గుర్తు చేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కరిస్తున్నట్లు పేర్కొన్నారు.

# బెంగళూరు స్టేడియంలో తొక్కిసలాట

>> వేసింది. దారిపొడవునా అభిమానులు గోడలు, చెట్లు ఎక్కి కోలాహలంగా కనిపించారు. ఒకదశలో రెండోనెంబరు గేటునుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు దూసుకువచ్చారు. లాఠీఛార్జిచేయడంతో ఒక్కసారిగా పరిస్థితి అదుపుతప్పి ఒకరినొకరు తోసుకుంటూ పరుగులు తీసారు. ఈ క్రమంలోనే 11 మంది మృతిచెందారు. 50మందికిపైగా గాయపడ్డారు. వారిని సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. విషమంగా ఉన్న ముగ్గురిని బౌరింగ్ ఆసుపత్రికి తరలించారు. వీరు అక్కడ చనిపోయారని ప్రకటించారు. వైదేహి మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో మరో నలుగురు చనిపోయారు. కబ్బన్‌పార్క్‌వద్ద ఉన్న గేటునుంచి తోసుకురావడంవల్లనే తొక్కిసలాటజరిగి ఈ ఘోరానికి దారితీసిందని పోలీసులు అంచనావేసారు. గాయపడిన కొందరికి ఆర్సీబీ అభిమానులే సిపిఆర్‌చేసారు. స్టేడియం చుట్టూ కూడాట్రాఫిక్ సమస్య రావడంతో ఎక్కడికక్కడ జామ్ అయిపోయింది. దీనితో గాయపడిన వారిని తరలించడం కూడా పోలీసులకు కష్టమయింది. మృతుల కుటుంబీకులు బౌరింగ్ ఆసుపత్రి ఆవరణలో రోదించడం కనిపించింది. విధాన సౌధ వద్ద కొందరు స్పృహతప్పిపడిపోగా మరి కొందరు స్టేడియంగోడదూకి లోనికి వచ్చేందుకు ప్రయత్నించి తీవ్రగాయాలపాలయ్యారు. బాధితు లందరినీ బౌరింగ్ఆసుపత్రి, వైదేహిమల్టీస్పెషాలిటీ ఆసుపత్రుసమీపంలోని మరికొన్ని క్లినిక్‌లకు తరలించారు.

**అభిమానులు తోసుకురావడంవల్లే దుర్ఘటన: సీఎం సిద్ధరామయ్య:** విజయోత్సవ వేడుకల్లో తమ ఐపిఎల్ టీమ్‌ను చూసేందుకు వచ్చిన అభిమానులు చిన్నగేటునుంచి స్టేడియం లోపలికి తోసుకురావడంవల్లనే ఈ దుర్ఘటన జరిగిందని సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు. చిన్నస్వామి స్టేడియంలో రెండునుంచి మూడు లక్షలమంది అభిమానులు వచ్చారని, ఇంతమంది వస్తారని ఎవ్వరూ ఊహించలేదన్నారు. ఈ స్టేడియం కెపాసిటీ కేవలం 35 వేలకు మించి లేదని ముఖ్యమంత్రి తెలిపారు. స్టేడియంకు చిన్నగేటే ఉందని, వారంతా గేటును బద్దలుకొట్టి లోపలికి రావడంతో తొక్కిసలాట జరిగి ఈ గోరం జరిగిపోయిందన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలచొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. మృతుల్లో ఎక్కువమంది యువకులే ఉండటం పట్ల విచారం వ్యక్తంచేసారు. ఈ ఘటనపై న్యాయవిచారణకు ఆదేశిస్తున్నామనిముఖ్యమంత్రిప్రకటించారు.

**ప్రధానిమోడీ సంతాపం:** ఐపిఎల్ విజయోత్సవాలు, అభినందన సభలో జరిగిన ఘోరంపై ప్రధాని నరేంద్రమోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆనందోత్సాహాలవేళ అనుకోని దుర్ఘటన ఎంతో బాధించిందని మృతుల కుటుంబాలకు మోడీ తన సానుభూతిని ప్రకటించారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌జోషి కూడా ఈ విషాదంపై దిగ్భ్రాంతి వ్యక్తంచేసి మృతుల కుటుంబాలకు ప్రగాఢసంతాపం ప్రకటించారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని పేర్కొంటూ కర్ణాటక ప్రభుత్వ అధికారులను ఈప్రమాదం వివరాలను ఆరాతీసారు.

**ఎయిర్‌పోర్టులో ఆర్సీబీ టీమ్‌కు ఘనస్వాగతం:** అంతకుముందు ప్రత్యేక విమానంలో ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్‌కు డిప్యూటి సీఎం డికెశివకుమార్ స్వయంగా వెళ్లి స్వాగతం పలికారు. కోహ్లీ, కృనాల్‌పాండ్యా, టిమ్‌డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు పుష్పగుచ్ఛం ఇచ్చి వెలకమ్ చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సుల్లో విధాన సౌధకు చేరుకుంది. అక్కడినుంచి చిన్నస్వామి స్టేడియంకు భారీ ఎత్తున బందోబస్తుతో చేరుకున్న టీమ్‌ను చూసేందుకు ఫ్యాన్స్ ఎగబడటంతో భారీ విషాదం చోటుచేసుకుంది. దీనితో అభినందన సభను కొంతసేపు నిలిపివేసారు.

**బిసిసిఐ రియాక్షన్:** బెంగళూరు చిన్నస్వామి స్టేడియం విషాదంపై బిసిసిఐ స్పందించింది. ఆర్సీబి విజయోత్సవానికి మరింత మెరుగైన రీతిలో ఏర్పాట్లుచేయాలి ఉందని అభిప్రాయం వ్యక్తంచేసింది. క్రికెటర్లను చూసేందుకు అభిమానులు పోటీపడతారనే విషయం అందరికీ తెలుసునని విజయోత్సవం నిర్వాహకులు ముందుజాగ్రత్తచర్యలు అభిమానుల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేయాల్సిందని బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు ఏర్పాట్లలో లోపాలున్నట్లుకనిపిస్తోందన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన బిసిసిఐక్షతగాత్రులుసత్వరమే కోలుకోవాలని ఆకాంక్షను వ్యక్తంచేసారు.

## ఆర్సీబీ అభిమానులకు క్షమాపణలు చెప్పిన డికె

**బెంగళూరు, జూన్ 4 :** ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన అత్యంత విషాదకర ఘటనపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ తొక్కిసలాట ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్సీబీ అభిమానులకు, నగరప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఇంతటి ఘోరవిపత్తు జరుగుతుందని ఊహించలేదని, స్టేడియం సామర్థ్యంకంటే ఐదురెట్లు ఎక్కువమంది అభిమానులు రావడం, తమ అభిమాన క్రికెటర్లనుచూసేందుకు తోసుకురావడంతో పరిస్థితి అదుపు తప్పి ఈ దుర్ఘటన జరిగిందని అన్నారు. నగర పోలీస్ కమిషనర్‌తో తాను స్వయంగా మాట్లాడానన్నారు. ఈ తొక్కిసలాటలో ఎంత మంది చనిపోయారో ఇప్పుడే చెప్పలేం. ప్రజలు కాస్త సంయమనంతో ఉండాలి. ఆర్సీబీ విజయోత్సవ కార్యక్రమాన్ని 10నిమిషాల్లోనే ముగించాం. అయితే లక్షలాది మంది క్రికెట్ అభిమానులు వచ్చారు. పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

# పి-4 కార్యాలయాలు

>> భూకేటాయింపులు, రాయితీల కల్పనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏడాదిలో 25 మంత్రివర్గ సమావేశాలు జరిపినందుకు సీఎంకు కేబినెట్ అభినందనలు తెలిపింది.

**ప్రతి జీవోను జాగ్రత్తగా గమనించాలి:** తుని రైలు ప్రమాదం కేసు అంశం మంత్రివర్గంలో ప్రస్తావనకు వచ్చింది. ప్రతి జీవోను జాగ్రత్తగా గమనించాలని సీఎం చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పొరపాటు జరిగాక సరిదిద్దుకోవటం కంటే ముందే జాగ్రత్త పడాలని సూచించారు. ఈ తరహా పరిణామాలు మళ్లీ పునరావృతం కాకూడదని స్పష్టంచేశారు. జరిగిన పొరపాటుకు హోం శాఖ కార్యదర్శి సీఎంకు క్షమాపణలు చెప్పారు.

**కేంద్రం నుంచి సానుకూల స్పందన:** పోలవరం బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ ప్రాజెక్టుకు నిధుల సమీకరణ కూడా జరుగుతోందని చెప్పారు. అమరావతిలో చేపట్టే క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ భవనాల డిజైన్లపై మాదాలని పవన్ కళ్యాణ్ సీఎం కోరారు. తిరుపతిలో సినీతారలతో యోగా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 15వ తేదీని ఇందుకు పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. పీ4 సక్రమ అమలుకు ప్రతీ నియోజకవర్గంలో ఒక కార్యాలయం ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. పీ4 విధానం ప్రజల్లోకి మరింతగా వెళ్లేలా చర్యలు ఉండాలని సీఎం సూచించారు. ఈ నెల 12వ తేదీలోగా ప్రతి జిల్లా కేంద్రంలో ఒక పీ4 కార్యాలయం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ పైనా ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు. 8 గంటల్లో చేసే పనిని క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ద్వారా 12 నిమిషాల్లోనే పూర్తి చేయవచ్చని సీఎం వ్యాఖ్యానించారు. క్వాంటమ్ వ్యాలీ అందుబాటులోకి వస్తే పనివేగం పెరిగి సమయం కలిసి వస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు నేరస్తులు రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు, ఇప్పుడు నేరస్తులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్తులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రులతో పలు విషయాలు చర్చించిన సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలన అంతా బాగుందన్నారు. మంత్రులు మరింత సమర్థంగా పని చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే మన అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పు చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి అన్నారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరన్న చంద్రబాబు, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మనల్ని అన్యాయంగా వేధించారని, మనమూ వేధించడం సరికాదన్నారు. గత ప్రభుత్వ అవినీతి అక్రమాలపై పారదర్శక విచారణ జరుగుతోందన్నారు. నేరం రుజువయ్యాక ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. అమరావతి నిర్మాణం, రెండో దశకు అవసరమైన 44 వేల ఎకరాల భూసేకరణ అంశంపై చర్చ జరగనుంది. అమరావతిలో నిర్మించే జీఏడీ టవర్ టెండర్లకు, హెచ్‌వోడీ భవనాల 4 టవర్లకు, అమరావతిలో 5 వేల ఎకరాల్లో నిర్మించనున్న అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలపనుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ. జూన్ 21న వైజాగ్ జరిగే అంతర్జాతీయ యోగా డే పైనా చర్చించనున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయ్యే సమయానికి 25 కాగిత రహిత ఇ క్యాబినెట్‌లను నిర్వహించిన దార్శనిక ముఖ్యమంత్రికి మంత్రి వర్గం అభినందనలు తెల్పింది. ఈ 25వ మంత్రి వర్గ సమావేశంలో రాష్ట్ర ప్రగతికి దిశానిర్ధేశం చేసేటటు వంటి ఎన్నో కీలక మరియు సాహసోపేత నిర్ణయాలను తీసుకున్న ముఖ్యమంత్రి, వారి దార్శనికతను మంత్రి వర్గం అభినందించింది. అదే విధంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర ఐటి, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ కి మంత్రి మండలి అభినందల తెలిపింది. ఎన్టీఆర్ సుజల పథకం కింద శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతం మరియు ఆదివాసీ ప్రాంతాలకు ఆర్ఓ ప్లాంట్ ద్వారా సురక్షితమైన తాగునీటి సరఫరా కోసం రూ.575.75 లక్షల వన్ టైమ్ సెటిల్మెంట్‌కు మరియు చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని 4 మండలాల్లో 533 నీటి కొరత ఉన్న జనావాసాల్లో కవరేజీ కోసం క్లస్టర్ ఆధారిత విధానంలో 15 వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లకు రూ.822.86 లక్షల వన్ టైమ్ సెటిల్మెంట్‌కు పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది. ఈ నిర్ణయం వల్ల శ్రీకాకుళం జిల్లాలోని పలాస, వజ్రపుకొత్తూరు, కవిటి, సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం, మందస తదితర ఏడు మండలాల్లో సీతంపేట మండలంలోని ఆదివాసీ ప్రాంతాలతో సహా 341 జనావాసాల్లోని 2.42 లక్షల మంది ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుతుంది. అలాగే చిత్తూరు జిల్లా కుప్పం, గుడిపల్లె, శాంతిపురం, రామకుప్పం మండలాల్లోని 533 జనావాసాల్లోని 2.85 లక్షల మంది ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు.

# 'కల్తీ' నెయ్యి కేసులో 'మాజీ'లకు నోటీసులు!

>> అధికారులు రెండురోజులుగా అలిపిరిలోని సిట్ కార్యాలయంలో లోతుగా విచారణ సాగిస్తున్నారు. అప్పన్న గత ఐదేళ్లలో ఢిల్లీ స్థాయిలో వ్యవహారాలను చక్కబెట్టడం, వైవి లావాదేవీలు,ఆర్థికపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిచాడనేది సిట్ నిగ్గుతేల్చింది. ఆయన తనకు టిటిడి వ్యవహారాల్లో సంబంధంలేదని, గతంలో 2019 నుండి 2023వరకు బోర్డు ఛైర్మన్‌గా వైవి సుబ్బారెడ్డి పాలన సాగించినా నిర్ణయాలు తనకు తెలియదని సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. అయితే పెద్దమొత్తంలో ఆర్థికలావాదేవీలపై సిట్ ఆరా తీసి కొన్ని సమాధానాలు రాబట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఏడుకొండల వెంకన్న సేవకులుగా ఉంటూ కల్తీనెయ్యి కొనుగోలుచేసిన వ్యవహారంలో ప్రస్తుతం మాజీలుగా ఉన్న టిటిడిలో పనిచేసిన కీలక నేతలు, అధికారులకు నోటీసులు జారీచేసే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. ఆ కోవలో టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి,మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డి, 2023-24 కాలంలో మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని కూడా త్వరలోనే సిట్ అధికారులు విచారణకు పిలిచే సూచనలు లేకపోలేదనేది తెలుస్తోంది. మేనెల 15వతేదీకే ఛార్జిషీట్ దాఖలు చేయాల్సి ఉంది. దర్యాప్తు పూర్తికాకపోవడంతో గడువును మరో రెండునెలలు పొడిగించారు.

**-ఐదేళ్ళులో నెయ్యిసరఫరాలో లోపాలే !:** తిరుమలకు స్వచ్ఛమైన ఆవునెయ్యి సరఫరా చేసేందుకు టెండర్లు దక్కించుకున్న డైరీలు,కాంట్రాక్టర్‌లు కమీషన్లకు కక్కుర్తిపడి కల్తీనెయ్యి పంపిన కేసులో ఇప్పుడు కీలక మలుపుతిరుగుతోంది. ఇప్పటికే కల్తీనెయ్యి సరఫరాకు సంబంధించి పక్కా ఆధారాలు,రికార్డులు సేకరించిన సిబిఐ సిట్ బృందంలోని సిబిఐ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, డిఐజి మురలీరాంభా నేతృత్వంలోని తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు, సిఐలు నలుగురు అసలు సూత్రధారులను పట్టుకునే దిశగా సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రధాన నిందితులను విచారణ చేసిన సిట్ బృందం టిటిడికి నెయ్యి సరఫరా చేయడానికి టెండర్లులో పాల్గొనడం, నిబంధనలకు విరుద్ధంగా నెయ్యిని సరఫరాచేయడం, ఆఖరు రెండేళ్ళలో నాణ్యతలేని కల్తీనెయ్యి సరఫరా చేశారని తేల్చారు. ఇందుకు గత పాలకమండలిలో ఇద్దరు పెద్దల పేర్లు నిందితులు వెల్లడించడంతో ఆ ఇద్దరిపై సిబిఐ సిట్ ఇప్పుడు ఫోకస్ చేయడం సంచలనంగా మారింది. 2019-23 మధ్యకాలంలో లడ్డూల తయారీకి నెయ్యిసరఫరా చేసేందుకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గోన్న కాంట్రాక్టర్లు, డైరీలకు కాదని తమిళనాడు, ఉత్తరాఖండ్‌లోని డైరీలకు అనుమతినివ్వడం కూడా ఆ ఇద్దరి కీలక వ్యక్తుల విచారణతోనే మొత్తం కల్తీ వ్యవహారం మారనుంది. ఇప్పటికే గత ఐదేళ్ళలో జరిగిన నెయ్యిసరఫరా లావాదేవీలు, బ్యాంకు ఖాతాల వివరాలు, ఫోన్ సంభాషణల కాల్‌డేటాను సిట్ అధికారులు సేకరించారు. ఈ కేసులో ఇప్పటికే విచారణ కీలకదశకు చేరుకోవడంతో రానున్న రోజుల్లో ఎవరిని సిట్ అరెస్టుచేయనుందనేది అటు గత పాలకమండలి పెద్దలకు, పూర్వ టిటిడి అధికారులకు వణుకుపుట్టిస్తోంది. ఏదిఏమైనా పదిరోజుల్లో అసలు సూత్రధారులతోబాటు టిటిడిలో మార్కెటింగ్, కొనుగళ్ళు, పోటు విభాగం, విజిలెన్స్‌లో కొందరు పాత్రధారులైన వాళ్ళూ నిందితులు కావచ్చనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది.

# ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మనీష్ సిసోడియా, సత్యేందర్‌జైన్‌లకు ఎసిబి సమన్లు!

## తరగతి గదుల నిర్మాణాల్లో అవినీతికి పాల్పడ్డారంటూ ఆరోపణలు..

**న్యూఢిల్లీ, జూన్ 4:** ఢిల్లీలోని పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణాల్లో అవినీతికి పాల్పడ్డారంటూ ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మనీశ్‌సిసోడియా, సత్యేందర్ జైన్‌లపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులో అవినీతి నిరోధక శాఖ వీరికి సమన్లు జారీ చేసింది. ఈ నెల 6న సత్యేందర్, 9న సిసోడియా ఢిల్లీలోని బ్యూరో కార్యాలయానికి రావాలని అందులో పేర్కొంది. అధికారుల తెలిపిన వివరాల ప్రకారం ఆప్ ప్రభుత్వ హయాంలో సిసోడియా విద్యాశాఖమంత్రిగా, సత్యేందర్ జైన్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ మంత్రిగా ఉన్నారు. వారి నేతృత్వంలో ఢిల్లీలో 12,748 పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణం తలపెట్టారు. ఈ నిర్మాణంలో రూ.వేల కోట్ల అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. 34 మందికి దీని కాంట్రాక్టులు దక్కగా వారిలో చాలామందికి ఆప్‌తో దగ్గర సంబంధాలు ఉన్నట్లు తేలింది. నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తికాకపోగా, భారీగా ఖర్చు చేశారు. తరగతి గదులను 30 సంవత్సరాలు ఉండేలా కడితే వాటికి అయిన ఖర్చు మాత్రం చాలా ఎక్కువగా ఉంది. గడువు ప్రక్రియను పాటించకుండా కన్సల్టెంట్లు, ఆర్కిటెక్ట్‌లను నియమించుకోవడంతో వ్యయం దాదాపు అయిదు రెట్లు పెరిగిపోయింది. ఇటీవల సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఇచ్చిన నివేదికలో తరగతి గదుల నిర్మాణ ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని పేర్కొంది. కొత్త టెండర్లు తీసుకోకపోవడంతో, ఈ ప్రాజెక్టు వ్యయం రూ.326 కోట్లు పెరిగిందని రిపోర్టులో తెలిపింది. సిసోడియా, జైన్‌లను విచారించేందుకు మార్చిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపడంతో ఏప్రిల్‌లో వీరిపై కేసు నమోదైంది.



# జులై 21 నుంచి వర్షాకాల పార్లమెంటు

## ఆగస్టు 12 దాకా సమావేశాలు

**న్యూఢిల్లీ, జూన్ 4:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 21వ తేదీనుంచి ఆగస్టు 12వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిరెన్ రిజిజు తెలిపారు. ఆర్థికవ్యవహారాల కేబినెట్ కమిటీ రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన సమావేశమయి తేదీలను సిఫారసుచేసిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ సిఫారసులను రాష్ట్రపతికి పంపిస్తామని, సమావేశాల నిర్వహణకు రాష్ట్రపతి ఆమోదం అవసరమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తెలిపారు. ఇప్పటికే దేశంలోని 16 ప్రతిపక్షాలు ఆపరేషన్ సిందూర్, పహల్గాంవ్ దాడిలపై చర్చించేందుకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అలాగే ప్రధాని మోడీకి సైతం లేఖరాసాయి. ఈ డిమాండ్‌పై మంత్రి స్పందిస్తూ ప్రతి సమావేశం మాకు ప్రత్యేక సమావేశమేనని నిబంధనలను అనుసరించి అన్న ముఖ్యమైన అంశాలను చర్చిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేసారు. ఉభయ సభల బిజినెస్ అడ్వయిజరీ కమిటీలు ఈ సమావేశాలకు సంబంధించి అజెండా, చర్చలు కీలక అంశాలను నిర్ణయించేందుకు సమావేశం అవుతుందని కిరెన్ రిజిజు చెప్పారు. ఆపరేషన్ సిందూర్,పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్‌ను ప్రత్యేక సమావేశ పరచాలని 16 విపక్షాలు డిమాండ్ చేసాయి. నిబంధనల ప్రకారమే చర్చిస్తామని ఎన్డీయే కూటమి బదులిచ్చింది. నిజానికి బడ్జెట్ సమావేశాలతర్వాత మళ్లీ వర్షాకాల సమావేశాలు జరుగుతున్నాయి. బడ్జెట్ సమా వేశాలు ఈ యేడాది జనవరి 31న ప్రారంభమై ఏప్రిల్ నాలుగో తేదీ ముగిసిన సంగతి తెలిసిందే.

# నేడు ఎపి ఎడ్‌సెట్ పరీక్ష

>> మధ్యాహ్నం 2నుంచి 4గంటల మధ్య పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థులు తమకు కేటాయించిన సెంటర్ మధ్యాహ్నం 12.30నుంచి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, ఒక నిమిషం నిబంధన అమల్లో ఉంటుందని వివరించారు. హాల్ టిక్కెట్‌తోపాటు,ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, పాస్‌పోర్టు,ఓటర్ ఐడెంటికార్డు,డ్రైవింగ్ లైసెన్స్, ఏదైనా ప్రభుత్వ గుర్తింపుకార్డు,బ్లూ లేదా బ్లాక్ పెన్ తమవెంట కలిగి ఉండాలన్నారు.ఏపి ఎడ్‌సెట్‌ను అత్యంత సమర్థవంతంగా నిర్వహించడానికి పలు విశ్వవిద్యాలయాలకు చెందిన సీనియర్ అధ్యాపకులను కో-ఆర్డినేట ర్లుగా నియమించినట్లు తెలిపారు.

# రాష్ట్రంలో 300 మె.వా సౌర విద్యుత్ ప్లాంట్లు

>> సౌర విద్యుత్ ప్రాజెక్టలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ధేశించింది. ఐదు అల్ట్రా మెగా సౌర విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 12,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు అనుమతించింది.పునరుత్పాదక రంగంలో నైపుణ్య శిక్షణకు ఆస్ట్రేలియా సహకారం. ఈ క్రమంలోపునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఆస్ట్రేలియా సంసిద్ధత వ్యక్తం తెలిపింది. ఆ దేశానికి చెందిన కాన్సుల్ జనరల్ సిలైజకి,డిప్యూటీ జనరల్ డేవిడ్ ఈగిల్సన్‌లు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిశారు. పునరుత్పాదక ఇంధన రంగంలో నైపుణ్యాభివృద్ధికి ఉన్న అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయి అని మంత్రి వివరించారు. మహిళలు,గిరిజన ప్రాంత యువతకు ఉమ్మడి కార్యాచరణతో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తామని కాన్సుల్ జనరల్ తెలిపారు.

# తప్పుడు ఇంజెక్షన్ ఇవ్వడంతో ప్రభుత్వాసుపత్రిలో ఆరుగురు రోగులు మృతి

## ఒడిశాలో విషాదం

**భువనేశ్వర్, జూన్ 4:** వైద్య సిబ్బంది నిర్లక్ష్యం ఆరు నిండు ప్రాణాలను బలితీసుకుంది. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రోగులకు నర్సు తప్పుడు ఇంజక్షన్ ఇవ్వడంతో వారు ప్రాణాలు కోల్పోయారు. ఒడిశాలోని కోరాపుట్ జిల్లా కేంద్రంలో గల సాహిద్ లక్ష్మణ్ నాయక్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆసుపత్రిలో ఐసియు, సర్జికల్ వార్డుల్లో చికిత్స పొందుతున్న ఐదుగురు రోగులు నిన్న రాత్రి వేళ గంటల వ్యవధిలో ప్రాణాలు కోల్పోయారు. వీరు మరణించడానికి కొన్ని నిమిషాల ముందు ఆసుపత్రి సిబ్బంది వీరికి రెండో రౌండ్ ఇంజెక్షన్లు వేసినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. 'అర్ధరాత్రి సమయంలో ఓ నర్సు వచ్చి మా పక్కన ఉన్న ముగ్గురు రోగులకు ఇంజెక్షన్ ఇచ్చారు. మా సోదరికి కూడా అలాంటి సూది మందు వేశారు. ఆ తర్వాత కొన్ని క్షణాలకే ఆమె నొప్పితో విలవిల్లాడిపోయింది. డాక్టర్ వచ్చి చెక్ చేసేలోపే ప్రాణాలు కోల్పోయింది' అని ఓ మృతురాలి కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆందోళన కొనసాగుతుండగానే ఐసియులో చికిత్స పొందుతున్న మరో రోగికి ఇంజెక్షన్ ఇచ్చారు. కాసేపటికే ఆ రోగి కూడా ప్రాణాలు కోల్పోవడంతో మృతుల సంఖ్య 6కు చేరింది. చనిపోయిన రోగులంతా ఈ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నారని, సర్జరీ తర్వాత వారి ఆరోగ్యం మెరుగ్గానే ఉందని మృతుల కుటుంబసభ్యులు తెలిపారు. ఎప్పుడయితే ఇంజెక్షన్ డోసు ఇచ్చారో ఆ తర్వాతే వారి ఆరోగ్యం ఉన్నట్లుండి క్షీణించిందని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆసుపత్రి సిబ్బందిపై వారు పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఆసుపత్రికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. పోస్టుమార్టం తర్వాతే మృతికి గల కారణాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు. ఘటనపై ఆసుపత్రి యాజమాన్యం ఇంకా స్పందించలేదు. మరోవైపు, కాంగ్రెస్‌నేతలు వైద్య కళాశాల వద్ద ధర్నాకు దిగారు. నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై దర్యాప్తు జరిపిస్తామని కోరాపుట్ జిల్లా కలెక్టర్ వి.కీర్తి వాసన్ విలేకరులకు తెలిపారు. అవసరమయితే రాష్ట్ర ప్రభుత్వం సహాయం కోరుతామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-06-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
దశమి రా.2.17
హస్త పూర్తి
వర్జ్యం మ.1.02-2.50
దు. ఉ.9.56-10.48, 2) మ.3.10-సా.4.02
శుభసమయం:ఉ.7.45-8.15, 2)సా.4.45-5.25
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఇతరుల విషయాలలో జోక్యంతగదు. ముఖ్యమైన విషయాలలో మాత్రం పరీక్షాకాలంగావుంటుంది.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. ఋణ వత్తిడులు తొలుగు తాయి. వస్తులాభం.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు.

**సింహం:** పనులు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులుపెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శ్రమానంతరం పనులు పూర్తి కాగలవు.

**ధనుస్సు:** అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మకరం:** సంఘంలో గౌరవం లభిస్తుంది. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు. వాహన సౌఖ్యం.

**కుంభం:** జీవితభాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు..

**మీనం :** శ్రమకు తగిన ఫలితం దక్కదు. ఆరోగ్య, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధులసభ చీఫ్‌గా జర్మనీ అనలీనా బేర్‌బాక్

**న్యూయార్క్, జూన్ 4 :** ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధుల సభకు నూతన అధ్యక్షురాలిగా జర్మనీ విదేశాంగ శాఖ మాజీ మంత్రి అనలీనా బేర్‌బాక్ ఎన్నిక అయ్యారు. రష్యా డిమాండ్ చేసినట్లుగా రహస్య బ్యాలెట్ ద్వారానే సభ్య దేశాలు ఓటింగ్‌లో పాల్గొన్నాయి. అయితే మొత్తం ఇద్దరు అభ్యర్థులు ఈ పదవి కోసం పోటీ చేయగా భారీ మెజార్టీతో అనలీనా బేర్‌బాక్ గెలిచారు. జర్మన్ దౌత్యవేత్త హెల్గా ష్మిడ్ ఘోర పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికకు మెజార్టీ మార్కు 88 ఓట్లు మాత్రమే కాగా అనలీనా 167 ఓట్లు సాధించారు. హెల్గా ష్మిడ్‌కు కేవలం 7 ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. ప్రాంతాల వారీగా ప్రతీ ఏటా నిర్వహించే ఈ ఎన్నికలను రహస్య బ్యాలెట్ ద్వారా నిర్వహించాలని రష్యా డిమాండ్ చేసింది. అందుకు సభ్య దేశాలు కూడా అంగీకారంతెలిపాయి. దీంతో రహస్యబ్యాలెట్ పద్ధతిలోనే ఓటింగ్ నిర్వహించారు. ముఖ్యంగా అధ్యక్ష పదవికోసం జర్మనీ విదేశాంగ శాఖ మాజీ మంత్రి అనలీనా బేర్‌బాక్, జర్మన్ దౌత్యవేత్త అయిన హెల్గా ష్మిడ్ పోటీలోకి దిగారు.

# ప్రజాచైతన్యానికి యేడాది పూర్తి - జూన్ 4 దేశ రాజకీయ చరిత్రలో నిలిచిపోయేరోజు: డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ రాజకీయ చరిత్రలో 2024 జూన్ 4వ తేదీ నిలిచిపోయే రోజని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 5 ఏళ్ల అరాచక పాలనను తరిమికొట్టి, నిరంకుశ ఫ్యూడలిస్టిక్ కోటలను ప్రజలు తమ ఓటు హక్కుతో బద్దలుకొట్టి, ప్రజాస్వామ్య పరిరక్షణకు నాంది పలికిన రోజని తెలిపారు. ప్రజా తీర్పు, ప్రజా చైతన్యానికి ఏడాది పూర్తయ్యిందని చెప్పారు. విదీతి కూటమి చారిత్రక



ఆనందాన్ని పంచుకుంటున్న డీసీఎం పవన్,మంత్రులు దుర్గేష్, నాదెండ్ల

విజయానికి, జనసేన పార్టీ 100 స్ట్రైక్ రేట్ విజయానికి ఏడాది గడిచిందని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ దృఢమైన నాయకత్వం, నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవమున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో దశాబ్ద కాలంగా పోరాటాలు చేసి, దాష్టికాలను తట్టుకుని నిలిచిన జన సైనికులు, వీర మహిళల పోరాట స్ఫూర్తి, వ్యవస్థలో మార్పు తీసుకురావాలనే జనసేన సంకల్పానికి ప్రజలు అండగా నిలిచి చారిత్రాత్మక విజయాన్ని అందించిన రోజని చెప్పారు. ప్రజలు ఇచ్చిన తీర్పును బాధ్యతగా తీసుకున్నామని, గత తప్పిదాలను సరిచేస్తూ, భావి తరాలకు బంగారు భవిష్యత్తు అందించేలా, రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర 2047 దిశగా నడిపిస్తున్నామన్నారు. వైఎస్సార్సీపీ పీడ విరగడై ఏడాది గడిచిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని తీర్పును రాష్ట్ర ప్రజలిచ్చారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగాసుపరిపాలన మొదలై ఏడాదిఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాజకీయ కోసం చేయట్లేదని, ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని నింపేందుకు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మోదీ, చంద్రబాబు, పవన్ నాయకత్వం రాష్ట్రానికి అవసరమని మంత్రి నాదెండ్ల వ్యాఖ్యానించారు. ప్రజలు ఎక్కడా సమస్యల లోపం లేకుండా కూటమిని నడిపిస్తున్నారన్నారు. వికసిత్ భారత్ 2047లో కీలక భాగస్వామిగా అయ్యేందుకు ఉమ్మడి ప్రణాళికతో, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజా పరిపాలనను అందిస్తుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరింత సమర్థవంతమైన పరిపాలన అందిస్తామని, సంక్షేమాభివృద్ధి సాధించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## మొక్కలు నాటండి, 'ప్రకృతిని కాపాడండి - పర్యాటకాన్ని పరిరక్షించండి'

### పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా.నూకసాని బాలాజీ

**విజయవాడ జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టితో, పర్యావరణ పరిరక్షణను ప్రభుత్వ ధ్యేయంగా మలుచుకుంటూ రాష్ట్ర అభివృద్ధిని హరిత దిశలో నడిపిస్తున్నారు. వారి ప్రేరణతో, పర్యాటకాభివృద్ధి సంస్థ ఈ సంవత్సరం జూన్ 5న ఒక వినూత్న పథకాన్ని ప్రారంభించింది "ఒక యూనిట్ - ఒక మొక్క - ఒక హరిత బాధ్యత" అనే నినాదంతో. ఈ సందర్భంగా, సంస్థ ఛైర్మన్ డా. నూకసాని బాలాజీ గారు మాట్లాడుతూ:"మన పర్యాటక స్థలాలు భద్రంగా, ఆకర్షణీయంగా ఉండాలంటే ఆరోగ్యవంతమైన పర్యావరణం అనివార్యం. ఈ రోజు ఒక మొక్కను నాటడం ద్వారా మనం భవిష్యత్ తరాలకు జీవించగల ప్రకృతిని అందించగలమని గుర్తించాలి. ఇది వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు - ఇది మనందరి సామూహిక కర్తవ్యం. పర్యాటక అభివృద్ధి అంటే కేవలం భవనాలు కట్టడం కాదు - ప్రకృతిని కాపాడే పనులు చేయడం కూడా అనివార్యం." ఈ కార్యక్రమంలో ప్రతి యూనిట్ అధికారి, ఉద్యోగి తాము స్వయంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను స్వీకరించాలి. పర్యాటక కేంద్రాలు స్థానిక వనరులను వినియోగిస్తూ, పర్యాటకులతో పాటు గ్రామీణ ప్రజలను కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములను చేయాలన్నదే సంస్థ లక్ష్యమన్నారు.

మొక్కలు మన జీవన రేఖ హరిత భవిష్యత్తు కోసం ప్రతి అడుగులో ప్రకృతి పట్ల ప్రేమతో నడవాలి ఈ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ తరఫున ప్రజలందరికీ పిలుపు - మొక్కలు నాటండి, ప్రకృతిని కాపాడండి - పర్యాటకాన్ని పరిరక్షించండి."

## ఏనుగుల దాడిలో రైతు మృతి



మృతుని కుటుంబసభ్యులకు నష్టపరిహారం చెక్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్, డీఎఫ్ఓ భరణిలు

**ఐరాల, జూన్ 4 ప్రభాతవార్త:** ఏనుగుల దాడిలో రైతు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా ఐరాల మండలం నాగంవాండ్లపల్లె పంచాయతీలో బుధవారం వేకువజామున జరిగింది. సంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు.. మండలంలోని నాగంవాండ్లపల్లెకు చెందిన సూరిమని గణపతి(60) తన వ్యవసాయ పొలంలో వద్ద వున్న ఇంటిలో తన భార్య ఎస్.మునీశ్వరితో కలసి కాపురముంటున్నాడు. ఈనేపథ్యంలో బుధవారం వేకువజామున రెండు ఏనుగులు సమీప అటవీ ప్రాంత నుండి వచ్చి గణపతి పొలంపై దాడి చేసి పంటలను ధ్వంసం చేశాయి. దీనితో అలికిడి విని గణపతి ఇంటి బయటకు వచ్చి ఏనుగులను అక్కడి నుండి తరమడానికి ప్రయత్నించడంతో అవి గణపతిపై దాడికి పాల్పడ్డాయి. ఈదాడిలో గణపతికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈవిషయాన్ని స్థానికులు స్థానిక అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. చిత్తూరు డీఎఫ్ఓ భరణి హుటీహుటిన తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.అలాగే మృతుని కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, మండల టీడీపీ నాయకులతో కలసి పరామర్శించారు. అలాగే ఆయన మృతుని కుటుంబసభ్యులకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం తరపున నష్ట పరిహారం చెక్‌ను డీఎఫ్ఓ భరణితో కలసి అందించారు. ఈకార్యక్రమంలో డీఆర్ఓ ఆనంద్, ఎఫ్ఎస్ఓ మోహన్, మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు గిరిధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పది నెలల్లో రూ.24,556 కోట్ల రుణం తీర్చిన కూటమి ప్రభుత్వం

**విజయవాడ,జూన్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** గత వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పుల్లో 44 శాతం అప్పుల్ని కూటమి ప్రభుత్వం ఒక్క ఏడాది లోనే చేసిందంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని,ఏపీ బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ ధ్వజమెత్తారు. ఐదేళ్ళ సరాసరిని ఒక్క ఏడాది సమాచారంతో ఎవరూ పోల్చరన్నారు.మంగళగిరి లోని టిడిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు చేసింది. దీనికి గాను కూటమి ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.31,321 కోట్లు వడ్డీలే చెల్లించింది అని విజయకుమార్ మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను జగన్ నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు.రెండు నెలల్లో రూ.22వేల కోట్ల అప్పులు చేశారురెండు నెలల్లో రూ.22వేల కోట్ల అప్పులు చేసిన చరిత్ర వైకాపా వాళ్ళది. అలాంటి వాళ్ళు ఇప్పుడు ఆర్థిక ప్రమాణాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. వైకాపా ప్రభుత్వంలో 4.08 శాతంగా ఉన్న జీఎస్‌డీపీ సగటు లోటు..ఇప్పుడు 5.12 శాతానికి పెరిగిందననది అవాస్తవం.కోవిడ్ కారణంగా ఎక్కువ రుణాలు చేయాల్సి వచ్చిందని వైకాంగ్రెస్‌పార్టీ వ్రాళ్ళు చెప్పడమూ అబద్ధం.అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని జగన్ చూస్తున్నారు అని విజయకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం లోకి వచ్చిన పది నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.24,556 కోట్ల రుణాలు తీర్చిందని వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం రూ.1,41,515 కోట్లు కాగా 2023-24లో ఆదాయం రూ.1,31,632 కోట్లు మాత్రమే ఉందన్నారు. గతంలో పోలిస్తే రూ.పది కోట్ల ఆదాయం పెరిగిందని వెల్లడించారు.

## రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

### సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథ రామిరెడ్డి





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జలసాధన సమితి నాయకులు

**హిందూపురం టౌన్ జూన్ 04 ప్రభాతవార్త :** రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని రాయలసీమ ప్రాజెక్టులకు శ్రీశైలం నుండి కృష్ణా నది నీటిని తరలించే విధంగా కృషి చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథ రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హిందూపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హంద్రీనీవా, నగరి తెలుగు గంగా రాయలసీమ ప్రాజెక్టులు ప్రారంభించి 37 సంవత్సరాలు గడిచిన నేటికీ రిజర్వాయర్లు, కాలువల పనులు పూర్తి చేసి ఒక ఎకరా ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వలేదని అన్నారు. ఈ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి 40 వేల కోట్ల రూపాయల బడ్జెట్ అవసరం ఉండగా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా గోదావరి బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చంద్రబాబు చెప్పడం అనాలోచితమైన నిర్ణయం అని అన్నారు. ప్రతి సంవత్సరం వందల టీఎంసీలు కృష్ణానది నీళ్లు సముద్రంలో కలిసిపోతున్నాయని ఈ సంవత్సరం సముద్రంలోకి పోయిన నీటితో 90 లక్షల ఎకరాలకు నీరు పారించవచ్చని అయినా గాలేరు నగరి ప్రాజెక్టుల ద్వారా తగిన నీటిని తీసుకోలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి బనకచర్ల ప్రాజెక్టులను విరమించాలని పోలవరం, అమరావతి ఒక ప్రాంతంలోని అభివృద్ధి కేంద్రీకరించడం ద్వారా రాయలసీమకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు, అభివృద్ధి అంటే అమరావతి పోలవరం మాత్రమే కాదని తరతరాలుగా కరువుకు గురవుతున్న రాయలసీమ అభివృద్ధిని పట్టించుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, జలసాధన సమితి నాయకులు చిదంబర రెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీ ముఠా కోసం పోలీసుల ముమ్మర గాలింపు

### - పరమసముద్రం పరిసర ప్రాంతాల్లో డ్రోన్.. డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు!

**కుప్పం, జూన్ 4 ప్రభాతవార్త** వివిధ ప్రాంతాల్లో వివిధ రకాల దోపిడీలకు పాల్పడే ఓ ముఠా ఆచూకీ కోసం జిల్లా ఎస్పీ మణికంఠ చ ందోలు ఆదేశాల మేరకు కుప్పం డిఎస్పీ పార్థసారథి నేతృత్వంలో సిఐలు, ఎస్సైలు గాలింపు చర్యలు ముమ్మరంగా చేపడుతున్నారు. ఈ దోపిడీ ముఠా ఉత్తరాది రాష్ట్రానికి చెందిన వారుగా భావిస్తున్నారు. కుప్పం డిఎస్పీ పార్థసారథి తెలిపిన మేరకు వివరాలిలా.. చిత్తూరు పోలీసు శాఖ నేర విభాగం నుంచి తమకు అందిన సమాచారం మేరకు మంగళవారం రాత్రి కుప్పం వైపు ఓ ఉత్తరాది ముఠా వస్తోందనే సమాచారం అందిందన్నారు. ఈనేపథ్యంలో కుప్పం తంబిగానిపల్లి చెక్‌పోస్టు వద్ద రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఎస్సైలు, సిబ్బంది వాహనాన్ని ఆపే యత్నం చేయగా వారు పోలీసులపైనే వాహనం ఎక్కించే ప్రయత్నం చేశారన్నారు. దీంతో ఆత్మరక్షణలో భాగంగా వాహనంపై షూటింగ్ చేసినా దుండగులు పారిపోయారన్నారు. వారిని పోలీసులు వాహనంలో వెంబడించగా పరమసము ద్రం చెరువు కట్ట వద్ద వాహనం నిలిపేసి అదృశ్యమయ్యారన్నారు. దుండగుల వాహనంను స్వాధీనం చేసుకున్నామన్నారు. పరమసముద్రం పరిసర ప్రాంతాల వద్ద బుధవారం ఉదయం నుంచే విస్తృత గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డ్రోన్, డాగ్ స్క్వాడ్ ద్వారా దుండుగుల ఆచూకీ కోసం యత్నించామన్నారు. బుధవారం రాత్రి సైతం ఆపరేషన్ కొనసాగిస్తామని డిఎస్పీ తెలిపారు. ప్రజలకు ఎవరైనా కొత్తవారు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.కాగా ఈ ముఠా ఉత్తరాదికి చెందిన హర్యానా రాష్ట్రంకు చెందినదిగా పోలీసులు భావిస్తున్నారు.

## రాజేంద్రకుమార్ వ్యవహారంపై విచారణ జరపండి

### - వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించిన కేంద్రం

**విజయవా,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆయుష్ మాజీ కమీషనర్ రాజేంద్రకుమార్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా వ్యవహరించిన సమయంలో ఉద్యోగులను వేధించినట్లు,నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించి నివేదించాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. గత వైకాపా పాలనలో రాజేంద్రకుమార్ ఆయుష్ కమీషనర్‌గా వ్యవహరిస్తూనే...ఎయిడ్స్ నియంత్రణ మండలి ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా 2023 ఆగస్టు నుండి 2024 జులై వరకు పనిచేశారు. ఆయన విధుల నిర్వహణ తీరుపై ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి మంజుల డి.హోస్మని గతేడాది డిసెంబరులో విచారణ జరిపారు. ఆయన విధుల నిర్వహణలో ఉద్యోగుల పట్ల అమర్యాదగా,దురుసుగా వ్యవహరించారని తేలినట్లు సమాచారం. తదుపరి చర్యల గురించి తెలియరాలేదు. మరోవైపు రాజేంద్రకుమార్ కేంద్ర సర్వీసుకు వెళ్ళారు. ఈ నేపథ్యంలో అందిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఇన్‌కంటాక్స్(విజిలెన్స్)వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని కోరుతూ ఇటీవల లేఖ రాసింది. తదుపరి చర్యలు తీసుకునేందుకు వీలుగా విచారణ నివేదిక ఉండాలని పేర్కొంది. కేంద్ర ఆర్థిక శాఖ కూడ రాజేంద్రకుమార్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని సీబీడీటీ డైరెక్టర్‌ను కోరింది. సెంట్రల్ విజిలెన్స్ కమీషన్,ప్రధానమంత్రి కార్యాలయానికికూడ రాజేంద్రకుమార్ వ్యవహారంపై ఫిర్యాదులు వెళ్లాయి.

## కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పాదయాత్రకు అడుగడుగునా ఆటంకం

### పాదయాత్రను అడ్డుకునేందుకు చుట్టుముట్టిన పోలీసులు



పాదయాత్రను అడ్డుకుంటున్న పోలీసులు

**కళ్యాణదుర్గం, జూన్ 4 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలనలో 50 ఏళ్లకు పైగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్డిటికీ కేంద్ర ప్రభుత్వం ఎస్ సి ఆర్ ఏ ( ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేటరీ యాక్ట్) రెన్యువల్ చేయకపోవడంతో ఆర్డిటి సంస్థ మనుగడ ప్రశ్నార్థకం అవుతున్న నేపథ్యంలో జిల్లా ప్రయోజనాల దృష్ట్యా ఆర్డీసీ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ నిధులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం త్వరలో తీసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పాదయాత్ర ద్వారా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అధికార ప్రభుత్వం అడ్డుకోవడానికి ప్రయత్నించడం స్వామి కమని కళ్యాణదుర్గం సమన్వయకర్త పాదయాత్ర రూపకర్త తలారి రంగయ్య మండిపడ్డారు. ప్రభుత్వాలు చేయలేని ఎన్నో కార్యక్రమాలను ఆర్డిటి నిర్వహిస్తోందని, వ్యవసాయం విద్యా వైద్యం మహిళా పక్క గృహాలు లాంటి అనేక సేవా కార్యక్రమాలు ప్రజల గుండెలను తాకిన నేపథ్యంలో ఆర్డిటి అధినేత ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి గుడి కట్టి పూజిస్తుండటమే నిదర్శనమని అన్నారు. కరువుకు నిలయమైన అనంతపురం జిల్లా ప్రజల ప్రయోజనాలను నెరవేర్చకుండా ఆర్డిటి సంస్థను అడ్డుకోవడం వల్ల పేదలకే ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు. ఆర్డిటి కోసం పోరాడుతుంటే ఆంక్షలుతో అడ్డుకోవడం సరైనది కాదని, ఇది చారిత్రాత్మకమైన సంస్థ కోసం మా తాపత్రయం మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా బెలుగుప్ప మండలం గొంచి తండా నుండి బ్రహ్మసముద్రం మండలంలోని కుర్లగుండకు పాదయాత్ర చేరుకుంది. అక్కడ రాత్రి బస్సు నిర్వహించి గురువారం ఉదయం పాదయాత్రను కొనసాగిస్తున్నట్లు తలారి రంగయ్య పేర్కొన్నారు. పాదయాత్రకు మద్దతుగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ అబ్జర్వర్ నరేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జడ్పీ చైర్పర్సన్ బోయ గిరి జమ్మ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్సీ శివరామిరెడ్డి లతోపాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మాదినేని ఉమామహేశ్వర నాయుడులతో పాటు పార్టీ మండల కన్వీనర్లు, జెడ్పిటిసిలు ఎంపీపీలు, సర్పంచ్లు కౌన్సిలర్లు వేల సంఖ్యలో నాయకులు కార్యకర్తలు , ఆర్డిటీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దినచర్యలో 'యోగా'భాగం కావాలి



### - చంద్రగిరి కోటలో యోగాంధ్రలో అతిథులు

**తిరుపతి,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగ ఒకభాగం కావాలని, జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర -2025అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. యోగాంధ్రలో భాగంగా బుధవారం ఉదయం చంద్రగిరికోట వద్ద యోగాంధ్ర చేపట్టారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, తుడ ఛైర్మన్ ఎస్.దివాకర్‌రెడ్డి, రాష్ట్ర యాదవఅభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, డిఆర్ఓ నరసింహులు, తిరుపతి ఆర్‌డిఓ రామ్మోహన్,పర్యాటకశాఖ రీజనల్ డైరెక్టర్ రమణప్రసాద్ ,3వేలమంది ప్రజలు భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో యోగా భాగం కావాలన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని యోగాంధ్ర క్యాంపెన్‌లో చంద్రగిరికోటలో చేయడం శుభపరిణామమన్నారు. సచివాలయం పరిధి, వార్డు పరిధిలో యోగా గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రధాన పర్యాటక ప్రాంతాలు గురించి యోగాలో తెలియజేయడం, తద్వారా పర్యాటం అభివృద్ధిచెందేలా చూడటం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. చంద్రగిరి కోట లైడ్అండ్‌సౌండ్స్ ప్రముఖసంస్థ ద్వారా అభివృద్ధి చేయడంజరుగుతుందని ఎమ్మెల్యే నాని తెలిపారు. ప్రాచీన కాలంలో ఋషులు యోగా చేసేవారని, యోగాతో మంచి ఆరోగ్యం అలవడుతుందన్నారు. రాష్ట్రమంతటా పండుగ వాతావరణంలో యోగా కార్యక్రమాలతో ప్రజల్లో మరింత అవగాహన కలుగుతోందన్నారు.

## రైలు మార్గం భద్రతా పనులను తనిఖీ చేసిన డిఆర్ఎం

**గుంతకల్లు రైల్వే,జూన్ 4,ప్రభాతవార్త** ప్రస్తుత వర్షాకాలంలో రైల్వే భద్రతా చర్యలలో భాగంగా డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా డివిజన్‌లో రైలు మార్గాల పటిష్టత పనులను తనిఖీలు నిర్వహిస్తున్నారు. డివిజన్ పరిధిలోని గుంతకల్లు-ఖాదర్‌పేట్- కల్లూరు సెక్షన్‌లో ప్రత్యేక రైలులో గుంతకల్లు-గూళ్యపాలేం స్టేషన్‌ల మధ్య 272 /28కి.మీల వద్ద జరుగుతున్న రైలు మార్గం పునరుద్ధరణ పనులను పరి శీలించారు. నిర్ణీత కాలవ్యవధిదాటిన రైలు కమ్మీలను ఏమాత్రం అలసత్వం వహించకుండ తొలగించి కొత్త రైలు కమ్మీలను అమర్చే ట్రాక్ రెన్యువల్ పనులను చేపట్టాలని ఆయన సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,సీనియర్ డిఇఎన్(కో-ఆర్డినేషన్) జిబిఎస్ శ్రీనివాస్,ప్రోటోకాల్ ఇన్‌స్పెక్టర్ మురళీధర,సంబంధిత అధికారులు,సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.



రైలు మార్గం భద్రతా పనులను తనిఖీ చేస్తున్న డిఆర్ఎం గుప్తా

## పర్యావరణ పరిరక్షణతోనే మానవమనుగడ

### - కల్చరల్ అఫైర్స్‌విభాగం వ్యాసరచన వక్తృత్వపోటీలు

**తిరుపతి,జూన్ 4 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ ద్వారానే మానవ మనుగడ సాధ్యమ వుతుందని శ్రీవేంక టేశ్వర విశ్వవిద్యాలయం ప్రధాన గ్రంథాలయ డైరెక్టర్ ఆచార్య కొంగర సురేంద్రబాబు తెలి పారు. ఎస్వీయూ స్టూడెం ట్స్ వెల్ఫేర్ కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై బుధవారం వ్యాసరచన వక్తృత్వపోటీలు నిర్వహించారు. యూనివర్సిటీ కల్చరల్ అఫైర్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్‌చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ,దానిద్వారా పరిసరాల్లో పచ్చదనం పెంపొందుతుందన్నారు. మనుషులకు ఆహ్లాదం కలగడంతోబాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు.

## జెసితో కలసి నా మీద ఎస్పీ కుట్ర : కేతిరెడ్డి పెద్దారెడ్డి ఘాటు వ్యాఖ్యలు

**తాడిపత్రి, జూన్ 4, ప్రభాతవార్త:** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డితో కలిసి అనంతపురం జిల్లా ఎస్పీ తనపై కుట్రపన్నుతున్నాడని తాడిపత్రి తాజా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం ఘాటుగా వ్యాఖ్యానించారు. తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికి మండలంలో పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్న తనను తన స్వగ్రామంలోని తిమ్మంపల్లిలో స్వగృహంలో పోలీసులు నిర్బంధించడంపై ఆయన ఘాటుగా స్పందించారు. హైకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ తనను తాడిపత్రికి వెళ్లడానికి ఎస్పీ అనుమతించకపోవడాన్ని ఆయన తప్పు పట్టారు. జిల్లాలో ఎక్కడో హత్యలు జరిగినా, కుప్పంలో మహానాడు జరిగినా వాటిని సాకుగా చూపి తనకు బందోబస్తు ఇవ్వలేమంటూ తన తాడిపత్రి పర్యటనను ఎస్పీ వాయిదా వేస్తున్నారని, వీటన్నింటినీ పరిశీలిస్తే ఎస్పీ జేసీతో కుమ్మక్కయ్యారనే దానికి బలం చేకూరుతోందని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఆయన సూచనల మేరకే తాను హైకోర్టును ఆశ్రయించి తాడిపత్రిలో ప్రవేశించడానికి అనుమతి తెచ్చుకున్నానని, అప్పటి నుంచి పొంతనలేని సమాధానాలు చెబుతూ తనపై ఆంక్షలు విధిస్తున్నారని ఎస్పీపై విమర్శలు గుప్పించారు. తన ప్రవేశాన్ని అడ్డుకుంటున్న ఎస్పీ తీరును చూస్తుంటే తాడిపత్రిలో జరుగుతున్న అరాచకాలకు, అసాంఘిక చర్యలకు ఆయనే పరోక్షంగా సహకరిస్తున్నట్లు అనిపిస్తోందని పెద్దారెడ్డి ఆరోపించారు. తమను ధిక్కరించి ఎస్పీ ముందుకు పోలేదని జేసీ కుటుంబం చెబుతోందంటే ఎస్పీకి వారు అన్నీ సమకూరుస్తున్నారనే అనుమానం వ్యక్తమవుతోందని ఆయన అన్నారు. తాడిపత్రిలో బాధితులు ఫిర్యాదులు చేస్తున్నా కేసులు కూడా నమోదు చేయడం లేదని, ఇక వైకాపా కార్యకర్తలు, సానుభూతి పరులు ఫిర్యాదులు చేస్తే పట్టించుకునే నాథుడే కరవయ్యారన్నారు.



పోలీసులు అడ్డుకోవడంతో వెనుదిరిగి వెళుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

## భార్యపట్టించుకోవడంలేదని పురుగుల మందు తాగిన భర్త, ఇద్దరు పిల్లలు

**కోనసీమ బ్యూరో, జూన్ 4( ప్రభాతవార్త ):** అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం,కేశనపల్లి గ్రామంలో తండ్రి పలివెల నాగేశ్వరరావు (50),కుమారుడు సుమన్ (15), కుమార్తె ప్రశాంతి (13) బుధవారం ఉదయం పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉన్నారు. ఆ ముగ్గురుని రాజోలు ఏరియా హాస్పిటల్ కి చుట్టుప్రక్కల వాళ్ళు తరలించారు. నాగేశ్వరరావు భార్య ఐదు సంవత్సరాల క్రితం గల్ఫ్ దేశం వెళ్లి భర్తని పిల్లల్ని పట్టించుకోవట్లేదని కలత చెంది భర్త, ఇద్దరు పిల్లలు పురుగుల మందు త్రాగారు. వారు రాజోలు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల ఫీజుల్లో రాయితీ

### ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా

**విజయవాడ,జూన్4,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల ఫీజుల్లో రాయితీ ఇచ్చే అంశానికి సంబంధించి త్వరలో ఆదేశాలు జారీ అవుతాయని సమాచారశాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఎపి సెక్రటేరియట్ జర్నలిస్టుల అసోసియేషన్ అందజేసిన వినతిపై స్పందించిన ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం ఫోన్‌లో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలు త్వరలోనే ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఈ అంశంపై సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి కూడా సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
No.6/TO/DB/EE/R&B/TKL/2025-26, తేది: 02.06.2025
టెక్కలి వద్ద రూ.3.50 లక్షల కొరకు సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జ్ & బెంచ్ కోర్టుల కొరకు UV సిస్టమ్‌తో RO ప్లాంట్ ఏర్పాటు పని 1 సం. కొరకు టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ యొక్క జారీ కొరకు తేది: 05.06.2025 మ.3.00 గం. నుండి 12.06.2025 మ.3.00 గం. వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), టెక్కలి
DIPR.No.16620/CL/Advt/1/1/2022-23, తేది: 04.06.2025

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)
NIT No. 43/MAU61-ADMN0IS(APSW)/17/2025-IS, Dt.04.06.2025
E Procurement Tender Notice
Name of Work : APCRDA- "RFP for Selection of Solution Provider to Configure, Customize, Integrate, Implement and Maintain ICT Platform for Construction Management for APCRDA and ADCL"
The bid can be downloaded on AP e-procurement portal from 05.06.2025 to 20.06.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 20.06.2025 up to 15.00 Hrs, Technical bid opening 20.06.2025 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Addl.Commissioner, APCRDA, Vijayawada.

5-06pg6exHMNWJQE.qxd:5-06pg6exHMNWJQE.qxd 1/1/02 8:25 AM Page 1



# అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు మెమూ రైలు ప్రారంభం

**- జెండా ఊపి ప్రారంభించిన ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా**



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎంపి, ఎమ్మెల్యేలు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 4 ప్రభాతవార్త** అనంతపురం రైల్వేస్టేషన్‌లో బుధవారం అనంతపురం కె.ఎస్.ఆర్ బెంగళూరు (రైలు నెం. 66560 అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు మెమూ) రైలును జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైలును ప్రారంభించి అనంతపురం రైల్వే స్టేషన్ నుండి ప్రసన్నాయనపల్లి రైల్వేస్టేషన్ వరకు రైలులో ఎంపి, ఎమ్మెల్యే, రైల్వే అధికారులు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నుండి కె.ఎస్.ఆర్ బెంగళూరుకు రైలు ఏర్పాటు చేసే సువర్ణావకాశం తమకు లభించిందన్నారు. అనంతపురం నుండి బెంగళూరుకు ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు, విద్యార్థులు కేవలం 50 రూపాయలతో వెళ్ళవచ్చన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర రైల్వే శాఖ మంత్రులు అశ్వినివైష్ణవ్, వి.సోమన్న సహకారంతో అనంతపురం నుండి కె.ఎస్.ఆర్ బెంగళూరుకు రైలును విజయవంతంగా ఏర్పాటు చేసుకున్నామని, ఇందుకు చాలా సంతోషంగా వుందన్నారు. గతంలో ఈ రైలు శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నుండి బెంగళూరు వెళ్లేదని, వెస్టన్ రైల్వే ఆధ్వర్యంలో వున్న పుట్టపర్తి బెంగుళూరు నుండి, సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో అనంతపురం నుండి రైలు ఏర్పాటు చేయాలంటే ప్రత్యేకంగా పైలట్ కావాల్సి వుందన్నారు. గతంలో 8 బోగిలతో నడుస్తుండగా ప్రస్తుతం 12 బోగిలతో అనంతపురం నుండి బెంగళూరుకు రైలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రైలు ఏర్పాటు చేయడం పట్ల నగరవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి వుందన్నారు. ఇప్పటికే పెన్షన్, గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, తల్లికి వందనం, ఇతర పథకాలు కూడా అమలు చేస్తామన్నారు. జిల్లాలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని, ఇందుకు జిల్లా కలెక్టర్ బాగా పని చేస్తున్నారన్నారు. కేంద్రం గుంతకల్లు డివిజన్‌కు 500 కోట్ల రూపాయలను కేటాయించారని, అనంతపురం రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులను 50 కోట్ల రూపాయలతో చేపడుతున్నారని, ధర్మవరం, తాడిపత్రి, గుంతకల్లు, హిందూపురం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతపురం మీదుగా విజయవాడ నుండి బెంగళూరుకు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. యశ్వంతపూర్ నుండి మచిలీపట్నం వెళ్లే మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ ప్రతిరోజు వెళ్లేలా చూడాలని, యశ్వంతపూర్ నుండి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ధర్మవరం నుండి మచిలీపట్నం వెళ్లే ఎక్స్‌ప్రెస్ యాడికి మండలం రాయలచెరువులో నిలపాలని, యశ్వంతపూర్ నుండి లాతూర్ రోడ్‌కు వెళ్లే ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో నిలపాలని, యశ్వంతపూర్ నుండి బీదర్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ఇందుకు రైల్వే అధికారుల కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పండుగ వాతావరణంలో అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు రైలు ప్రారంభించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయ్యిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కార్యక్రమం చేయడం సంతోషకరమన్నారు. అనంతపురం, హిందూపురం ఎంపిలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథిలు పార్లమెంట్‌లో మాట్లాడారని, ఎన్నో ఏళ్ల కల అయిన అనంతపురం నుండి బెంగళూరుకు రైలు వచ్చేలా కృషి చేశారన్నారు. గతంలో రాయితీపై వెళుతున్న జర్నలిస్టు పాసులను కరోనా సమయంలో రైల్వే అధికారులు రద్దు చేశారని తిరిగి మరలా రాయితీ మీద జర్నలిస్టులు ప్రయాణం చేయడానికి అవకాశం కల్పించాలని పలువురు జర్నలిస్టులు ఎంపి, ఎమ్మెల్యేలకు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జెఎల్ మురళి, డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘం డైరెక్టర్ ఈశ్వర్, మెడికల్ బోర్డు మెంబర్స్ రవికాంత్, రమణ, నరసింహులు, సౌత్ సెంట్రల్ రైల్వే డిజిఎం ఉదయ్‌నాథ్, రైల్వే సీనియర్ డిజిఎం మనోజ్, సీనియర్ డిఓఎం శ్రవణ్‌కుమార్, సీనియర్ డిఇఇ, టిఆర్‌డి సుదర్శన్‌రెడ్డి, ఎడిఆర్ఎం సుధాకర్, రైల్వే స్టేషన్ మాస్టర్ అశోక్‌కుమార్, స్టేషన్ ఎస్‌సి ఈ మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## ఆనందనిలయం అనంతస్వర్ణమయం దాతలకు విఐపి బ్రేక్ దర్శనం

**- ఏడాదిలో 3రోజులు జనరల్ బ్రేక్, 20 చిన్నలడ్డూలు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ వైకుంఠం ఏడుకొండలపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి నిలయమైన ఆనందనిలయం అనంతస్వర్ణమయం చేసే పనులకు గతంలో విరివిగా విరాళాలిచ్చిన దాతలకు ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం సౌకర్యాలు సవరించింది. దీంతో గతంలో ఆనందనిలయం అనంతస్వర్ణ మయంకు విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో ఐదుమందికి మూడుసార్లు విఐపి బ్రేక్ జనరల్ దర్శనం ఇవ్వాలని ఇటీవల టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. 2008వ సంవత్సరంలో టిటిడి సంకల్పించిన ఈ పథకాన్ని కొన్ని అనివార్యకారణాల వల్ల నిలిపివేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతరం దర్శనం కల్పించాలని నిర్ణయించారు. అయితే ఇప్పుడు గత కొంతకాలంగా అర్చనానంతరం దర్శన సేవ లేకపోవడంతో ప్రస్తుతం టిటిడి ధర్మకర్తలమండలి ఈ పథకం దాతలకు ప్రత్యామ్నాయంగా విఐపి బ్రేక్ జనరల్ కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దాతలకు సవరించిన సౌకర్యాలను వెల్లడించింది. అర్చనానంతరం దర్శనానికి బదులుగా ఏడాదిలో గరిష్టంగా 5మంది కుటుంబసభ్యులకు విఐపి బ్రేక్ జనరల్ దర్శనాలకు అనుమతిచ్చారు. 2,500 రూపాయలు టారిఫ్‌లో అద్దెగది సంవత్సరానికి మూడురోజులు వసతి కల్పిస్తారు. సంవత్సరానికి 20 చిన్నలడ్డూలు ప్రసాదంగా అందిస్తారు. దాతల దర్శన సమయంలో 5గ్రాముల బంగారుడాలర్, 50గ్రాముల వెండి నాణెం బహుమానంగా ఇవ్వనున్నారు. సంవత్సరానికి ఒకసారి 10మహాప్రసాదం ప్యాకెట్లు అందిస్తారు. విరాళం పాస్‌బుక్ జారీచేసిన తేదీనుండి 25సంవత్సరాలు చెల్లుబాటులో ఉంటుంది.

## తిరుమలలో తప్పిపోయిన గద్వాల భక్తుడు

**తిరుమల,జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** వారంరోజుల క్రిందట శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చి క్యూలైన్ రద్దీలో తప్పిపోయిన తెలంగాణ గద్వాల పెద్దపోతులపాడుకు చెందిన మద్దిలేటి(52) తప్పిపోయాడని తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. మద్దిలేటి తన భార్యలక్ష్మీదేవి బంధువులతో కలసి గతనెల 27న తిరుమలకు వచ్చారు. అలిపిరి మెట్టమార్గంలో తిరుమలకు చేరుకుని అదేరోజు రాత్రి వైకుంఠమ్ 2 కంపార్టుమెంట్‌నుండి క్యూలైన్‌లోకి వస్తూ భక్తుల రద్దీతో తప్పిపోయాడు. దర్శనం ముగించుకుని ఆలయం వెలుపలకు వచ్చిన బందువులతో మద్దిలేటి కనిపించలేదు, అందరూ తిరుగుప్రయాణమైన స్వగ్రామం, కుటుంబసభ్యులు, బందువుల ఇళ్ళలో వెదికారు. ఆయన ఆచూకీ తెలియకపోవడంతో బుధవారం తిరుమలకు వచ్చి కుటుంబసభ్యులు 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై తిరుమల 1టౌన్ ఎస్ఐ కేసు నమోదు చేశారు. వృద్ధుని ఆచూకీ తెలిస్తే 0877-2289027, 9440796771, 9581832190, 9014468661 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## సాంకేతికతతో భద్రతను మెరుగుపరచుకోవాలి

**- విధుల్లో మరింత అప్రమత్తంగా వ్యవహారించండి**

**- తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ**



**తిరుమల, జూన్ 4ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి ప్రతిరోజూ పలు రకాల మనస్తత్త్వాలు కలిగిన భక్తులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తుంటారని, ప్రధానప్రవేశద్వారం అలిపిరి తనిఖీ కేంద్రం నుండి తిరుమల ఆనందనిలయం వరకు భద్రతా విభాగాలు సమన్వయంతో వ్యవహరించాలని తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ సూచించారు. పూర్తిగా నిఘాతో పరిసరాలపై డేగకన్ను వేయాలన్నారు. భక్తుల కదలికలు, వారి ప్రవర్తన కూడా గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా ఉన్నా, చేతుల్లో నిషేధిత పదార్థాలు ఉన్న వెంటనే అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి అదుపులోకి తీసుకోవాలన్నారు. తిరుపతి అలిపిరితనిఖీకేంద్రంతో బాటు తిరుమలలో యాత్రికుల విశ్రాంతి సముదాయాలు, అతిధిగృహాలు, భక్తుల రద్దీగా ఉండే ప్రాంతాల్లో భద్రత సిబ్బంది విధుల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. సామాన్యభక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా భద్రత ఉండాలన్నారు. అంతేగాక తిరుమలకు వచ్చే భక్తులు నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అవగాహన కల్పించాలని, వారిలో చైతన్యం కలిగించాలన్నారు. నిషేధిత వస్తువులు తనిఖీ చేసే సమయంలో భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా వ్యవహరించాలని అదనపు ఎస్పీ తెలిపారు. తిరుమల ఆస్థానమండపంలో తిరుమల భద్రత, భక్తులకు రక్షణ,లగేజీలకు భద్రత కల్పించే అంశాలపై పోలీస్, విజిలెన్స్ సెక్యూరిటీ, ఆక్టోపస్, ఇంటెలిజెన్స్, టిటిడి ఉద్యోగులు, సిబ్బంది, దుకాణాల యజమానులు, వ్యాపారులతో బుధవారం ఉదయం కీలక సమావేశం నిర్వహించారు. అందరికీ సాంకేతిక పరంగా అవగాహన కల్పించడంపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. భక్తులను తనిఖీ చేయడం,వారి లగేజీలను తనిఖీ ,వాహనాలను ఎలా తనిఖీ చేసి పంపుతున్నారనే విషయాలపై మరింత క్షుణ్ణంగా అవగాహన ఉండాలన్నారు. సిసికెమెరాలు ఏర్పాటు, వాటి పనితీరును కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిరంతరాయంగా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. భక్తుల వాహనాలను,అనుమానాస్పద కార్యకలాపాలను, వస్తువులను పసిగట్టి బయటకు తీయాలన్నారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. భక్తుల రద్దీ సమయంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, టిటిడి సెక్యూరిటీ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సమావేశంలో తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, విజిలెన్స్ విఎస్ఒ అల్లం సురేంద్ర, టిటిడి ఓఎస్‌డి సత్రానాయక్,తిరుమల సిఐలు విజయకుమార్, శేషాద్రి,హరిప్రసాద్,ఆక్టోపస్ అధికారులు, దుకాణాల యజమానులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# రెండు లారీలు ఢీ : చెలరేగిన మంటలు

**మర్రిపాడు (నెల్లూరు), జూన్ 4, ప్రభాతవార్త :** నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై మర్రిపాడు మండలం కంట్రిక సమీపంలో బుధవారం తెల్లవారుజామున రెండు లారీలు ఢీకొనడంతో ఒక లారీలో మంటలు చెలరేగాయి. జాతీయ రహదారిపక్కన ఒక ట్యాంకర్ తో కూడిన లారీ పడి ఉండడం చూసి అటువైపు వెళుతున్న మరొక లారీ చూసేందుకు జాతీయరహదారి పక్కన నిలిపివేశాడు. ఈ తరుణంలో మరొక లారీ ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. బోల్తాపడిన ఆయిల్ ట్యాంకర్‌లోని ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో లారీ డీజిల్ ట్యాంక్ పగిలిపోవడంతో అక్కడికక్కడే మంటలు చెలరేగాయి. ప్రమాదం నుండి డ్రైవం, క్లీనర్ బయటపడ్డారు. చెలరేగిన మంటలను మర్రిపాడు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. దీంతో పెనుప్రమాదం తప్పిందని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసిపి నిరసనలు గ్రాండ్ సక్సెస్

**- వెన్నుపోటు దినం పేరుతో పోటాపోటీగా నిరసన కార్యక్రమాలు - కార్యకర్తల నుంచి అనూహ్యస్పందన**



నిరసనలు వ్యక్తం చేస్తున్న దృశ్యాలు

**అనంతపురం, జూన్ 4 ప్రభాతవార్త బ్యూరో** వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బుధవారం వెన్నుపోటు దినం పేరుతో నిర్వహించిన నిరసనలు, ర్యాలీలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. నియోజకవర్గ ఇన్‌చార్జులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఎక్కడ చూసినా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నియోజకవర్గాల సమన్వయ కర్తలు పోటాపోటీగా ఈ నిరసన కార్యక్రమాన్ని, ర్యాలీలను సక్సెస్ చేసేందుకు గట్టిగా శ్రమించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా వెన్నుపోటు దినం పేరుతో ర్యాలీలు నిర్వహించి అధికారులకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాలను చేపట్టాలని వైసిపి రాష్ట్ర శాఖ పిలుపునివ్వడంతో ఆ మేరకు అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున సన్నాహాలు చేసుకున్నారు. ఒక్క తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దరెడ్డిని ఎల్లనూరు మండలం తిమ్మంపల్లిలో గృహ నిర్బంధం చేశారు. తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికిలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని పెద్దారెడ్డి నేతృత్వంలో నాయకులు నిర్ణయం తీసుకున్నారు. తాడిపత్రిలోకి ప్రవేశం లేనందున యాడికిలో నిరసన కార్యక్రమం చేపట్టాలని యత్నించారు. అయితే అక్కడికి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళ్లేందుకు పోలీసు అధికారులు అనుమతించకపోవడంతో యాడికిలో వెన్నుపోటు నిరసన కార్యక్రమాన్ని వైసిపి కార్యకర్తలు నాయకులు నిర్వహించారు. ఇదే విధంగా అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో అనంతపురంలోనూ, శ్రీ సత్యసాయిజిల్లా వైసిపి అధ్యక్షు రాలు ఉషాశ్రీ చరణ్ నేతృ త్వంలో పెను కొండలో వైసిపి కార్యకర్తలు, నాయకులు నిర సన ర్యాలీలు పెద్ద ఎత్తున నిర్వహించారు. మాజీ మంత్రి శింగనమల సమన్వయ కర్త డా.శైలజానాథ్ నేతృత్వంలో నార్పలలోనూ, మాజీ ఎంపి రంగయ్య నేతృత్వంలో కళ్యాణదుర్గంలోనూ, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నేతృత్వంలో రాప్తాడులోనూ, మడకశిర సమన్వయ కర్త ఈరలక్కప్ప నేతృత్వంలో మడకశిరలోనూ, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో ఉరవకొండలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇదే విధంగా ఆయా నియోజకవర్గాల్లో వైసిపి సమన్వయ కర్తలు, పార్టీ పరిశీలకులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. వైసిపి చేపట్టిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీల్లో వైసిపి సీనియర్ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఇతర ముఖ్య నేతలు కూడా ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీలో పాల్గొనడం విశేషం. వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాల్లో కూటమి ప్రభుత్వం ఏడాదైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, సూపర్‌సిక్స్ పథకాలను పట్టించుకోలేదని, ఇంటిదగ్గరకు వచ్చి అందించే రేషన్‌ను తీసివేశారని, చంద్రబాబుపాలన అధ్వానంగా ఉందని, కూటమి ప్రభుత్వంలో అరాచకాలు ఎక్కువయ్యాయని ఆరోపణలు సంధించారు.



జగ్గయ్యపేటలో భారీ ఎత్తున వైఎస్ఆర్సీపి వెన్నుపోటు దినోత్సవ ఆందోళనలో పార్టీ నేతలు, కార్యకర్తలు

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై దద్దరిల్లిన జగ్గయ్యపేట

**జగ్గయ్యపేట, జూన్ 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో భారీ ఎత్తున వైఎస్ఆర్సీపి వెన్నుపోటు దినోత్సవ ఆందోళన నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మాజీఎంపి, పార్టీ పరిశీలకులు వేణుగోపాలరెడ్డి పాల్గొని కార్యకర్తలు, నేతలను ఉత్తేజపర్చారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు పట్టణ ప్రధాన వీధుల్లో కొనసాగిన ర్యాలీలో కూటమి ప్రభుత్వం అరాచక పరిపాలన కొనసాగిస్తుందని నినాదాలుచేశారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను గుర్తుచేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం రెవిన్యూశాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. కాగా నిరసన కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనటం పట్టణంలో చర్చనీయాంశమయ్యింది.

# ఎలక్ట్రానిక్ పద్ధతిలో పెన్షన్ మంజూరు పత్రాలు

**- రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతిప్రియ**

**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 4, ప్రభాతవార్త :** బుధవారం నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ సమస్యల సత్వర పరిష్కారానికి ప్రత్యేక అదాలత్ నిర్వహించారు. 55 మందికి పెన్షన్ మంజూరు పత్రాలను, 15 మందికి జి పి ఎఫ్ ఆథరైజేషన్ లేఖలను నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతిప్రియ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పెన్షన్ ప్రతిపాదనల మంజూరు ప్రక్రియ ఏజి కార్యాలయంలో ఏవిధంగా జరుగుతుందో తెలుసుకోవాలన్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పెన్షన్ ప్రతిపాదనలను పంపే సమయంలో దరఖాస్తుతో పాటు ఏయే పత్రాలను జతపరచవలెనో ప్రతి ఒక్కరూ విధిగా తెలుసుకోవాలన్నారు. అలాగే సదరు ప్రతిపాదనలను పంపుటకు రిటైర్ అయ్యేంతవరకు వేచి ఉండక్కర్లేదని, మూడు నెలలు ముందుగానే పంపవచ్చని తెలిపారు. కానీ అనేకమంది ఇప్పటికీ పదవీ విరమణ చేసిన అనంతరమే పెన్షన్ ప్రతిపాదనలను పంపుతున్నారని వివరించారు. దీని వల్ల ఆయా ఉద్యోగులు రిటైర్ అయ్యాక పెన్షన్ మంజూరు కాలేదని ఆవేదన చెందుతుండటం గమనించామన్నారు. అదేవిధంగా ఈమాసం నుండి ఆర్థిక శాఖ పరిధిలోని ట్రెజరీ, పే అండ్ అకౌంట్స్, ఏపీజిఎల్ఐ తదితర శాఖల నుండి రిటైరయ్యే ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఇ పి పి ఓ పెన్షన్ మంజూరు పత్రాలను అందజేస్తామన్నారు. అందులోని సాధక బాధకాలను సవరిస్తూ వచ్చే నెల నుండి విద్యాశాఖతో మొదలుపెట్టి క్రమంగా అన్ని శాఖల్లోని ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ పద్ధతిలోనే పి పి ఒ లను అందజేస్తామన్నారు. ఇందుకోసం ప్రతి ఉద్యోగి నేరుగా తానే ఆన్లైన్లో దరఖాస్తును పూరించి అవసరమైన పత్రాలను జతచేసి డిడిఓ లకు సమర్పించవలసి ఉంటుందన్నారు. ఆయా డిడిఓ ల నుండి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి, ఆన్లైన్ ద్వారానే పెన్షన్ మంజూరు పత్రాలను పంపుతామన్నారు. ఆన్లైన్లో దరఖాస్తును సమర్పించవలసిన విధానం గురించి వీడియో సైతం తయారు చేయడం జరిగిందని, ఈ వీడియోను అందరి ఉద్యోగులకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఉద్యోగులు సాధారణంగా చేసే తప్పులను వివరిస్తూ, నిర్ణీత సమయంలో పంపకపోవడం, సంతకాలు చేయకపోవడం, నామినేషన్ పత్రాలను సరిగా నింపకపోవడం తదితరాల వలన పెన్షన్ మంజూరు ఆలస్యం అవుతుందన్నారు. ఇప్పటివరకు ఇటువంటి అదాలత్ లు పది జిల్లాల్లో పూర్తి చేశామని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సేవలందించేందుకు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటుందని వివరించారు. రాష్ట్ర ట్రెజరీ శాఖ డైరెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ సర్వీసు పూర్తిచేసి పెన్షన్ మంజూరు కొరకు రాష్ట్ర కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేకుండా ఏజీ కార్యాలయం వారు నేరుగా జిల్లాలకు కదిలి రావడం ఉద్యోగుల అదృష్టమని అన్నారు. డిఆర్వో ఉదయ భాస్కర్ మాట్లాడుతూ పెన్షన్ ప్రతిపాదనలను పంపేటప్పుడు ఎటువంటి తప్పులు లేకుండా చూసుకోవడం, అవసరమైన పత్రాలను జత చేయడం, పదవీ విరమణకు ముందే సదరు ప్రతిపాదనలను పంపడం వంటి చర్యలతో ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్ పొందే అవకాశం ఉందన్నారు.

# డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు క్షేత్రస్థాయిలో భూములు-సర్వే నివేదికల పరిశీలన



డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు డిఆర్‌డిఓ డిజె ఆర్ జోషితో కలిసి భూములు, సర్వే నివేదికలు పరిశీలిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్.

**జగ్గయ్యపేట, జూన్ 4, ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని జయంతిపురం, వేదాద్రి గ్రామాల్లో ఎంపికచేసిన భూములను, సర్వే నివేదికలను డిఆర్‌డిఓ డిజె ఆర్ జోషితో కలిసి బుధవారం జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు నిర్ధేశించిన భూముల్లో సాయిల్ టెస్టింగ్ చేయాల్సిన అవసరం ఉన్నదని రెండు వారాల్లో సంబంధిత డిపార్ట్మెంట్ యంత్రాంగం వచ్చి వారి విధులను నిర్వర్తిస్తారని అన్నారు. ఈప్రాజెక్టు ద్వారా నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉపాధికల్పనలు పెరుగుతాయని సంతోషం వ్యక్తంచేశారు. ఈయూనిట్ ఏర్పాటుకు ఎంతో కృషిచేసిన సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కాగా ఈకార్యక్రమంలో డిఆర్‌డిఓ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ఎస్ఎస్ ప్రసాదు, డిప్యూటీ కలెక్టర్ ఏపిఐఐసి బాబ్జి, జెడ్ఎం నాగార్జునరెడ్డి, ఆర్డీఓ బాలకృష్ణ, తహసీల్దార్ పెద్ది మనోహర్ తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు. జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల విజేతలకు అభినంద ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల విజేతలు గొట్టే సురేష్, గొట్టే తరుణ్‌లను స్థానియ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ అభినందించారు. 22వ వార్డు కౌన్సిలర్ గొట్టే నాగరాజు కుమారుడు సురేష్, మిట్టగూడానికి చెందిన గొట్టే ఉపేంద్ర కుమారుడు తరుణ్ జగ్గయ్యపేట పట్టణంలోని ఐ జిమ్‌లో పవర్ లిఫ్టింగ్‌లో శిక్షణ పొందుతూ గత నెల 30, జూన్ 1వ తేదీల్లో ఢిల్లీలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని 93 కిలోల విభాగంలో సురేష్ ద్వితీయస్థానాన్ని, సబ్ జూనియర్స్‌లో తరుణ్ 53 కిలోల విభాగంలో తృతీయస్థానాన్ని సాధించారు.

# తెలంగాణలో 18 నుంచి టెట్-2025 పరీక్షలు

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) -2025 పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలు ఈ నెల 18 నుంచి 30 వరకు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను పాఠశాల విద్య డైరెక్టర్ ఈవి నరసింహారెడ్డి బుధవారం విడుదల చేశారు. పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సిబిటీ) విధానంలో నిర్వహించనున్నారు. రోజూ రెండు సెషన్లలో పరీక్షలను నిర్వహిస్తారు. మొదటి సెషన్‌ను ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి 4:30 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ నెల 9 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ ప్రకటించింది. టెట్ పరీక్షలను ఈ నెల 15 నుంచి ప్రారంభిస్తామని నోటిఫికేషన్‌లో పేర్కొన్నప్పటికీ ఈ నెల 15 నుంచి కాకుండా 18వ తేదీ నుంచి నిర్వహించాలని నిర్ణయిం

# డ్రగ్స్ కేసులో ఎపి కానిస్టేబుల్ అరెస్ట్

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ కూకట్‌పల్లిలో భారీగా పట్టుబడిన డ్రగ్స్ ఘటన కేసులో నిందితుడిగా ఉన్న ఏపీ కానిస్టేబుల్ గుణశేఖర్‌ను బుధవారం సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల ఓ ముఠా డ్రగ్స్ సరఫరా చేస్తుందనే విశ్వసనీయ సమాచారంతో బాలానగర్ పోలీసులతో కలిసి ఎస్వోటీ పక్కా నిఘాతో దాడులు చేయడంతో మాదకద్రవ్యాల ముఠా పట్టుబడింది తెలిసిందే. 840గ్రాముల కొకైన్‌ను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకోగా..తిరుపతికి చెందిన సదరు కానిస్టేబుల్ గుణశేఖర్ తప్పించుకున్నాడు. పరారీలో ఉన్న అతన్ని కోసం పోలీసులు బృందాలుగా ఏర్పడి ఫోన్‌డేటా, సీసీకెమెరాల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టగా ఎట్టకేలకు పట్టుబడ్డాడు. అయితే సురేంద్ర, గుణశేఖర్‌లు తిరుపతిలో ఎన్నో అక్రమ కలాపాలు చేశారన్న ఆరోపణలు కూడా వెలుగుచూస్తున్నాయి. అక్రమ ఫ్లాట్ల దందా కూడా నడిపి ఎందరినో మోసగించిన చరిత్ర కూడా ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే తిరుపతికి చెందిన ఉన్నం సురేంద్ర, బాపట్ల జిల్లాకు చెందిన దొంతి రెడ్డి హరిబాబు రెడ్డి , అద్దంకికి చెందిన చెగుడు మెర్సీ మార్గరెట్, షేక్ మస్తాన్‌వలీ, దేవరాజు యేసుబాబులు పోలీసుల అదుపులో ఉన్నారు.

# నవీముంబయిలో భగ్గుమన్న ఐదు బస్సులు

**బస్సు టెర్మినల్‌లో భారీ అగ్నిప్రమాదం**

**నవీముంబయి, జూన్ 4:** బస్సు టెర్మినల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో కనీసం ఐదు బస్సులు దగ్ధం అయ్యాయి. నవీముంబయిలోని ఘన్‌సోలి బస్ డిపోలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వాటిలో కొన్ని ఎలక్ట్రిక్, డీజిల్ బస్సులున్నట్లు అధికారులు తెలిపారు.విద్యుత్ బస్సులో రిపేర్ల సందర్భంగా జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌వల్లనే ఈప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు. అయితే కార్మికులు సిబ్బందికి ఎలాంటి ప్రాణహాని లేదని అగ్నిమాపక సిబ్బంది తక్షణమే రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈప్రమాదానికి ముందే కొన్నిరోజుల క్రితమేబృహన్‌ముంబయి ఎలక్ట్రిక్ సప్లయి అండ్‌ట్రాన్స్‌పోర్టు(బెస్ట్)పరిధిలో 50 కొత్త విద్యుత్ బస్సులు పంపిణీచేయగా వాటిని బస్ డిపోల్లోనే పార్కుచేసి ఉంచారు. అయితే వీటిలో కొన్నింటికి భద్రతా ప్రమాణాలు క్షీణించినట్లు తేలింది.



# దాడుల్లో 9పాక్ యుద్ధ విమానాలు ధ్వంసం

'ఆపరేషన్ సిందూర్‌పై అధికార వర్గాల వివరణ

**న్యూఢిల్లీ, జూన్ 4:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో దాయాది పాకిస్తాన్‌కు భారీ నష్టం వాటిల్లింది. భారత్ ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణి వంటి కచ్చితత్వంతో కూడిన ఆయుధాలు పాక్‌లోని అనేక ప్రాంతాల్లో భారీ విధ్వంసం సృష్టించాయి. ఈ దాడుల్లో పాక్ సైనిక, వైమానిక స్థావరాలు పెద్దమొత్తంలో దెబ్బతిన్నాయి. భారత బలగాలు చేసిన దాడుల్లో పాక్‌కు చెందిన సాయుధ డ్రోన్లతో సహా తొమ్మిది యుద్ధ విమానాలు ధ్వంసమైనట్లు. సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఈ దాడిలో పాక్ చెందిన ఆరు పాక్ యుద్ధ విమానాలు, రెండు నిఘా విమానాలు ఒకటి సీ 130 హెర్క్యులస్ రవాణా విమానం ధ్వంసమైనట్లు అధికారికవర్గాలు పేర్కొన్నాయి. అంతే కాదు, పదికి పైగా సాయుధ డ్రోన్లు, పలు క్రూయిజ్ మిస్సైల్స్‌ను భారత బలగాలు నేలకూల్చినట్లు వెల్లడించాయి. పాక్‌లోని పంజాబ్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రాంతాల్లో భారత్ చేపట్టిన వైమానిక దాడుల్లో వీటిని కూల్చివేసినట్లు చెప్పాయి. భారత రాడార్ వ్యవస్థ సంగ్రహించిన ట్రాకింగ్, థర్మల్ సిగ్నేచర్ ద్వారా వీటి కూల్చివేతను నిర్ధారించినట్లు సైనిక వర్గాలు తెలిపాయి. నాలుగు రోజులపాటు జరిగిన ఈ ఘర్షణల్లో పాక్ నిఘావ్యవస్థకు భారీ నష్టం చేసినట్లు రక్షణ శాఖ వర్గాలు చెప్పాయి. నిఘా విమానాలను. భారత్ బలగాలు కూల్చివేసినట్లు పేర్కొన్నాయి. భారత సుదర్శన చక్రఎస్400తో 300 కిలోమీటర్ల దూరం నుంచే ఈ రెండు విమానాలను కూల్చివేసినట్లు వెల్లడించాయి. స్వీడన్ సాబ్ కంపెనీ తో రూపొందించిన ఏఈడబ్ల్యూ అండ్ సీ నిఘా విమానాన్ని భోలారి ఎయిర్ బేస్‌లో పాక్ ఉంచింది. ఈ ఎయిర్ బేస్‌పై చేసిన దాడిలో ఆ నిఘా విమానం ధ్వంసమైనట్లు ఉపగ్రహ చిత్రాల్లో కనిపిస్తోంది. పాక్‌లోని పంజాబ్‌లో చేసిన మరోదాడిలో సీ130 హెర్క్యులస్ రవాణా విమానం ధ్వంసమైంది. ఆపరేషన్ సిందూర్‌లో పాక్ డ్రోన్లను అత్యంత కచ్చితత్వంతో భారత బలగాలు నేలమట్టం చేశాయి. ఈ ఆపరేషన్‌లో చైనాకు చెందిన వింగ్ లూంగ్ సిరీస్‌కు చెందిన మీడియం, లాంగ్ ఎండ్యూరెన్స్ డ్రోన్లను కూల్చివేశాయి. పదుల సంఖ్యలోడ్రోన్లను ఒకే ఒక్క దాడితో భారత ధ్వంసం చేసింది. అంతేకాదు జమ్మూ కశ్మీర్, రాజస్తాన్ భూభాగాలపై పాక్ ప్రయోగించిన డ్రోన్లను భారత బలగాలు సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణ శాఖ వర్గాలు చెప్పాయి. భారత్ దాడుల్లో పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాల్లో విధ్వంసం జరిగినట్లు ఆ దేశ తాజాగా విడుదల చేసిన పత్రాలు వెల్లడించాయి. ఖైబర్ పఖ్తూన్ఖ్వా రాష్ట్రంలోని పెషావర్, సింధ్ రాష్ట్రంలోని అట్టాక్, బహవల్‌నగర్, హైదరాబాద్, పంజాబ్‌లోని గుజరాత్, ఝంగ్ ప్రాంతాలపై భారత్ దాడి చేసినట్లు అవి పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిగా పాకిస్తాన్ చేపట్టిన 'ఆపరేషన్ బున్యన్ ఉమ్ మర్సూస్‌పై విడుదల చేసిన పత్రాల్లో ఈ వివరాలు బహిర్గతమయ్యాయి.



# ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు..

## ఈ ఆర్థిక సంవత్సరంలో ఇవ్వనున్న బ్రిటన్

**లండన్, జూన్ 4:** ఇటీవల రష్యాలోని వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ భారీగా డ్రోన్ దాడులకు పాల్పడడంతో మాస్కోకు చెందిన 41 యుద్ధ విమానాలు ధ్వంసమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కీవ్‌కు భారీ సంఖ్యలో డ్రోన్‌లను సరఫరా చేయడానికి బ్రిటన్ ముందుకువచ్చింది. 2026 ఏప్రిల్ నాటికి ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు అందజేస్తామని హామీ ఇచ్చింది. ఆ దేశానికి ఇచే 4.5 బిలియన్ పౌండ్ల మిలిటరీ మద్దతులో ఈ 350 మిలియన్ పౌండ్ల డ్రోన్ ప్యాకేజీ భాగమని పేర్కొంది. స్వతంత్రంగా ఉత్పత్తి చేసిన స్ట్రాటజిక్ డిఫెన్స్ రివ్యూను బ్రిటన్ ప్రభుత్వం ఆమోదించింది. రష్యన్ దురాక్రమణతో సహా ఉద్భవించిన మరిన్ని ముప్పులను ఎదుర్కోవడానికి కీవ్‌కు మిలిటరీ మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. బ్రస్సెల్స్‌లో నిర్వహించనున్న 50 దేశాల ఉక్రెయిన్ డిఫెన్స్ కాంటాక్ట్ గ్రూప్ సమావేశంలో బ్రిటన్ రక్షణ కార్యదర్శి జాన్ హీలీ ఈ ప్రకటన చేయనున్నారు. రష్యా వద్ద అపారమైన క్షిపణి సంపద ఉంది. ఆ దేశంతో పోలిస్తే ఉక్రెయిన్ దగ్గర భారీ ఆయుధాలు లేకపోవడంతో కీవ్‌ను ఆయుధాల కొరత వెంటాడుతోంది. ముఖ్యంగా గగనతల రక్షణ వ్యవస్థ లేకపోవడంతో కీవ్‌ను ఆయుధాల కొరత వెంటాడుతోంది. ముఖ్యంగా గగనతల రక్షణ వ్యవస్థ లేకపోవడంతో రష్యా చేసే క్షిపణులు, డ్రోన్ల దాడులను తట్టుకోలేకపోతోంది. దీంతో రిమోట్ సాయంతో సుదీర్ఘంగా ప్రయాణించగలిగే డ్రోన్ల వ్యవస్థను అభివృద్ధి చేసుకుంది. వీటితో తాజాగా రష్యాలోని అనేక ప్రాంతాల్లో భారీ దాడులకు పాల్పడింది. గతంలోనూ రష్యా సైనిక స్థావరాలు, చమురు బావులపై దాడులు చేసేందుకు ఉక్రెయిన్ వీటిని ప్రయోగించింది. భవిష్యత్తులో రష్యా ఆక్రమణల ను ఎదుర్కోవడానికి మరిన్ని డ్రోన్లు సరఫరా చేయాలని మిత్ర దేశాలను కోరింది. మాస్కో కీవ్‌పై భీకర దాడులకు పాల్పడుతుండడంతో రష్యా దాడుల నుంచి తమ దేశాన్ని రక్షించుకోవడానికి పలు పశ్చిమ దేశాలు, బ్రిటన్, అమెరికా ఉక్రెయిన్‌కు ఆయుధాలను పంపిణీ చేస్తున్నాయి. ఇటీవల రష్యాపై దీర్ఘశ్రేణి ఆయుధాలు ప్రయోగించకుండా ఉక్రెయిన్‌పై ఉన్న ఆంక్షలను పశ్చిమదేశాలు తొలగించడంతో కీవ్‌కు దీర్ఘశ్రేణి ఆయుధాలు ప్రయోగించే అవకాశం లభించింది.



# పోలీసుల అదుపులో మరో దేశద్రోహి!

**ఛండీఘర్, జూన్ 4:** గూఢచర్యం ఆరోపణలపై మరోపంజాబీ యూట్యూబర్‌ను మొహాలిలోని రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్స్ సెల్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. జస్బీర్ అనే ఈ యువకుడు రూప్‌నగర్ జిల్లా మహ్లన్ గ్రామానికి చెందినవాడు. జాన్‌మహల్ అనే యూట్యూబ్‌ఛానల్ నిర్వహిస్తున్నాడు. ఐఎస్ఐకి కీలక సమాచారం చేరవేస్తుననట్లు ఆధారాలు లభించడంతో ఆతడిని ఎస్ఎస్ఓసి అదుపులోకి తీసుకుంది. ఇప్పటివరకూ మొహాలిలో ఉన్న ఈసెల్ 12మందికిపైగా అదుపులోకి తీసుకుంది. వారిలో ఇద్దరు యూట్యూబర్లుకూడా ఉన్నారు. పాకిస్థానీ ఉగ్రవాద నెట్‌వర్క్‌కు గతనెలలో కీలక రహస్యాలను చేరవేస్తున్నట్లు తేలింది. జ్యోతి మల్హోత్రాతోపాటు ఈ పంజాబీ యూట్యూబర్ కూడా అదే విద్రోహ చర్యలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్ మాట్లాడుతూ స్పష్టమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఈ కీలక విద్రోహచర్యల నెట్‌వర్క్‌ను మా ఎస్ఎస్ఓసి ఛేదించిందని జస్బీర్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. జస్బీర్‌సింగ్ పర్సన్ ఆఫ్ ఇండియన్‌ఆరిజన్ షకీర్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్నాడని ఉగ్ర సంబంధిత విద్రోహ కార్యకలాపాల విభాగానికి జట్ రణ్‌ధావా పేరుతో అత్యంత కీలకంగా వ్యవహరించాడు. ఇషాన్ ఉర్ రహమాన్ అలియాస్ డ్యానిష్‌తో కూడా అత్యంతసన్నిహితంగా ఉనననట్లు తేలింది. ఢిల్లీలోజరిగిన పాక్ నేషనల్ డే వేడుకల్లో పాల్గొన్నాడు. డానిష్ ఆహ్వానంతో వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. అక్కడే పాకిస్తాన్ ఆర్మీ అధికారులు, వ్లాగర్లను కలుసుకున్నాడు. మూడు ప్రత్యేక సందర్భాల్లో జస్బీర్ పాకిస్తాన్‌లోపర్యటించాడు. సింగ్‌నుంచి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలనుంచి మొత్తం డేటాను సమీకరించారు. పాక్ ఆధారిత నంబర్లు అధికంగా ఉన్నాయి. వీటన్నింటిని సమగ్ర పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. జ్యోతి అరెస్టుతో జస్బీర్ తన కమ్యూనికేషన్ హిస్టరీ మొత్తం డిలిట్‌చేయాలని చూసాడు. పిఐఒలతో సంప్రదింపులన్నింటిని చెరిపివేసి అరెస్టును తప్పించుకో వాలని చూసినట్లు అధికారులు చెపుతున్నారు. మొహాలి ఎస్ఎస్ఓసి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసామని, దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు.

# రేపే జమ్ముకాశ్మీర్‌లో ప్రధాని మోడీ పర్యటన

## చీనాబ్ వంతెన, రైల్వేలైన్, వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లు ప్రారంభం

### ఆపరేషన్ సిందూర్ తర్వాత కాశ్మీర్‌లో మోడీ తొలిపర్యటన




**శ్రీనగర్, జూన్ 4:** ఆపరేషన్ సింధూర్ తర్వాత జమ్ముకాశ్మీర్‌లో మొదటిసారి ప్రధానిమోడీ పర్యటిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన వంతెనచీనాబ్ వంతెనను ప్రారంభించడంతోపాటు శ్రీనగర్‌ను కొత్త రైల్వేలైన్‌తో దేశంలోని ఇతర రైల్వే నెట్‌వర్క్‌తో కలిపే ప్రాజెక్టును జాతికి అంకితంచేస్తారు. అలాగే ఎప్పటినుంచో కాశ్మీర్ వాసులు కలలు కంటున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రధానిమోడీ ఈనెల ఆరవ తేదీ ప్రారంబించనున్నారు. చీనాబ్ వంతెన ద్వారా భారత రైల్వే నెట్‌వర్క్‌తో జమ్ముకాశ్మీర్ అనుసంధానంఅవుతుంది. మరి కొన్ని రోజుల్లో కాట్రా శ్రీనగర్ వందేభా రత్‌రైలు నడుస్తుంది. జమ్ముఉద్ధంపూర్ రైల్వే లింక్‌ప్రాజెక్టు, శ్రీనగర్ బారాముల్లా మధ్య తుది రైలు లింక్‌ప్రాజెక్టులు కూడా ఇపుడు అమలుకు రానున్నాయి. అమర్‌నాథ్ యాత్రీకులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే వందేభారత్‌రైలును కూడా ఈనెల ఆరోతేదీనే ప్రారంభిస్తున్నారు. కాట్రా బారాముల్లామధ్య తొలిదశలో రైళ్లు నడిచేందుకు వీలుగా రైల్వేస్టేషన్ విస్తరణపనులు కూడా పూర్తిచేసారు. జమ్ముతావి రైల్వేస్టేషన్ విస్తరణ పనులు పూర్తి కావస్తున్నందున రైలు సర్వీసులు జమ్ముకు కూడా నడుపుతారు. కాట్రాలో దిగి మరోరైలు ఎక్కాల్సి ఉంది. ఇపుడు కాట్రా శ్రీనగర్ వందేభారత్‌వల్ల ఏటా అమర్‌నాథ్ యాత్రసీజన్‌లో యాత్రీకులకు ఎంతో అనువుగా ఉంటుందని అంచనా. ఉధంపూర్ శ్రీనగర్ బారా ముల్లా రైల్వేలైన్‌పరిధిలో 36 సొరంగాలున్నాయి. 119 కిలోమీటర్ల దూరం ఇవి కవర్ చేస్తున్నాయి. ఇక చీనాబ్ వంతెన పరంగా చూస్తే నీటిమట్టానికి 359 మీటర్ల ఎత్తులో నిర్మించారు. జమ్ముకామ్మీర్‌లోనిరియాసి జిల్లాలో ఉన్న బక్కల్ కౌరి గ్రామాలను కలుపుతున్నది. రైల్వేలింక్ ప్రాజెక్టులో భాగమే చీనాబ్ వంతెన నిర్మాణం. ఈ వంతెన నిర్మాణంకోసం కేంద్రం 1486 కోట్లు ఖర్చుచేసింది. ఈనెల ఆరోతేదీ ప్రధాని పర్యటన కోసం మోడీ భద్రతా టీమ్ రంగంలోకి దిగింది. కాట్రా రైల్వేస్టేషన్, స్పోర్ట్స్ స్టేడియంలలో మోడీకి ఘనస్వాగతం పలికేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మోడీ ర్యాలీ వేదిక, రైల్వేస్టేషన్, వంతెన ప్రాంతాలను ఇప్పటికే తమ అధీనంలోకి ఎస్‌పిజి తీసుకుంది. సమగ్ర తని ఖీలు చేపట్టింది.

# పాక్‌కు ఎడిబి 500 మిలియన్ డాలర్ల సాయం




**ఇస్లామాబాద్, జూన్ 4:** భారత్‌నుంచి ఆర్థిక ఆంక్షలు ప్రకటించాలని, రుణపరపతులపై అంతర్జాతీయ ద్రవ్యసంస్థలకు పదేపదే అభ్యంతరాలు చెపుతున్నా పాకిస్తాన్‌కు అటు ఐఎంఎఫ్, ఇటు ఆసియా అభివృద్ధి బ్యాంకులు రుణపరపతిని అందించాయి. అమెరికా ఐఎంఎఫ్ సుమారు 8500 కోట్ల రుణపరపతిని అందిస్తే తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంకు 300 మిలియన్ డాలర్ల పాలసీ ఆధారిత రుణాన్ని మంజూరు చేసింది. అలాగే 500 మిలియన్ డాలర్ల పథక ఆధారిత గ్యారంటీని కూడా ఇచ్చింది. ఐఎంఎఫ్‌నుంచి 8500 కోట్లు రుణపరపతిని సాధించిన వెంటనే ఈ కొత్తరుణం పాకిస్థాన్ సాధించుకోగలిగింది. ఆర్థికమంత్రి సలహాదారు ఖుర్రమ్ షెహజాద్ ఈ ఎడిబి ప్యాకేజిని ధృవీకరించారు. పాకిస్థాన్ ఆస్థిక సుస్థిరతను మరింతగా పెంచుకునేందుకు ఈ ప్యాకేజి ఉపయోగపడుతుందని ఎడిబి వెల్లడించింది. పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్‌కు కూడా సంస్కరణలతో అమలుచేసేందుకు వీలుకలుగుతుంది. ఎడిబి కంట్రీ డైరెక్టర్ ఎమ్మా ఫాన్ మాట్లాడుతూ పాకిస్థాన్ స్థూల ఆర్థికవ్యవస్థ మెరుగుపడేందుకు అవసరమైన ప్రగతిని సాధించిందని చెప్పారు. ఈ ఆర్థికసాయంతో ఆర్థికరంగపరంగా పాక్‌ప్రభుత్వం సంస్థాగత సంస్కరణలుమరిన్ని చేపట్టి ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను పటిష్టంచేసుకుంటూ సుస్థిర వృద్ధిని నమోదుచేస్తుందని ఎడిబి వ్యాఖ్యానించింది. పన్ను వ్యవస్థను మరింతగా సంస్కరిస్తుందని ప్రభుత్వ వ్యయం, నగదు పర్యవేక్షణలను నియంత్రిస్తుందని చెపుతున్నారు. డిజిటలైజేషన్, పెట్టుబడుల సౌకర్యం, ప్రైవేటు రంగ అభివృద్ధిని మరింతపెంచుకోవాలని ఎడిబి సూచించింది. ఈ చర్యల వల్ల పాకిస్థాన్ ఆర్థిక లోటును, ప్రభుత్వ రుణాన్ని మరింతగా తగ్గించుకోగలవని, సామాజిక అభివృద్ధి, సంక్షేమం పరంగా కూడా మరింతగా వ్యయం చేసేందుకు వీలవుతుందని నిపుణులు చెపుతు న్నారు. దేశీయంగా వనరుల సమీకరణ చేసుకుంటూ ఆర్థికవ్యవస్థను పటిష్టంచేసుకునేందుకు ఆర్థిక రంగ సంస్కరణలు అమలుచేసే వీలుటుందని చెప్పారు.

ఈ ఆర్థికసాయంతో పాక్ పన్నుల వ్యవ స్థ మెరుగుపడుతుందని, రాబడులు పెంచి ఆర్థిక క్రమశిక్షణ మెరుగుపడుతుందని దేశీయ నిపుణులు చెపుతున్నారు. ఎడిబి, ఐఎంఎఫ్‌ల సాయంతో దేశరాబడుల బేస్‌ను పెంచుతుందని, ఆర్థికంగా స్వయం సమృద్ధికి చేరుకునే వీలువుతుందని భావిస్తోంది. అయితే ఎడిబి అందించిన సాయాన్ని పాకిస్థాన్ దుర్వినియోగం చేస్తుందని, పన్ను నుంచి జిడిపి నిష్పత్తిలో వ్యయంచేయకుండా అంతర్జాతీయసాయాలను ఉగ్రవాదులకు సాయంగాఉపయోగించగలదని ఆందోళన వ్యక్తంచేసింది. రక్షణరంగవ్యయం అంచనాలకు మించి పెంచుకోవడంవల్ల ఆర్థిక సుస్థిరత ఏం బాగుపడుతుందని ప్రశ్నించింది.

# ఉత్తరకొరియాతో చర్చలు పునరుద్ధరిస్తా

## దక్షిణకొరియా కొత్త అధ్యక్షుడు లీజె మ్యూంగ్



**సియోల్, జూన్ 4:** ఉత్తర కొరియాతో చర్చలను పునఃప్రారంభిస్తానని, అమెరికా మరియు జపాన్‌లతో త్రైపాక్షిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తానని దక్షిణ కొరియా కొత్త అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ బుధవారం హామీ ఇచ్చారు, తన ఐదు సంవత్సరాల పదవీకాలానికి కీలక విధాన లక్ష్యాలను ఆయన నిర్దేశించారు. అసమానత మరియు అవినీతిపై పోరాడతానని ప్రతిజ్ఞ చేస్తూ దక్షిణ కొరియాలో ప్రముఖ లిబరల్ రాజకీయ నాయకుడిగా బాల్యం నుండి ఎదిగిన లీ, బుధవారం తన పాలనను అధికారికంగా ప్రారంభించారు, గత సంవత్సరం చివర్లో అప్పటి అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ విధించిన మార్షల్ లా కారణంగా తొలగించడం ద్వారా ఏప్రిల్‌లో జరిగిన ఆకస్మిక ఎన్నికల్లో గెలిచిజాతీయ అసెంబ్లీలో తన ప్రారంభోపన్యాసంలో, లీ తన ప్రభుత్వం దక్షిణ కొరియాయుఎస్ సైనిక కూటమి ఆధారంగా "బలమైన నిరోధకత"తో ఉత్తర కొరియా దురాక్రమణలను ఎదుర్కొంటుందని చెప్పారు. కానీ అతను "ఉత్తర కొరియాతో కమ్యూనికేషన్ ఛానెల్‌ను తెరిచి, చర్చలు మరియు సహకారం ద్వారా కొరియా ద్వీపకల్పంలో శాంతిని నెలకొల్పుతానని" అన్నారు. పొరుగు దేశాలతో ఆచరణాత్మక దౌత్యాన్ని కొనసాగిస్తానని మరియు బలమైన దక్షిణ కొరియాయుఎస్ కూటమి ఆధారంగా సియోల్‌వాషింగ్టన్‌టోక్యో త్రైపాక్షిక సహకారాన్ని పెంచుతానని ఆయన అన్నారు. "జాతీయ ప్రయోజనాల ఆధారంగా ఆచరణాత్మక దౌత్యం ద్వారా, ప్రపంచ ఆర్థిక మరియు భద్రతా దృశ్యాలలో ప్రధాన మార్పు వల్ల ఏర్పడిన సంక్షోభాన్ని మన జాతీయ ప్రయోజనాలను పెంచుకునే అవకాశంగా మారుస్తానని లీ అన్నారు. లీ ఎన్నిక దక్షిణ కొరియా విదేశాంగ విధానంలో ఏదైనా పెద్ద, తక్షణ మార్పుకు కారణమవుతుందా అనేది అస్పష్టంగా ఉంది. గతంలో చైనా మరియు ఉత్తర కొరియా వైపు మొగ్గు చూపుతున్నారని మరియు అమెరికా, జపాన్ నుండి దూరంగా ఉన్నారని విమర్శకులు ఆరోపించిన లీ, ఇటీవల దక్షిణ కొరియా తన విదేశాంగ విధానానికి పునాదిగా అమెరికాతో పొత్తును పదే పదే నొక్కి చెప్పారు. లీ కోసం ఎదురుచూస్తున్న అత్యంత కఠినమైన బాహ్య సవాళ్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యొక్క సుంకాల విధానం మరియు ఉత్తర కొరియా ముందుకు సాగిస్తున్న అణు కార్యక్రమం. కానీ అధ్యక్షుడు ఎవరు అయినా ఆ అంశాలపై దక్షిణ కొరియాకు అనుకూలంగా పెద్ద పురోగతి సాధించడానికి పెద్దగా చేయలేరని నిపుణులు గతంలో అన్నారు. తన పదవీ స్వీకార ప్రసంగంలో, లీ అమెరికాతో వాణిజ్య సమస్యలను నేరుగా ప్రస్తావించలేదు. నెమ్మదిస్తున్న దేశీయ ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేయడం తన ప్రధాన ప్రాధాన్యత అని మరియు మాంద్యం ముప్పులకు వ్యతిరేకంగా "ముఖ్యమైన పోరాటం" నిర్వహించడానికి తన ప్రభుత్వం వెంటనే అత్యవసర టాస్క్ ఫోర్స్‌ను ప్రారంభిస్తుందని లీ అన్నారు. ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి మరింత దూకుడుగా ప్రభుత్వ ఖర్చును కూడా ఆయన హామీ ఇచ్చారు. దక్షిణ కొరియా కేంద్ర బ్యాంకు తన కీలక వడ్డీ రేటును తగ్గించి, 2025 సంవత్సరానికి దాని వృద్ధి అంచనాను 0.8శాతానికి తగ్గించింది. జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ కిమ్ మ్యూంగ్‌సూతో టెలిఫోన్ కాల్‌లో, స్థానిక టీవీ ఫుటేజ్ ప్రకారం, ఉత్తర కొరియా కదలికలను నిశితంగా పర్యవేక్షించాలని మరియు దక్షిణ కొరియాయుఎస్ సైనిక కూటమి ఆధారంగా దృఢమైన సంసిద్ధతను కొనసాగించాలని లీ సైన్యాన్ని కోరారు. తరువాత లీ సియోల్‌లోని జాతీయ శ్మశానవాటికను సంద ర్శించి, అక్కడ ఖననం చేయబడిన కొరియా నాయకులు, దేశభక్తులు మరియు యుద్ధంలో మరణించిన వారికి నివాళులు అర్పించారు.

# పాకిస్థాన్‌కు ఎప్పుడూ ఎదురుదెబ్బలే

## తమ పరాభవాలు బయటపెట్టిన బిలావల్ భుట్టో



**ఇస్లామాబాద్, జూన్ 4:** అంతర్జాతీయ వేదికలపై తమ దేశానికి తగిలిన ఎదురుదెబ్బల గురించి స్వయంగా పాక్ నేత బిలావల్ భుట్టో వెల్లడించారు. కాశ్మీర్ అంశాన్ని ఐక్యరాజ్యసమితిలో లేవనెత్తేందుకు చేసిన ప్రయత్నాలకు ఫలితం దక్కలేదని వాపోయారు. ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన భారత అఖిలపక్షం తరహాలో పాక్ కూడా తన విదేశాంగ శాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఆధ్వర్యంలో ఓ ఎంపిల బృందాన్ని ఏర్పాటు చేసింది. వీరిని అమెరికా పంపగా, ఆ పర్యటనలో భాగంగా న్యూయార్క్‌లోని ఐరాస కేంద్ర కార్యాలయంలో భుట్టో మాట్లాడారు. 'కాశ్మీర్ అంశానికి సంబంధించినంత వరకు మనం ఎదుర్కొంటున్న అడ్డంకులు ఇప్పటికే ఉన్నాయి. దీంతోపాటు ఇతర వేదికలపై ఎదురుదెబ్బలు తగిలాయి' అని వ్యాఖ్యానించారు. 'రెండు అణ్వస్త్ర దేశాల మధ్య వివాదాల పరిష్కార వ్యవస్థను తీసుకురావడం అసాధ్యం. మా రెండు దేశాలకు చెందిన నిఘా సంస్థలు ఐఎస్ఐ, రా..కలిసి కూర్చొని, ఈ ఉగ్రవాద శక్తులపై పోరాటం కోసం కలిపి పనిచేస్తే, ఉగ్రవాద కార్యకలాపాలు తగ్గిపోతాయని నేను భావిస్తున్నాను' అని మాట్లాడారు. రెండు దేశాల మధ్య నిరంతర ఘర్షణ విద్రోహశక్తులను బలోపేతం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. నిత్యం ఉగ్రవాదాన్ని ఎగదోసే ఆ దేశం నీతులు చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. గతంలోనూ తన దేశం గురించి ఆయన వాస్తవాలు బయటపెట్టారు. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు సంబంధాలు నిజమేనంటూ ఇటీవల వెల్లడించారు. 'పాకిస్థాన్‌కు గతం ఉందనేది రహస్యం కాదని నేను భావిస్తున్నా. ఫలితంగా మనం బాధపడ్డాం. పాకిస్థాన్ నష్టపోయింది. ఆ పరిణామాల నుంచి పాఠాలు నేర్చుకున్నాం. ఈ సమస్య పరిష్కారానికి అంతర్గత సంస్కరణలు చేపట్టాం. పాకిస్థాన్ తీవ్రవాద చరిత్ర తిరస్కరించలేనిది. అయితే, అది ముగిసిన అధ్యాయం. అది మన చరిత్రలో ఒక దురదృష్ట భాగం' అని స్థానిక మీడియాతో భుట్టో వెల్లడించారు.



# జాతిపితిగా ముజిబుర్ రహ్మాన్ పేరు తొలగింపు..

## చట్టంలో మార్పు చేసిన యూనస్ ప్రభుత్వం

**ఢాకా, జూన్ 4:** బంగబంధు ముజిబుర్ రహ్మాన్, మాజీ ప్రధాని షేక్ హసీనా కుటుంబాన్ని చరిత్ర నుంచి కనుమరుగు చేసేలా బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం తన ప్రయత్నాలు కొనసాగిస్తోంది. దానిలో భాగంగా బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు ఉన్న 'ఫాదర్ ఆఫ్ నేషన్' బిరుదును తొలగించింది. అలాగే స్వాతంత్ర్య సమరయోధులు అనే పదానికి కొత్త అర్థాన్ని ఇచ్చింది. ఈ మేరకు నేషనల్ ఫ్రీడమ్ ఫైటర్స్ కౌన్సిల్‌యాక్ట్‌ను సవరించిందని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనికి సంబంధించి మంగళవారం రాత్రి న్యాయశాఖ ఆర్డినెన్స్ జారీ చేసిందని తెలిపాయి. 'యూనస్ ప్రభుత్వం జాతిపిత బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ పదాలు, చట్టంలో ఆయన పేరు ఉన్న భాగాలను తొలగించింది' అని ఓ మీడియా కథనం పేర్కొంది. ఇటీవల ముజిబుర్ చిత్రం ఉన్న కరెన్సీ నోట్ల స్థానంలో కొత్త డిజైన్‌తో కూడిన నోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. దాని స్థానంలో హిందూ, బౌద్ధ ఆలయాల ఫొటోలను కరెన్సీ నోట్లపై ముద్రిస్తోంది. జూన్ 1వ తేదీ నుంచి కొత్తనోట్ల జారీ మొదలైంది. 'కొత్త డిజైన్, సిరీస్‌ప్రకారం.. కరెన్సీ నోట్లపై మానవ చిత్రాలు ఉండవు. వీటికి బదులుగా ప్రకృతి, ప్రాచుర్యం పొందిన ప్రదేశాలు ఉంటాయి' అని బంగ్లాదేశ్ బ్యాంక్ అధికార ప్రతినిధి వెల్లడించారు. తూర్పు పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్‌గా పేరు మార్చుకున్న తర్వాత 1972లో కరెన్సీ నోట్లపై ఓ మ్యాప్‌ను ముద్రించారు. అనంతరం షేక్ హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్ చిత్రంతో కూడిన నోట్లను విడుదల చేశారు.

# అమెరికా అణుఒప్పంద ప్రతిపాదనలపై ఖొమైనీ ఆగ్రహం

**టెహ్రాన్, జూన్ 4:** ఇరాన్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఒమన్ రాజధాని మస్కట్‌లో జరిగిన పరోక్ష సమావేశంలో చర్చలు కొనసాగించాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నాయి. దాంతో ఈ విషయంలో తొలి అడుగు పడింది. అయితే అణుఒప్పందానికి సంబంధించి అమెరికా నుంచి వచ్చిన తొలి ప్రతిపాదనపై ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ విమర్శలు చేశారు. యూఎస్ ప్రతిపాదన తమ చర్యలకు పూర్తి వ్యతిరేకంగా ఉందని వ్యాఖ్యానించారు. దేశంలో 100 న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లు ఉన్నా దేశం సుసంపన్నం కాకుంటే అవి ఉపయోగపడవని, మళ్లీ నిధుల కోసం అమెరికా ముందు చేయి చాచాల్సి వస్తుందని అన్నారు. అయితే అమెరికాతో అణు ఒప్పందాన్ని పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు మాత్రం ఖమేనీ పేర్కొనలేదు. అణు ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ యూఎస్ ప్రతిపాదన గురించి మాత్రం ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. అయితే ఆక్సియోస్ అనే వార్తా వెబ్‌సైట్ వివరాల ప్రకారం ఇరాన్ తన చుట్టు పక్కల దేశాలతో కలిసి యురేనియం శుద్ధి కోసం ఒక కన్సార్టియంను ఏర్పాటు చేయాలని అమెరికా ప్రతిపాదించింది. కానీ దీనివల్ల టెహ్రాన్‌కు ఎంత నష్టం వాటిల్లుతుందనే విషయం తెలియాల్సి ఉంది. అయితే ఇరుదేశాల మధ్య ఒప్పందం విఫలమైతే ఇప్పటికే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఇరాన్ ఆర్థికవ్యవస్థ మరింత పతనమయ్యే అవకాశం ఉంది. మరో వైపు మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశంఉంది. ఇరాన్ అణ్వాయు ధా లను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు కొద్దికాలంగా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది.

# హమాస్ కొత్త అధినేతగా అల్‌హద్దాద్!



**జెరూసెలేం, జూన్ 4:** గాజాలో హమాస్ సైనిక విభాగం అధిపతి మహమ్మద్ సిన్వార్ ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో మరణించడంతో, ఆ సంస్థ తదుపరి నాయకుడిగా ఇజ్ అల్‌దిన్ అల్‌హద్దాద్ బాధ్యతలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. గాజాలో ప్రస్తుతం జీవించి ఉన్న అత్యంత సీనియర్ కమాండర్ అల్‌హద్దాదే కావడంతో, కార్యాచరణ నియంత్రణ ఆయన చేతుల్లోకి వెళ్తుందని జెరూసలేం పోస్ట్ నివేదించింది. ఖాన్ యూనస్‌లోని యూరోపియన్ ఆసుపత్రి ప్రాంగణంలో ఇజ్రాయెల్ ఐడీఎఫ్ జరిపిన దాడిలో మహమ్మద్ సిన్వార్ మరణించారు. 2024లో యహ్యా సిన్వార్, మహమ్మద్ దెయిఫ్‌ల హత్యల అనంతరం మహమ్మద్ సిన్వార్ హమాస్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఈ దాడిలో రఫా బ్రిగేడ్ కమాండర్ మహమ్మద్ షబానా, దక్షిణ ఖాన్‌యూనస్ బెటాలియన్ చీఫ్ మెహదీ క్వారా కూడా మరణించినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. కేవలం 30 సెకన్ల పాటు సాగిన ఈ దాడిలో 50కి పైగా ప్రెసిషన్‌గైడెడ్ ఆయుధాలను ఉపయోగించినట్లు తెలిసింది. ఆసుపత్రి భవనానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా, దాని కింద ఉన్న హమాస్ కమాండ్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగినట్లు సమాచారం. ఇజ్ అల్‌దిన్ అల్‌హద్దాద్ చాలాకాలంగా హమాస్ మిలిటరీ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్నారు. 2021 నుంచి గాజా నగరంలోని ఇజ్ అల్‌దిన్ అల్ ఖస్సామ్ బ్రిగేడ్స్‌కు నాయకత్వం వహిస్తున్నారు. నవంబర్ 2023 లో, ఆయనను హమాస్ ఉత్తర గాజా బ్రిగేడ్ అధిపతిగా నియమించారు. గాజాలోని హమాస్ ఐదుగురు అసలు బ్రిగేడ్ కమాండర్లలో ప్రస్తుతం జీవించి ఉన్నది అల్‌హద్దాద్ మాత్రమేనని జెరూసలేం పోస్ట్ పేర్కొంది. అత్యంత రహస్యంగా వ్యవహరించే అల్‌హద్దాద్, ఆరుసార్లు ఇజ్రాయెల్ హత్యాప్రయత్నాల నుంచి తప్పించుకున్నట్లు భావిస్తున్నారు. ఆయన తలపై ఇజ్రాయెల్ ప్రభుత్వం 6.22 కోట్ల రూపాయల రివార్డు ప్రకటించింది. అక్టోబర్ 7, 2023న ఇజ్రాయెల్‌పై జరిగిన దాడులకు కీలక ప్రణాళిక రచయితలలో అల్‌హద్దాద్ ఒకరని, ప్రస్తుతం ఇజ్రాయెల్ బందీలను నిర్బంధంలో ఉంచిన బృందాన్ని కూడా ఆయనే నియంత్రిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. హమాస్‌లోని అత్యధిక సీనియర్ నాయకులు మరణించిన నేపథ్యంలో, అల్‌హద్దాద్ ఇప్పుడు సైనిక వ్యూహర చనతో పాటు బందీలపై చర్చలను కూడా నిర్దేశించే అవకా శం ఉంది. ఈ పరిణామాలపై స్పందించిన ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్, తదుపరి వరుసలో నువ్వే ఉన్నావని అల్‌హద్దాద్‌ను నేరుగా హెచ్చరించారు. ఈ పరిణా మం గాజాలో ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది.

# అయోధ్యను సందర్శించిన ఎలాన్‌మస్క్ తండ్రి ఎరోల్‌మస్క్



**అయోధ్య, జూన్ 4:** ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తండ్రి ఎరోల్ మస్క్ భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరానికి వెళ్లారు. అక్కడ నూతనంగా నిర్మించిన అయోధ్య రామ మందిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. భారతదేశం ఓ అద్భుతమైన ప్రదేశం అని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలు ప్రేమ, దయ కలిగిన వ్యక్తులు అని అన్నారు. కాగా, దక్షిణాఫ్రికాకు చెందిన ఎరోల్ మస్క్ తన స్కూల్ ఫ్రెండ్ అయిన మాయే మస్క్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు పుట్టారు. ఆ తర్వాత కొన్నేళ్లకే వీరు విడాకులు తీసుకున్నారు. మాయే మస్క్ తన ముగ్గురు పిల్లల్ని ఒంటరిగానే పెంచింది. సింగిల్ మదర్‌గా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంది. ఇక ఎలాన్ మస్క్‌కు తన తండ్రి ఎరోల్ మస్క్‌తో విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. తండ్రంటే మస్క్‌కు అస్సలు ఇష్టం ఉండదు. 'మా నాన్న దుర్మార్గానికి ప్రతిరూపం. ఒక మనిషి ఎంత దారుణానికి ఒడిగట్టగలడో, అంతా తను చేయగలడు' అని ఓ సందర్భంలో స్వయంగా మస్క్ భారంగా వెల్లడించాడు.

## భారత్ దౌత్య బృందాల సమావేశాన్ని పాకిస్థాన్ అడ్డుకునే ప్రయత్నం..

# పట్టించుకోని మలేసియా ప్రభుత్వం!

**న్యూఢిల్లీ, జూన్ 4:** ఆపరేషన్ సిందూర్‌పై వివిధ దేశాలకు వివరించడానికి పార్లమెంటు సభ్యులతో కూడిన ప్రతినిధి బృందాలు ఆయా దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. జనతా దళ్‌కు చెందిన పార్లమెంట్ సభ్యుడు సంజయ్ ఝా నేతృత్వంలోని అఖిలపక్ష దౌత్య ప్రతినిధి బృందం మలేసియాలో నిర్వహించాలనుకున్న కార్యక్రమాలన్నింటిని రద్దు చేయాలంటూ పాక్ ఎంబసీ మలే సియా ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమయంలో మతం అంశాన్ని ముందుపెట్టింది. 'మనవి ముస్లిందేశాలు భారత ప్రతినిధుల మాటలు వినకండి.

ఆ దేశ బృందం కార్యక్రమాలను రద్దు చేయండి' అని అభ్యర్థించింది. దీంతోపాటు కశ్మీర్ అంశం ఐక్యరాజ్యసమితి పరిశీలనలో ఉం దని కొన్ని దేశాలను భారత్‌కు దూరం చేసే ప్రయత్నాలు చేసింది. కానీ మలేసియా మాత్రం ఇవేవీ పట్టించుకోలేదు.

# గాజువాకలో 'వెన్నుపోటు దినం'




(7వ పేజీ నుంచి తరువాయి)

ఇంచార్జ్ యువనాయకుడు తిప్పలదేవన్ రెడ్డి కూటమిపాలనపై విమర్శనబాణాలు సంధించారు. బుధవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గాజువాక నియోజక వర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గంలో వెన్నుపోటు దినం కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు. పాత గాజువాక జంక్షన్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య,తిప్పల నాగిరెడ్డి, వైకాపాముఖ్యనేతలు కార్యకర్తలతో పాటు దేవన్ రెడ్డి ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో తోట శ్రీవల్లికి కూటమి పాలన పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంపై తొలి ఏడాదిలోనే ప్రజా వ్యతిరేకత వచ్చిందని, ఇవాళ అది స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఎన్నికల్లో ముఖ్య మంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏడాది గడిచినా అమలు కాలేదని,ఏడాది కాలంలోనే ప్రజా వ్యతిరేకత వచ్చిందని అన్నారు. వైఎస్సార్సీపీ కష్టాల నుంచే పుట్టిందని, వైకాపా హయాంలో 15 ఏళ్లలో జరగాల్సిన అభివృద్ధి మూడేళ్లలోనే జరిగిందని అన్నారు. అధికారంలోకి రాగానే వైకాపా తొలి ఏడాదిలోనే 99 శాతం హామీలు అమలు చేశామని అన్నారు. కోవిడ్ రెండేళ్లలోనూ సంక్షేమ పథకాలు అమలు జరిగిందని,మిగిలిన మూడేళ్లలోనే 10, 15 ఏళ్ల అభివృద్ధి జరిగిందని అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయం రంగాలకు ప్రాధాన్యం దక్కిందని,కానీ చంద్రబాబు పాలనలో వ్యవస్థలు అన్నీ సర్వనాశనం అయ్యాయన్నారు. తొలి ఏడాదిలోనే రికార్డ్ స్థాయిలో(రూ.లక్షా 50వేల కోట్లకు పైగా) చంద్రబాబు అప్పులు చేశారు. ఆ అప్పు ఏం చేశారో తెలియదు. ఏడాదిలోనే రైతులను సంక్షోభంలోకి నెట్టేశారు. పంటలకు కనీస మద్దతు ధరలు లేవు. ఇప్పటికే 4 లక్షల పెన్షన్లు కట్ చేశారు. వైఎస్ జగన్ తెచ్చిన సంక్షేమ పథకాలను సైతం ఎత్తేశారు.



చంద్రబాబు తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య లు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే విశాఖ స్టీల్ ప్లాంట్ కష్టాలలో ఉన్న పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దీని వలన వేల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. అమలు కానీ హామీలతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని,ప్రజలను మోసం చేసారని, రానున్న రోజులలో వైకాపా దే విజయం అని దానికోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేత ఉరుకుటి అప్పారావు , కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

## నక్కపల్లిలో జనసేన ర్యాలీ..!

(7వ పేజీ నుంచి తరువాయి)

చైర్మన్ తోట నగేష్ అన్నారు. వైసీపీ అంటే వైన్, మైను, ఉద్యోగం చేసే వారిని కంపెనీ లు రాకుండా యువత కు ఉపాధి అవకాశం లు లేకుండా చేసారని శివదత్ విమర్శించారు. రాక్షసి పాలన పోయి సంవత్సరము గడిచిన సందర్భంగా ప్రజల మధ్యన సంతోషంగా పండగ జరుపుకుంటున్నమని అన్నారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు , సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, పిక్కి స్వామి, రాజు బంగారి, దమ్ము రాజు, ఏరిపల్లి కొండబాబు, చిన్న, మేరుగు మహేష్, కంబాల రాజు, పీక్కి గోవిందు, రమణ, బొంది మహేష్, కారే పైడిచిట్టి, అర్జిల్లి శ్రీను, బత్తిన గోవిందరావు, సుంకర సాయి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యం



**అనకాపల్లి, జూన్ 4, ప్రభాత వార్త :**

జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు బి ఈశ్వరరావు పేర్కొన్నారు. అనకాపల్లి రోటరీ క్లబ్ లో నిర్వహించిన అనకాపల్లి ప్రెస్ క్లబ్ (ఎఫ్) సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు ఫెడరేషన్ నిత్యం అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ నిరంతర పోరాటాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా అర్హులైన జర్నలిస్టులందరికీ సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. అలాగే అక్రిటేషన్ల విషయంలో చోటు చేసుకున్న పరిణామాలపై ప్రభుత్వానికి పలు సందర్భాలలో నివేదికలు అందజేసి అర్హులైన వారికి అక్రిడేషన్లు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 చట్టాలలో రెండు చట్టాలు జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించినవి కాగా వీటి విషయంలో కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా ఈనెల 9న రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ లో కొనసాగుతున్న జర్నలిస్టులంతా ఐక్యంగా పోరాటాలు చేయనున్నట్లు చెప్పారు. జర్నలిస్టులు ఈ నిరసన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినా ఇళ్ల స్థలాలను సాధించుకునేందుకు సీనియర్ జర్నలిస్ట్ బి కొండలరావు నేతృత్వంలో హౌసింగ్ కమిటీని ఏర్పాటు చేశారు .అలాగే ఇటీవల జిల్లా కార్యవర్గానికి ఎన్నికైన ఫెడరేషన్ సభ్యులను ఘనంగా సత్కరించారు. తొలుత సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి ఈశ్వరరావును అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాను కప్పి మెమొంటోను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేష్, కార్యదర్శి ఖాదర్, ఏపీ బీజే జిల్లా అధ్యక్షుడు ఎస్ కే చాంద్ భాషా, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సిహెచ్ శశికుమార్, కార్యదర్శి పొలిమేర నాగ శ్రీనివాసరావు, ఉప కార్యదర్శి పెంటకోట సురేష్, కోశాధికారి మొల్లేటి గంగాధర్, ఫెడరేషన్ జిల్లా నాయకులు బి కొండలరావం౦౦ు, అజయ్, శేఖర్, కోరుబిల్లి గణేష్, నాగు తదితరులు పాల్గొన్నారు.

### కౌలు రైతులకు తక్షణమే

## కౌలు కార్డులు మంజూరు చేయాలి

**అనకాపల్లి, జూన్ 4, ప్రభాత వార్త :**



కౌలు రైతులకు తక్షణమే కౌలు కార్డులు మంజూరు చేసి ఆదుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ బ్రహ్మాజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు కౌలు రైతులతో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించి డిటి శేషు కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ మండలంలో నూటికి 70 శాతం కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారన్నారు గత ప్రభుత్వం సిసిఆర్సి కౌలు కార్డులు ఇవ్వాలని, భూమి రికార్డులు ఇవ్వాలని, అంగీకార పత్రం పై సంతకం చేయాలని, ఆధార్ కార్డులు సమర్పించాలని నిబంధనలు పెట్టిన కారణంగా కౌలు రైతులకు కార్డులు 80 శాతం మందికి రాకుండా పోయాయని వాపోయారు. దాని కారణంగా కౌలు రైతులు ప్రైవేటు గా వడ్డీలకు అప్పులు తీసుకొని ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ప్రైవేట్ షాపులలో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఖర్చులు పెరిగిపోవడంతో వ్యవసాయం చేయలేక, అప్పులు తీర్చలేక, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త కార్డులు ఇస్తామని, రైతు పెట్టుబడి సాయం అందచేస్తామని హామీలు గుప్పించారు తప్ప అవి ఇంతవరకు అమలు చేయలేదనిఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు చట్టం తీసుకువచ్చి కౌలు రైతులకు పంట సాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతులు వేగి శివ, సూరప్పారావు పొలమరశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 6, 7 తేదీలలో పదివేల మందికి అన్నసమారాధన

**అనకాపల్లి, జూన్ 4, ప్రభాత వార్త :**



శ్రీ చిన రామా దేవాలయం సూరిశెట్టి వారి తాడిపెద్దు అచ్చు ఈనెల జూన్ 6.7తారీకులలో జరుగు తాడు పెద్దు అచ్చు కార్యక్రమం లో భాగంగా పదివేల మందికి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ విల్లూరి పైడారావు తెలిపారు. బుధవారం ఉదయం విల్లురిఅక్కయ్య గారి వీధి సింహాద్రి అప్పన్న చావడిలో ఉదయం8:49 నిమిషాలకురాట వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిన రామాదేవాలయం నిర్మాణ కమిటీ చైర్మన్ విల్లూరి పైడారావు వాణి దంపతులు రాటముహూర్తం చేయడం జరిగినది. 6. 7 తారీఖులలో సుమారు జిల్లాలో 30 తాడు పెద్దులు తో ఊరేగింపు, లీడర్ అధినేత వివి రమణమూర్తి ఆధ్వర్యంలో 10,000 మందికిఅన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమమునకు అందరూ సహకరించి దిగ్విజయం చేయాలని నిర్వాహకులు పిల్లా లక్ష్మణరావు, సూరిశెట్టి వారి తాడు పెద్దునిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో చిన రామా దేవాలయం ధర్మకర్త విల్లూరి మహాలక్ష్మి నాయుడు, ఎల్లయ్య శంకరరావు కర్రిరాజు అరవిందు గోపాలు శివ శేఖర్ మహేష్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా" కు 17 ఏళ్లు పూర్తి

**అనకాపల్లి, జూన్ 4, ప్రభాత వార్త :**



"అమజీవి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా"గా మార్చి 17 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం – శ్రీ పొట్టి శ్రీరాములు జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి అభిషేకం, పూలమాలలతో అలంకరణ కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవీ వనిత క్లబ్ రీజనల్ సెక్రటరీ పీ.వీ.ఎం. నాగజ్యోతి బిల్లపాటి కృష్ణ కుమార్ (కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు) హాజరై, శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ "తెలుగు భాషా ప్రజల హక్కుల కోసం తన ప్రాణాన్ని అర్పించిన అమర వీరుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారి త్యాగాన్ని స్మరించుకునే విధంగా, 2008లో భారత ప్రభుత్వం నెల్లూరు జిల్లా పేరును 'పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా'గా అధికారికంగా ప్రకటించింది. ఇది తెలుగు జాతి గౌరవానికి నిలువెత్తు చిహ్నంగా నిలిచిందని అన్నారు. ఆయన త్యాగం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిందని, ఈ పేరును తరతరాలవారికి గుర్తుండిపోయేలా మనం చరిత్రను నిలుపుకోవాలి," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు భవన్ నిర్మాణ నిర్వాహకులు పీఎంఎల్ నరసింహం, గంగుపాం నాగేశ్వరరావు (బిజెపి సీనియర్ నాయకులు) పాల్గొన్నారు.

### ఇది రాష్ట్ర రాజకీయాల్లో

## చరిత్ర సృష్టించిన రోజు

### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయికృష్ణ

**అనకాపల్లి, జూన్ 4, ప్రభాత వార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు ఇదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ అన్నారు. నేటికి ప్రజాప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మునగపాక లో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సాయికృష్ణ మాట్లాడుతూ ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని , అధికారం పేరుతో ఊరేగిన ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు అని అన్నారు. సైకో పాలనకు అంతం పలికి.....ప్రతి పౌరుడూ స్వేచ్ఛ, ప్రశాంతత పొందిన రోజు గా ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు గా చెప్పారు. ఏడాది కూటమి పరిపాలన లో సంక్షేమం, లోను అభివృద్ధి లోను దూసుకుపోతుందని అన్నారు. ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నామని, ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి సంక్షేమాన్ని అందిస్తూ... అభివృద్ధి పట్టాలెక్కించామని అన్నారు. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు శిరసు వంచి నమస్కారాలు తెలియజేస్తున్నామని, వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మాట ఇస్తున్నామని చెప్పారు. విధ్వంస పాలకులపై రాజీలేని పోరాటంతో కూటమి విజయానికి నాంది పలికిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు, ధన్యవాదాలని అన్నారు. ఈ సందర్భంగా మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏడాది కూటమి పరిపాలన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్, కడియం అనురాధ, ఆడారి జానకి, యూనిట్ ఇన్చార్జులు విల్లూరి నర్సింగరావు, మహేష్, పరదేశి రావు, మునగపాక గ్రామ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, కాండ్రేగుల శంకర్, దాడి శ్రీను, మండలంలో గల అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..

## మేనిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధమా?

### వైసీపీకి గంటా సవాల్

(7వ పేజీ నుంచి తరువాయి)

ఉందన్నారు. 2019 మేనిఫెస్టోలో చెప్పిన మద్య నిషేధం, ప్రతి ఏటా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ వంటి అనేక హామీలు అమలు చేయకుండా అయిదేళ్లు గడిపేశారని, 2024 లో 11 సీట్లకు పరిమితం చేస్తూ ఇచ్చిన ఫలితంతో జగన్ మైండ్ బ్లాంక్ అయ్యి ప్రజల తీర్పు సైతం అపహాస్యం చేసేలా దిగజారి మాట్లాడుతున్నారని అన్నారు. బ్లాంక్ అయిన మైండ్ ను సెట్ చేసుకుని జనం మధ్యలోకి వచ్చేలా చేయాలని దేవుడిని కోరుకుంటున్నానని చెప్పారు. బాధ్యత గల రాజకీయ పార్టీగా ప్రజాతీర్పును విశ్లేషించుకుని పొరపాట్లు సరిదిద్దుకోవాలని సలహా ఇచ్చారు. తల్లి, చెల్లి పట్ల వ్యవహరిస్తున్న తీరుతోనే జగన్ జపించే నైతిక విలువల విలువెంతో ప్రజలకు తెలిసిందన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా కుమారుడి వైఖరితో విసిగిపోయారని, అధికారంలోకి వచ్చాక తండ్రి సమకాలికుడైన చంద్రబాబును జగన్ అవమానించిన తీరును సామాన్య ప్రజానీకం మరచి పోలేదని తెలియజేశారు. చంద్రబాబు సీఎంగా ఉండడం ఆంధ్రుల అదృష్టమని ఢిల్లీలో రాజశేఖర్ రెడ్డి షాపింగ్ కు వెళ్లినప్పుడు చెప్పారని, దేశంలో చంద్రబాబుకున్న గౌరవ, ప్రతిష్టలకు ఇదో ఉదాహరణని వివరించారు. అధికారంలో ఉండగా స్టీల్ ప్లాంట్ సమస్యపై పిల్లి మొగ్గలు వేసి.. ప్రైవేటీకరణ ప్రతిపాదనకు పరోక్షంగా సహకరించారని ఆరోపించారు.

**అభివృద్ధి చేస్తున్నందుకా వెన్నుపోటు దినం?**

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ఊపందుకుందని గంటా చెప్పారు. వైసీపీ హయంలో ఏపీ గుంతలకు కేరాఫ్ అడ్రస్ గా ఉండేదని, కూటమి హయంలో 50 వేల గుంతలు పూడ్చామని, వేల కిలోమీటర్ల పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, మున్సిపల్ రోడ్లు వేశామని తెలిపారు. "వైసీపీ స్మశానంగా మార్చిన అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చి దిద్దుతున్నందుకా? ఆంధ్రుల జీవనాడి పోలవరాన్ని పట్టాలెక్కించినందుకా? రైల్వే జోన్ సాధించి పనులు ప్రారంభించినందుకా? మెట్రో రైల్ కు రూ.17,232 కోట్లతో డీపీఆర్ తయారు చేసి ముందుకు వెళ్తున్నందుకా? విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.14,400 కోట్ల ప్యాకేజీ తీసుకువచ్చినందుకా? దేనికి వెన్నుపోటు దినం పిలుపిచ్చారని" ఆయన వైసీపీ నాయకులను నిలదీశారు. అధికారం చేపట్టిన రోజునే 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్.. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ.. ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు.. రూ.3 వేల పెన్షన్ రూ.4 వేలకు పెంపు.. దస్త్రాలపై ముఖ్యమంత్రి సంతకాలు చేశారని గుర్తు చేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ మొదలైందని, మహిళలకు ఉచిత బస్సును ఆగస్టు 15. నుంచి ప్రారంభిస్తామన్నారు. ఈనెల 12 నుంచి తల్లికి వందనం.. రైతులకు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. చరిత్రలో లేని విధంగా కూటమి పార్టీలు 55.30 శాతం ఓట్లతో 94 శాతం సీట్లు సాధించాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మళ్లీ గెలిస్తే రాష్ట్రానికి.. ప్రజలకు.. నష్టమనే భయంతో గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు 95 వేలు.. భీమిలిలో తనకు 93 వేలు.. మంగళగిరిలో 91 వేల భారీ మెజారిటీలు ఇచ్చారని తెలిపారు. 6 శాతం సీట్లు తెచ్చుకున్న వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదని, హోదా ఇవ్వలేదని ఏడాదిగా జగన్ అసెంబ్లీకి రాలేదన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి గంగా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, జనసేన నాయకుడు శఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో

## ఏడాది సుపరిపాలన పండుగ

(7వ పేజీ నుంచి తరువాయి)

ముగ్గులపోటీలు, బాణాసంచా తో హోరెత్తిన ఏడాది సుపరిపాలన కార్యకమం. బాణాసంచా కాల్చి భారీగా సంబరాలలో పాల్గొన్న కూటమి శ్రేణులు. అలాగే ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ప్రతిచోట కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు దక్షిణ నియోజకవర్గంలో సుపరిపాలన మొదలై ఏడాది పండుగ – పీడ విరగడై ఏడాది కార్యక్రమం కనుల పండుగా జగదాంబ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. పీడ విరగడయి ఏడాది పూర్తయిన నేపథ్యంలో జగదాంబ జంక్షన్ లో కూటమి నాయకులతో కలిసి దీపాలు వెలిగించి, బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. జగదాంబ జంక్షన్ నుంచి ఎల్లమ్మ తోట అమ్మవారి దేవాలయం వరకు ముగ్గులు పోటీలు లో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా నియోజవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. నియోజవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, నీటి సదుపాయంతో పాటు ప్రజలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రజల వద్ద పాలన జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచి ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. దక్షిణ నియోజకవర్గం ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కాకుండా రానున్న రోజుల్లో ప్రజలకు కావలసిన సామాజిక భవనాలు తో పాటు వారికి హామీ ఇచ్చిన అనే కార్యక్రమాలు నిర్వహించి తీరుతానని ఘంటాపదంగా తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమంతో యువత సంబరాల్లో పాల్గొన్నారు. కోలాటం, తప్పుడు గుళ్ళు, నృత్య ప్రదర్శన నిర్వహించారు . చివరగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు, సాంస్కృతిక కార్యక్రమములో పాల్గొన్న వారికి బహుమతులు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దలు, కూటమి కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నియోజవర్గంలో వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు

### అదనపు తరగతి గదులు.. స్టేడియం..

(7వ పేజీ నుంచి తరువాయి)

విజయకుమార్ స్థల పరిశీలన చేశారు. అనంతరం కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పట్టణం అభివృద్ధి చెంది విద్యార్థులకు సరైన విద్యా బోధన, క్రీడాకారులకు సరైన వసతులు ఏర్పాటు చేస్తే ఇంకా మెరుగైన ఫలితాలు రాబట్టు వచ్చినని తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయిలో మ్యాప్ ను తయారుచేయాలని దీనికి సంబంధించిన అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర్, ఎమ్మార్వో వరహాలు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్ రెడ్డి, మున్సిపల్ డి ఈ, మున్సిపల్ ఏఈ నానాజీ, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, జనసేన నాయకులు ఉటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



వివరాలు 6లో..

**ఇది రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన రోజు**
**టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయికృష్ణ**



**పల్లా చేతుల మీదుగా పార్టీ సభ్యత్వం తీసుకున్న ఆదపురెడ్డి**

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాత వార్త :
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా, సీనియర్ తెలుగుదేశం పార్టీ, బీసీ నాయకుడు ఆదపు రెడ్డి గోవిందరావు తెలుగుదేశం పార్టీ మెంబర్షిప్ కార్డు ఆయన చేతుల మీదుగా తీస్నున్న దృశ్యం.

## గాజువాకలో 'వెన్నుపోటు దినం'



- పోటెత్తిన ప్రజానీకం.!
- ఏడాది పాలనంతా విధ్వంసమే
- చీకటి పాలన... అరాచకాలు... అన్యాయాలు... అప్పులు
- రెడ్ బుక్ రాజ్యాంగానికి,కూటమి పాలనకు ప్రజలే బుద్ధి చెబుతారు
- గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి

గాజువాక,జూన్ 04,ప్రభాతవార్త:
ఏడాది చీకటి పాలన... అరాచకాలు... అన్యాయాలు... అప్పులే కూటమి ప్రభుత్వం ప్రజలకు మిగిల్చిందని, రెడ్ బుక్ రాజ్యాంగానికి, కూటమి పాలనకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని గాజువాక వైకాపా

మిగిలింది 6లో..

## మేనిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధమా?
### వైసీపీకి గంటా సవాల్



విశాఖపట్నం, జూన్ 4, ప్రభాత వార్త :
మేనిఫెస్టో హామీల అమలుపై జర్నలిస్టుల సమక్షంలో చర్చకు సిద్ధమా అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వైసీపీకి సవాల్ విసిరారు. ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని.. హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచించిన జగన్మోహన్ రెడ్డి తప్పుపట్టడం విడ్డూరంగా

మిగిలింది 6లో..

## ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏడాది సుపరిపాలన పండుగ



విశాఖపట్నం, జూన్ 4, ప్రభాత వార్త :
దక్షిణ నియోజకవర్గం లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుపరిపాలన కు ఏడాది పండగ కార్యక్రమం జరిగింది. బాణాసంచా కాల్చి దీపావళి పండుగలా, ముగ్గులు పోటీలు తో సంక్రాంతి వేడుకలా నిర్వహించారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సౌత్ లో 2400మంది ఆటో సోదరులకు ఏక వస్త్ర దుస్తులు పంపిణీ చేశారు. కోలాటం, తప్పుడుగుళ్ళు, కూచిపూడి నృత్య ప్రదర్శన,

మిగిలింది 6లో..

## నక్కపల్లిలో జనసేన ర్యాలీ..!







(నక్కపల్లి, ప్రభాతవార్త )
జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన దిగ్విజంగా పూర్తి చేసిన సందర్భంగా నక్కపల్లి లో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు నాయకత్వంలో బుధవారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. గత ప్రభుత్వానికి 2024 ఎన్నికల్లో అడ్రస్ లేకుండా చేసిన ఘనత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన కూటమి పార్టీల పొత్తు తో విజయం సాధించి ప్రజలకు మేలు కరమైన పరిపాలన అందించే దిశగా పని చేసిందంటూ అంటూ ఈ ర్యాలీలో అడుగడుగున నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున కూటమికి అఖండ విజయం అందించిన ఆంధ్ర రాష్ట్ర ప్రజల కు అభినందనలు తెలియజేస్తూ, ప్రజా వ్యతిరేకైనా జగన్ ప్రభుత్వానికి గుడ్ బై చెప్పారంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మండలంలో జనసేన పార్టీ కార్యాలయం వద్ద బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో "పీడ విరగడై ఏడాది" కార్యక్రమం లో భాగంగా దీపాలు వెలిగిస్తూ నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరము పూర్తి అయిన సందర్భంగా ప్రజల సంతోషంగా ఉన్నారంటే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ఈ రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందుతుందో చూస్తున్నారని పార్టీ ముఖ్య నాయకులు, మాజీ గ్రంథాలయ

మిగిలింది 6లో..

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అదనపు తరగతి గదులు.. స్టేడియం..

**పూర్తిస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలకి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మ్యాప్ పరిశీలన...**

ఎలమంచిలి ,జూన్ 04, ప్రభాతవార్త:
పట్టణంలో గల గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదులు కోసం, స్టేడియం అభివృద్ధి చేయడం కోసం, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయడం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ బుధవారం డిగ్రీ కళాశాలలో మ్యాపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రాష్ట్రంలోనే మంచి గుర్తింపు ఉందని దీనివలన ఇక్కడ విద్యను అభ్యసించడానికి విద్యార్థులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారని, గత సంవత్సరం డిగ్రీ కళాశాల అటానమస్ గుర్తింపు కూడా పొంది ఉండడంతో డిగ్రీ కళాశాలలోని పీజీ తో పాటు విద్య ను అందిస్తున్నందున విద్యార్థులకు తరగతి గదులు సరిపోకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి స్థానిక ఎమ్మెల్యే తీసుకువెళ్లి లారస్ సంస్థతో ఎం ఓ యు ద్వారా సుమారు 18 తరగతి గదులు నిర్మించడానికి అనుమతి లభించడంతో కలెక్టర్ విజయ కృష్ణన్ ఎమ్మెల్యే సుందరపు

మిగిలింది 6లో..





## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ

విశాఖపట్నం, జూన్ 4, ప్రభాత వార్త :
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి చంద్రబాబు చేసిన మోసాలు,అరాచకాలు, అన్యా యాలపై వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు దక్షిణ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విశాఖపట్నం జిల్లా పరిషత్తు జంక్షన్ నుండి జిల్లా కలెక్టర్ల కార్యాలయం కు బుధవారం వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ ఆనాడు ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి దొడ్డిదారిలో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు ఈరోజు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆయన







ఆరోపించారు. అధికారం చేపట్టిన నాటి నుండి వైసీపీ నాయకులను, కార్యకర్తలను టార్గెట్ చేస్తూ అనేక రకాలుగా కేసులు బనాయించి అరాచక పాలన సాగిస్తూ సంవత్సరం గడిపేసారని, ప్రజల సంక్షేమం కోసం ఏనాడు పట్టించుకోవడం లేదని అన్నారు . వచ్చే ఎన్నికల్లో వీటి అన్నిటికీ తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు,శాసనమండలి సభ్యురాలు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, మాజీఎమ్మెల్యేలు, సమన్వయకర్తల, కార్పొరేటర్లు, మాజీకార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,సభ్యులు, రాష్ట్ర,పార్లమెంట్,సిటీ నాయకులు,మహిళా విభాగం నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం కాదు - ప్రజా తీర్పు దినం
### తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ

నర్సీపట్నం, జూన్ 4, ప్రభాత వార్త:



జూన్ 4వ తేదీని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ "వెన్నుపోటు దినంగా" పాటించడాన్ని తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజల తీర్పు దినంగా గుర్తించాల్సిన రోజు అని పేర్కొన్నారు. జగన్ పాలన పూర్తిగా విధ్వంసకరమైందని, అందుకే ప్రజలు ఈసారి తగిన బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. జగన్ ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చి ప్రజావేదిక కూల్చడం ద్వారా తన విధ్వంస పాలనకు నాంది పలికారని అన్నారు. పోలవరం ప్రాజెక్టును నాశనం చేయడం, అమరావతిని మూడు రాజధానుల పేరుతో నిర్వీర్యం చేయడం, గంజాయి వ్యాపారాలకు మద్దతు ఇవ్వడం, రౌడీషీటర్ల పాలనకు ఊతమివ్వడం వంటి చర్యలు ప్రజలకు మిగిలిన అనుభవమని విమర్శించారు. మీది వెన్నుపోటు, ప్రజలపై విపరీతమైన నిషఠ్టర పాలన అని అన్నారు.ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు రూ.4500 కోట్లు, పూడికతీతకు రూ.1200 కోట్లు, పెన్షన్లకు రూ.34,000 కోట్లు, రైతుల బకాయిలకు రూ.1674 కోట్లు విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్రం నిలిపిన 73 పథకాలను తిరిగి ప్రారంభించడం, విశాఖ రైల్వే జోన్ పనులను వేగవంతం చేయడం, అనకాపల్లిలో రూ.1.45 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, నర్సీపట్నం అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవతో రూ.90 కోట్ల నిధులు మంజూరు వంటి అంశాలను చెప్పారు. గవిరెడ్డి వెంకటరమణ (పట్టణ టీడీపీ కార్యదర్శి) మాట్లాడుతూ ఇది వెన్నుపోటు దినం కాదని, ఐదు కోట్ల మంది ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిన రోజు అని అన్నారు. ప్రజలు జగన్ పాలనను తిరస్కరించి చంద్రబాబును మరోసారి ఎన్నుకున్నారని, అభివృద్ధి, విజన్ ఉన్న పాలన కోసం ఈ తీర్పు వచ్చిందన్నారు.ధనమిరెడ్డి మధు (కౌన్సిలర్) మాట్లాడుతూ, శ్రీకన్య టిట్కో ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేయడమే అసలైన వెన్నుపోటు అని ధ్వజమెత్తారు. ఉచిత ఇళ్లు ఇస్తామని చెప్పి ఇల్లు ఇవ్వకపోవడం మోసం అని పేర్కొన్నారు. చంద్రబాబు పాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఉందని అన్నారు. జూన్ 12న ప్రారంభమయ్యే 'తల్లికి వందనం' కార్యక్రమం ద్వారా కుటుంబ ప్రతి పిల్లవాడికి 15వేల రూపాయలు ఇవ్వటం జరుగుతుందని అన్నారు . కోరుప్రోలు శ్రీను మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల భూములపై కన్నేశిందని ఆరోపించారు. ఇప్పుడా చట్టాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేసి రైతులను రక్షించిందన్నారు. అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, మద్యం నియంత్రణ, మెగా డీఎస్సీ లాంటి నిర్ణయాలు యువత, పేదలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.

Main tab page 5_23_Main tab page 5_23.qxd 6/4/2025 11:50 PM Page 1



# నక్కపల్లిలో జనసేన ర్యాలీ







**నక్కపల్లి, ప్రభాతవార్త**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసిన సందర్భంగా నక్కపల్లి లో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు నాయకత్వంలో బుధవారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. గత ప్రభుత్వానికి 2024 ఎన్నికల్లో అడ్రస్ లేకుండా చేసిన ఘనత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన కూటమి పార్టీల పొత్తుతో విజయం సాధించి ప్రజలకు మేలు కరమైన పరిపాలన అందించే దిశగా పని చేసిందంటూ అంటూ ఈ ర్యాలీలో అడుగడుగున నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. సరిగ్గా సంవత్సరం క్రితం ఇదే రోజున కూటమికి అఖండ విజయం అందించిన ఆంధ్ర రాష్ట్ర ప్రజల కు అభినందనలు తెలియజేస్తూ, ప్రజా వ్యతిరేకైనా జగన్ ప్రభుత్వానికి గుడ్ బై చెప్పారంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మండలంలో జనసేన పార్టీ కార్యాలయం వద్ద బోడపాటి శివదత్ ఆధ్వర్యంలో "పీడ విరగడై ఏడాది" కార్యక్రమం లో భాగంగా దీపాలు వెలిగిస్తూ నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరము పూర్తి అయిన సందర్భంగా ప్రజల సంతోషంగా ఉన్నారంటే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ఈ రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందుతుందో చూస్తున్నారని పార్టీ ముఖ్య నాయకులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ తోట నగేష్ అన్నారు. వైసీపీ అంటే వైన్, మైను, ఉద్యోగం చేసే వారిని కంపెనీ లు రాకుండా యువత కు ఉపాధి అవకాశం లు లేకుండా చేసారని శివదత్ విమర్శించారు. రాక్షసి పాలన పోయి సంవత్సరము గడిచిన సందర్భంగా ప్రజల మధ్యన సంతోషంగా పండగ జరుపుకుంటున్నమని అన్నారు. ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు , సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, పిక్కి స్వామి, రాజు బంగారి, దమ్ము రాజు, ఏరిపల్లి కొండబాబు, చిన్న, మేరుగు మహేష్, కంబాల రాజు, పీక్కి గోవిందు, రమణ, బొంది మహేష్, కారే పైడిచిట్టి, అర్జీల్లి శ్రీను, బత్తిన గోవిందరావు, సుంకర సాయి తదితరులు పాల్గొన్నారు.

# గార్మెంట్స్ ఇండస్ట్రీస్ హబ్‌గా అనకాపల్లి

**- రాష్ట్ర సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్**

**అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త**



త్వరలో గార్మెంట్స్ ఇండస్ట్రీస్ హబ్‌గా అనకాపల్లి జిల్లా మారనుందని, అందుకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకర్ పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో టెలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్క్, ఇంగ్లీష్, పని ప్రదేశ ప్రవర్తనలపై శిక్షణ పొందిన లబ్ధిదారు లకు బుధవారం రాష్ట్ర సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణలు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తమ్మిరెడ్డి శివశంకర్ మాట్లాడుతూ విద్యతో పాటు ఏదో ఒక వృత్తి నైపుణ్యతపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానం వల్ల 2025 2026లో మహిళా పారిశ్రామికవేత్తల సంఖ్య పెరగనుందన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటు, వ్యాపార ప్రణాళికలు, డిజిటల్ మార్కెటింగ్‌లపై సహకార సంఘాలు, రిటైర్డ్ సైనికులు, మహిళా సంఘాలతో కలిసి ఎంఎస్ఎంఇ ప్రత్యేక శిక్షణ ఇస్తుందన్నారు. ఆన్‌లైన్ మార్కెటింగ్ ప్లాట్‌ఫారాల సదుపాయాలు కల్పించనుందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఇ పార్కును అభివృద్ధి చేయాలని ఈ ఏడాది 20 లక్షల ఉద్యోగాల సృష్టిని ఎన్డీఏ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఎంఎస్ఎంఇ పార్కుల్లో పర్యావరణ అనుకూల సాంకేతికతను ప్రోత్సహిస్తోందన్నారు. ఎంఎస్ఎంఇ ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను కూడా పెంచుతోందన్నారు. ప్రతి ఒక్కరూ సాంకేతిక అభివృద్ధి సాధించాలన్నారు. గౌరీ గ్రంధాలయం 83 ఏళ్లచరిత్రలో అనేక మందిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులుగా తీర్చిదిద్దడం అభినంద నీయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు.

నిరుపేదలకు ఉచితంగా కుట్టుమిషన్లు : పీలా గోవింద సత్యనారాయణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేద మహిళలకు జీవీఎంసీ సహకారంతో ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తామన్నారు. ఉపాధి కోసం కాకుండా ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు ఎదగాలని అందుకు కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు ఎన్డీఏ ప్రభుత్వం సబ్సిడీ రుణాలు, ప్రోత్సాహకాలు అందజేయనుం దన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం మహిళలను పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా, యుసీడీల ద్వారా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ద్వారా వ్యక్తిగత ఆర్థిక పురోగతి సాధించడం కోసం త్వరలో శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. శ్రీగౌరీ గ్రంథాలయంలో నిరంతరం వృత్తి నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జన శిక్షణా సంస్థాన్ డైరెక్టర్. సి.హెచ్.అప్పలనాయుడు, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు, అనుదీప్ ఫౌండేషన్ రీజనల్ మేనేజర్ ప్రదీప్ కుమార్ బిశ్వాస్, క్లస్టర్ మేనేజర్ ఎ.నాగేంద్ర, గ్రంథాలయ మాజీ కార్యదర్శి మళ్ల బాపునా యుడు, టెలరింగ్, బ్యూటీషియన్ బోధకులు రాపేటి ప్రేమలత్, కె.మోనిక, గ్రంథాలయ సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), బొడ్డేడ జగ్గఅప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మిరెడ్డి శివశంకర్, పీలా గోవింద సత్యనారాయణలను గౌరీ గ్రంథాలయం ఘనంగా సత్కరించింది.

## తొలి "మిసెస్ తెలుగు యూఎస్ఏ" డాక్టర్ తిరుమలినీ

**జగదాంబ, జూన్ 4, ప్రభాతవార్త**



తొలి "మిసెస్ తెలుగు యూఎస్ఏ " టైటిల్‌ను విశాఖకు చెంది, అమెరికాలో స్థిరపడిన ప్రముఖ రుమటాలజీ, వైద్య నిపుణురాలు డాక్టర్ తిరుమలినీ దాసరి కైవసం చేసుకున్నారు. ఆంధ్ర మెడికల్ కాలేజీలో మెడికల్ స్టూడెంట్ గా 95 బ్యాచ్‌లో విద్యాభ్యాసం చేసారు. ఆమె ఇటీవల టెక్సాస్‌లోని డల్లాస్‌లో ఇర్వింగ్ ఆర్ట్స్ సెంటర్‌లోని ఐకానిక్ కార్పెంటర్ హాల్‌లో తెలుగు సంస్కృతి సమాజాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా తెలుగు వారసత్వాన్ని జరుపుకునే సాంస్కృతిక పోటీ కార్యక్రమంలో "మిసెస్ తెలుగు యూఎస్ఏ " టైటిల్ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలో 200 మందికి పైగా తెలుగు మహిళలు పాల్గొన్నారు. 41 మంది ఫైనలిస్టులను ఎంపిక చేశారు. గ్రాండ్ ఫినాలేలో డాక్టర్ తిరుమలినీ దాసరి"మిసెస్ తెలుగు యూఎస్ఏ "టైటిల్‌ను గెలుచుకున్నారు.

## జగన్‌ను మంచి డాక్టర్‌కు చూపించండి

**- గవర కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భీమరశెట్టి**

**అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త**



అధికారం కోల్పోవడంతో మాజీ ముఖ్యమంత్రి జగన్ కు మతిస్థిమితం తప్పి ఏం చేస్తున్నారో, ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదని అతనిని ఆ పార్టీ నాయకులు మంచి వైద్యునికి చూపించాలని గవర కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వెన్ను పోటు అంటూ వైస్సార్సీపీ మాట్లాడడం జగన్‌రెడ్డి ప్యాక్షన్ విధానానికి అద్దం పడుతుంది అని అన్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వంలో తొలి ఏడాదిలో పది శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం అని అన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం. వైస్సార్సీపీ ఐదేళ్లలో 85 శాతం హామీలను ఏగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచిన జగన్ వెన్నుపోటు దినం నిర్వహించడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. 2004లో కాంగ్రెస్ ని అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకుని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసిపి పార్టీని స్థాపించాడని, ఎత్తుకొని పెంచిన బాబాయ్ ని గొడ్డలివేటితో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడని అన్నారు. చివరికి ఆస్తికోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడని విమర్శించారు. అభివృద్ధి చూసి తట్టుకోలేక వెన్నుపోటు అంటూ నిరసనలు చేపట్టడం దొంగే.. దొంగ.. దొంగ అన్నట్టుగా ఉందని విమర్శించారు.

# పాయకరావుపేటలో ఘనంగా కూటమి నేతలు వేడుకలు

**పాయకరావుపేట, జూన్ 4, ప్రభాతవార్త**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం పాయకరావుపేటలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ చించలపు ప్రదీప్ (పద్దు), పార్టీ టౌన్ ప్రెసిడెంట్ యాళ్ల వరహాలబాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సంధర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేశారు. కార్యకర్తలు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సందడి చేశారు. ఈ సంధర్భంగా కూటమి పార్టీల నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తోన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మాజీ ఛైర్మన్ తోట నగేష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, పెదిరెడ్డి శ్రీను, చింతకాయల రాంబాబు, గొర్రెల రాజుబాబు, మజ్జూరి నారాయణ రావు, బొందు కాశీ విశ్వనాథ్, జూరెడ్డి ప్రసాద్, పల్లా విలియం కేరీ, రమాకుమారి, పద్నావతి, గంపల చిన రాజు, ముంజులూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నయవంచనకు..హత్య రాజకీయాలకు..బ్రాండ్ అంబాసిడర్ జగన్

**- రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా విమర్శ**

**గాజువాక, జూన్ 4, ప్రభాతవార్త**



తన అధికారం కోసం సొంత బాబాయ్‌ని హత్య చేయించిన జగన్ మోహన్ రెడ్డి, కరుడుగట్టిన రౌడీలను తెనాలిలో పరామర్శించి తన నేర స్వభావాన్ని మరొకసారి రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకొచ్చాడని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం గాజువాక తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన "విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం"గోడపత్రికను ఆవిష్కరించారు. జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టిన తన వికృతమైన చర్యలపై ఆత్మ విమర్శ చేసుకోలేదని అన్నారు. రాష్ట్రంలో కూటమిపాలన ప్రజలు ప్రశాంతమైన జీవితాన్ని సాగిస్తున్నారని. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రధానమంత్రి మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నవ్యాంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకుపోతామని అన్నారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి సింగల్ డిజిట్ కే పరిమితమైపోతాడని అన్నారు. అనంతరం ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ ను కట్ చేసి మిఠాయి లను పంచారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలన సాగించారు కాబట్టే ప్రజలు తిప్పి కొట్టారు



**చోడవరం, జూన్ 4, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో గడచిన ఐదేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన సాగించింది కాబట్టే ప్రజలు తిప్పుకొట్టారని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ఆరోపించారు. బుధవారం ఉదయం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారని, కక్ష సాధింపు చర్యలకు పూనుకున్నారని, ప్రభుత్వ ఆస్తులను తనకా పెట్టారని విమర్శించారు. ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, రహదారులు ధ్వంసం అయ్యాయని ప్రజా వ్యతిరేక పాలన సాగిందని మండిపడ్డారు ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు మార్పు కోరుకున్నారన్నారు. ఏడాది క్రితం కూటమి ప్రభుత్వానికి పాలన పగ్గాలు అప్పగించారన్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలలో ఇప్పటికే మూడు పథకాలు అమలు చేశారని, నాలుగో పథకంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఆగస్టు 15 తేదీ నుంచి అమలు చేస్తారని చెప్పారు. మిగిలిన నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్థిక సాయం వంటి రెండు పథకాలు కూడా త్వరలో అమలు కానున్నాయని చెప్పారు. పెన్షన్లు పంపిణీ చేసి అందజేశారని, ప్రజల సౌకర్యార్థం రేషన్ డిపో పాత విధానాన్ని అమలులోకి తెచ్చామని చెప్పారు. తమది చేతలు ప్రభుత్వమే కానీ గారడి ప్రభుత్వం కాదని ఎద్దేవా చేశారు.

## దేశంలో ఉన్న పీడిత ప్రజల కోసం పోరాడిన వ్యక్తి సంబల కేశవరావు

**నర్సీపట్నం, జూన్ 4, ప్రభాతవార**



బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంబల కేశవరావు సంతాప సభనర్సీపట్నం బహుజన కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ముందుగా కేశవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో పీడిత ప్రజల కోసం ఎంతో ఉన్నతమైన చదువు చదువుకొని పూలబాట వంటి జీవితాన్ని వదులుకొని ముల్లబాటలో పయనించిన కేశవరావు ప్రాణత్యాగాలను వృధా కానివ్వమన్నారు. అలాగే ఆయన మరో భగత్ సింగ్ అని, భగత్‌సింగ్ మరణం తర్వాత ఎలా జరిగిందో, కేశవరావు మరణం తర్వాత కూడా అలాగే జరిగిందన్నారు. బహుజన బొట్టా నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏయు శ్రీను, డాక్టర్ పొన్నాడ శ్రీనివాసరావు, కే.గంగాధర, ఎస్. వీరబాబు, నాగేష్, చిరంజీవి పాల్గొన్నారు.

## జనరంజకంగా ఏడాది పాలన :ఎమ్మెల్యే సుందరపు

**అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ఏడాది పాలన జనరంజకంగా సాగిందని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. మునగపాకలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం అయిన సందర్భంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన్ ఇయర్ సెలబ్రేషన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ జనసంద్రం మధ్య ఎంతో ఉల్లాసవంతంగా అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన సేవ గరిడి, తప్పెడగుళ్ళు తీన్మార్ డ్రమ్స్ కోలాటం వివిధ సంస్కృత కార్యక్రమాలతో జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు,. దొడ్డి శ్రీనివాసరావు. టెక్కలి పరశురాం. దాడి ముసలి నాయుడు. ఏ.వి. సత్యనారాయణ. మొల్లేటి సత్యనారాయణ. ఆడారి గణేష్. ఆడారి శ్రీకాంత్. వేగి కృష్ణ. సూరిశెట్టి అప్పలనాయుడు. రంగాల సరస్వతి. మల్ల కాలేశ్వరం. బద్దం సూర్యనారాయణ. తదు తరి. కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నందిగుడి వద్ద ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలను తిలకించి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

## సుపరిపాలనకు ఏడాది పండుగ చేసుకుందాం కార్యక్రమం

**నర్సీపట్నం, జూన్ 4, ప్రభాతవార్త**



జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు నర్సీపట్నంలో బుధవారం సుపరిపాలనకు ఏడాది పండుగ చేసుకుందాం అనే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నర్సీపట్నం మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలో వార్డు జనసేన పార్టీ ఇన్చార్జ్ పంచాడ హరినాథ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల ఒక పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమంకు తలపెట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా ఆనందోత్సవాలతో సుపరిపాలనకు ఏడాది ఉత్సవం చేపడుతున్నామని తెలియజేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చెప్పిన విధంగానే పెంచిన పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని, అన్నా క్యాంటీన్లు ప్రారంభించడమే జరిగిందని, గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు పూర్తయ్యాయని చెప్పారు. ఈ నెలలోనే తల్లికి వందనం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, తరువాత అన్నదాత సుఖీభవ కార్యక్రమం కూడా చేపట్టబోతున్నామని మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి కార్యక్రమం చేసి చూపెడతామన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రథమ విజేతకు రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి కింద రూ.10వేలతో పాటు పోటీలో పాల్గన్న వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విశాఖ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, గొలుగొండ మండల అధ్యక్షులు గండం దొరబాబు, నాయకులు కొత్తకోట రామశేఖర్, ప్రవీణ్, కొండలరావు, మోహన్, దుర్గాప్రసాద్, అల్లాడ సురేష్, మామిడి నాగమణి, పోలుపర్తి శ్రీనివాసరావు, యర్రంశెట్టి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన సోలార్ ఉత్పత్తి పథకంపై అవగాహన

**గాజువాక,జూన్ 04,ప్రభాతవార్త**



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 61 వ వార్డు మల్కాపురం గాంధీజీ వీధి రజక వీధుల్లో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన సోలార్ ఉత్పత్తి పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఏపీఇపిడిసిఎల్ మల్కాపురం ప్రాంతీయ కార్యాలయం విద్యుత్ అధికారులు డిఇ, ఎఇలు పాల్గొని స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ తెదేపా అధ్యక్షులు మజ్జి సోమేశ్, జిల్లా తెదేపా నాయకులు కాకి పోలిరెడ్డి, సర్వసిద్ధి శ్రీలక్ష్మి, సర్వసిద్ధి శ్రీనివాసరావు , ఉరుకుటి పైడిరాజు, సన్యాసిరావు, ఆర్ పి శాంతి కుమారి, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ చీకటి పాలనకు చరమ గీతం పడాలి

**- రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్**

**గాజువాక,జూన్ 4, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వ చీకటి పాలనకు చరమ గీతం పడాలని ప్రజలకు రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ పిలుపు నిచ్చారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గాజువాక నియోజకవర్గం పరిధిలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, వెన్నుపోటు దినాన్ని నిర్వహించారు. బుధవారం పాత గాజువాక కూడలి నుండి ర్యాలీగా బయలుదేరి గాజువాక ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన గుడివాడ లతీష్ మాట్లాడుతూ అమలు కానీ హామీలతో గద్దె నెక్కిన కూటమి సర్కార్ కు ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రజలను నిలువునా కూటమి ప్రభుత్వం ముంచిందని అన్నారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయకుండా ప్రతీ పక్ష పార్టీ ని టార్గెట్ చేస్తూ కక్ష సాధింపుకు పూనుకుంటుందని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం సమర్థవంతంగా పథకాలు అమలు చేసి, ప్రజారంజక పాలన అందిస్తే కూటమి పాలనతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వైకాపాఅధ్యక్షులు వైఎస్జగన్మోహనరెడ్డి నాయకత్వంలో మళ్ళీవైకాపా కుపూర్వవైభవం తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు,నాయకులు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి పద్మనాభం నుండి తరలివెళ్లిన కార్యకర్తలు

**పద్మనాభం, జూన్ 4, ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ సి ఎం జగన్ ఆదేశాలు మేరకు భీమునిపట్నంలో వైసీపీ ఇనచార్జి మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించే వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి పద్మనాభం మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పద్మనాభం కూడలి నుండి సుమారు ఐదు వందల ఏభై ద్విచక్రవాహనాలపై మండే ఎండలను లెక్కచేయకుండా ఉత్సాహంగా అధిక సంఖ్యలో నాయకులు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, నాయకులు బంగారప్పుడు, సత్యనారాయణ, సన్యాసినాయుడు, ఈశ్వరరావు, ఆదిబాబు, శివరామకృష్ణ, చైతన్య,పద్దు, సర్పంచ్ మురళీరాజు పాల్గొన్నారు.

## మైనర్లను అదుపులోకి తీసుకున్న ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ

**ఎలమంచిలి జూన్ 4,ప్రభాతవార్త**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మైనర్లకు ద్విచక్ర వాహనాలు, కార్లు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఒక ప్రక్కన ప్రకటనలను జారీ చేస్తున్న కొంతమంది తల్లిదండ్రులు వారి పిల్లలకు వాహనాలను ఇచ్చి రోడ్ల మీదకు పంపించడం వలన ప్రమా దాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటూ మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని బుధవారం ఉదయం 10 గంటల పొట్టి శ్రీరాములు జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో విధులు నిర్వహించగా సుమారు 8 ద్విచక్ర వాహనాలను నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకుని వారిని ప్రశ్నించగా వారందరూ మైనర్లుగా తేలడంతో వారి వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ మైనర్ తల్లిదండ్రులకు పిలిపించి వారికి దిశా నిర్దేశం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ఎంత కఠిన చర్యలు తీసుకుంటున్న మైనర్లకు ద్విచక్ర వాహనాలను ఇవ్వడం వారి తల్లిదండ్రులు ఒక్కసారి ఆలోచించుకోవాలని సూచించారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే వారి తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు.

## యోగా పోటీలకు విశేష స్పందన

**నక్కపల్లి, జూన్ 4,ప్రభాతవార్త**

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పలు విభాలకు సంబంధించి నిర్వహించిన యోగా పోటీలు ఆద్యంతం అలరించా యి. ఎంపీడీవో డీ సీతారామరాజు, తహసీల్దార్ నర్సింహమూర్తి, వేంపాడు ఆయుష్ డాక్టర్ కె.రఘు పర్యవేక్షణ లో 19 నుంచి 35 సంవత్సరాలు, 35 సంవత్సరాలు పైబడిన వారికి యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, సూర్య నమస్కారాలపై పోటీలు నిర్వహించారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 6/4/2025 11:32 PM Page 1






# వెన్నుపోటుకు పేటెంట్ జగన్ రెడ్డే



**అనకాపల్లి, జూన్ 4, ప్రభాతవార్త**

వెన్నుపోటు కు జగన్ రెడ్డి పేటెంట్ అని, వెన్నుపోటు అనే పదం వింటే అందరికీ ముందు గుర్తుకు వచ్చేది జగన్ మాత్రమేనని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. ఆస్తికోసం తల్లిని చెల్లిని ఇంటి నుండి గెంటివేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడని, ఐదు సంవత్సరాల పాలనలో 85 ఎన్నికల హామీలను ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని, సొంత బాబాయ్ వివేకా నందరెడ్డిపై గొడ్డలి వేటువేసి చంపి ఈ జగనాసురుడు, మోసగాళ్లకు గంజాయి ఉత్పత్తిదారులకు కొమ్ము కాసిన వ్యక్తి వెన్నుపోటు గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదని అన్నారు. వైసిపి అధినేత జగన్ రెడ్డి జూన్ 4 వెన్నుపోటు దినంగా పిలుపు ఇవ్వడం చూస్తే ఓటు వేయని ప్రజలపై అక్కసుతో పిలుపు ఇచ్చినట్లు ఉందని, తన పాలనను ప్రజలు తిరస్కరించడానికి ఆయన వెన్నుపోటుగా వర్ణించి ప్రజల్ని దోషులుగా చిత్రించే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇంత నీచ నికృష్ట దుర్మార్గున్ని చూడలేదని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. జే బ్రాండ్ మద్యంతో ప్రజా ఆరోగ్యాన్ని పొట్టను పెట్టుకుని, 30 వేల మంది ప్రాణాలు తీసిన వెన్నుపోటుదారుడు జగన్ రెడ్డి, ఇసుక, మట్టి,గనులు,గ్రావెల్, భూములు,కబ్జాలతో రాష్ట్రాన్ని యదేచ్ఛగా కొల్లగొట్టిన జగన్ ముఠాను రాష్ట్ర ప్రజలు అథపాతాళానికి తొక్కేరని, జగన్‌రెడ్డికి 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారని అన్నారు. యువత, ఉద్యోగులు, రైతులు, మహిళలు,విద్యావంతులు, మధ్య తరగతి వారు అందరూ కలిసి అవినీతి అసమర్ధ పాలనకు చరమగీతం పాడారని, ఓటమికి గల కారణాలను సమీక్షించకుండా, జగన్ రెడ్డి నేరస్తులను పరామర్శించడానికి జైలు యాత్ర చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. నాడు కాంగ్రెస్ ను అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకొని కాంగ్రెస్ పార్టీ రాజకీయ జీవితం ఇచ్చిన అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి, వైసీపీ పార్టీని స్థాపించాడని, నాగ జగదీష్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4000 పెన్షన్ పెంచి ఇస్తున్నారని, మెగా డీఎస్సీ ప్రకటన చేసి 16,436 పోస్టులకు ఈ నెలలోనే పరీక్షలు నిర్వహిస్తున్నారని, ఉచిత దీపం పథకం ఇస్తున్నారని, ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేశారని, జూన్ నెలలో తల్లికి వందనం అర్హులైన అందరికీ 15000 చొప్పున చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు, అన్నదాత సుఖీభవ ఈ నెలలోనే రైతులకు విజయవంతం కాబోతుందని, వైసిపి ఐదు సంవత్సరాలు పాలనలో రోడ్లకు చుక్కలు చూపించిన రోడ్లకు 1200 కోట్లు కూటమీ ప్రభుత్వం ఖర్చు పెట్టి 20,000 కిలోమీటర్లు బాగు చేయడం జరిగిందని, మత్స్యకార భరోసా కింద ప్రతి వ్యక్తికి ..20,000 చొప్పున 259 కోట్లు అందజేశామని, అనేక పథకాలకు శ్రీకారం చుట్టి అన్ని వర్గాలకు మేలు చేస్తున్నారని అన్నారు. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఈ నేరస్తులకు కంటికి కనపడలేదని కళ్ళకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. ఈ సంవత్సరకాలంలో ప్రజల పక్షాన ఒక్కరోజు కూడా ఆలోచన చేయలేదని ఎంతసేపు నేరస్థులకు కొమ్ముకాస్తూ పరామర్శ పేరుతో విధ్వంసం సృష్టించడానికి రచనలు చేస్తున్నాడని, ఇటువంటి వారిపై ప్రజలు ఒక కంట కనిపెట్టాలని ఈ నేరస్తులు మరలా రాకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకటరావు కుప్పిలి జగన్ విల్లూరి రమణబాబు బర్నికాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సమగ్ర యాజమాన్య చర్యలు చేపట్టండి.. రైతులకు సూచనలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సమగ్ర యాజమాన్య చర్యలు పాటించడంతో పాటు యాంత్రి కరణ పద్ధతులను అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించవవచ్చని వికసిత కృషి సంకల్ప అభయాన్ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు, అధికారులు తెలిపారు. బుధవారం నెల్లిపూడి, వేంపాడు, ఉద్దండపురం గ్రామాల రైతులతో ఈ కార్యక్రమాన్ని బిసిటికృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహించారు. రాజమండ్రి, వాణిజ్య పంటల పరిశోధన సంస్థ, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ రైతులు సంయుక్తంగా కలిసి వ్యవసాయం చేయడం ద్వారా, ఒకే యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారాఅన్ని రకాల సమస్యలని, చీడపీడలని నియంత్రించవచ్చునని తెలిపారు. ఇందుకోసం రైతు ఉత్పత్తిదారుల సంస్థగా ఏర్పడడం ద్వారా కేంద్ర ప్రభుత్వ సహాయం కూడా లభిస్తుందని వివరించారు. శాస్త్రవేత్త బండి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎద వరి సాగు చేయడం ద్వారా ఖర్చులు గణనీయంగా తగ్గించవచ్చని. ప్రకృతి వైపరీత్యాలను, చీడపీడలను తట్టుకునేలా సాగు చేయగల రకాలను పద్ధతులను వివరించారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.శివ మాట్లాడుతూ కొబ్బరిలో తట్టుకాయల నియంత్రణ, కొమ్ము పురుగు, ఎర్రముక్కు పురుగు, బంక తెగులు, తెల్ల దోమల యాజమాన్య చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు, గ్రామ పెద్దలు ఏ.నూక రత్నం, రమణ, రామకృష్ణ, అభ్యుదయ రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది వర్రె శ్రీహరి, గుడివాడ గాయత్రి రాకేష్ పాల్గొన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయులకు యోగాలో శిక్షణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఈనెల 21వ తేదీన నిర్వహించే సమాజ చైతన్య కార్యక్రమమైన యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఎస్. రాయవరం మండలంలో గల వ్యాయామ ఉపాధ్యాయులందరికీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగుమ్ములూరు నందు మండల రిసోర్స్ పర్సన్స్ లోవరాజు, నిర్మల పూర్తిస్థాయి లో శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. యోగ వలన శారీరక మానసిక ఆనందం లభిస్తుందని జీవిత కాలం పాటు యోగాన్ని కొనసాగిస్తే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని వారు సూచించారు.

## ఉపాధ్యాయుల బదిలీల వెబ్ ఆప్షన్‌కు పిఆర్‌టియు సహకారం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బుధవారం ప్రారంభమైన స్కూల్ అసిస్టెంట్ల ఉపాధ్యాయ బదిలీల వెబ్ కౌన్సిలింగ్లో ఎస్. రాయవరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద గుమ్ములూరు లో పి ఆర్ టి యు ఎస్ రాయవరం బృందం సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వెబ్ కౌన్సిలింగ్ చివరి తేదీ బుధవారం కావడంతో ఉపాధ్యాయులు వెబ్ కౌన్సిలింగ్ లో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొనడం గమనించి వారి సౌకర్యార్థం ఉపాధ్యాయులకు సేవలు అందిస్తున్నారు. సమన్వయకర్త సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, పిఆర్టియు బృందం తమ సమయాన్ని వెచ్చించి సేవలందిస్తున్నారు.వీరు అందిస్తున్న సేవలు పట్ల ఉపాధ్యాయులు, అధికారులు పలు వర్గాల నుండి ప్రశంసలు అందుతున్నాయి.

## యోగాంధ్ర కార్యక్రమం జయప్రదం చేయాలి - యంఇఓ "నరేష్"


**నక్కపల్లి, ప్రభాతవార్త**




ఈనెల 21న ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తలపెట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మండలంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రుల సహకారంతో విజయవంతంగా పాల్గొనాలని స్థానిక మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ పిలుపునిచ్చారు . గత వారంరోజులుగా పలు గ్రామాల్లో పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ,విద్యార్థులు చేపడుతున్న యోగాంధ్ర కార్యక్రమాల ను ఆయన బుధవారం పరిశీలించారు.ప్రతీ ఒక్క రు తప్పనిసరిగా యోగాంధ్ర లో తమపేరుని నమోదుచేసుకోవాలన్నారు.బుధవారం నక్కపల్లి బాలికల ఉన్నతపాఠశాల ఆవరణలో నిర్వహించిన యోగాతరగతులను.ఆయన పరిశీలించారు .యోగా దైనందిన జీవితంలో ఒక భాగస్వామ్యం కావాలన్నారు. పలువురు ఉపాధ్యాయుల , తల్లిదండ్రుల, విద్యార్థులు నిర్వహించిన ప్రోటోకాల్ యోగాను ఆయనపరిశీలించి సూచనలను అందించారు.పలువురు ఉపాధ్యాయులు వేసిన ఆసనాలు చూపరులను ఆకట్టుకున్నాయి. వజ్రాసనం,పవన ముక్తాసనం భుజంగాసనం, ఉష్ట్రాసనం వంటి వివిధ ఆశనాలను మాస్టర్ ట్రైనీ ఎన్ వీ. ఎస్.ఆచార్యులు, మండల విద్యాశాఖాధికారి, ఎ.నరేష్, ఎంఈవో 2 ఎన్.అప్పలరాజు, మండల యోగా రిసోర్స్ పర్సన్ లు లోవకృష్ణ, యు.లక్ష్మి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల సమన్వయకర్త షేక్ బీబీ.తదితరులు పాల్గొని యగాసనాలు వేసి చూపించారు.

## గ్రంథాలయంలో ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలం లోని చినదొడ్డిగళ్ళు శాఖ గ్రంథాలయంలో బుధవారము గ్రంథాలయాధికారి కే. జనార్ధన్ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు పురస్కరించుకొని బాల బాలికలకు నృత్య ప్రదర్శన పోటీలు నిర్వహించారు. జాతీయ గీతం జెండా విశిష్టత భారత మాత గొప్పతనాన్ని వివరిస్తూ సర్వసిద్ధి సుష్మ, ఉప్పల కావ్య చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎంతో ఉత్సాహంతో విద్యార్థులు నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముగింపు రోజు జూన్ 6న బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ అధికారి జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రోడ్డు పనులు.. పరిశీలించిన సర్పంచ్ "పేర్రాజు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని గునుపూడి నుంచి గోపాలపట్నం వరకు వెళ్లే బీటీ రోడ్డు పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ పనులను బుధవారం పంచాయతీరాజ్ డిఇ తో పాటు సర్పంచ్ ఐనంపూడి చిన్న పేర్రాజు (బాబు) కలసి పరిశీలించారు. ఈ రోడ్డు పనులు ప్రారంభం పట్ల ఆ గ్రామ సర్పంచ్ సంతోషం వ్యక్తం చేశారు.

## రేషన్ డిపో తనిఖీ చేసిన తాసిల్దార్ "నరసింహమూర్తి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట గ్రామంలో ఉన్న రేషన్ డిపోను తాసిల్దార్ ఆర్. నరసింహ మూర్తి మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు , వికలాంగులకు, వేగవంతంగా సరుకులు అందజేయాలని డీలర్ గంగరాజుకు ఆదేశించారు. డిపోల్లో ఎక్కడైనా ఎటువంటి అవకతవకలకు పాల్పడిన క్షమించేది లేదని హెచ్చరించారు.

## యువి రమణ మూర్తిరాజు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

- సంవత్సర కాలంలో ఏ హామీ కూడా అమలు చేయని కూటమి ప్రభుత్వం

**ఎలమంచిలి, జూన్ 4, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం సంవత్సర పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు (కన్నబాబు) ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోవెన్నుపోటు ర్యాలీ నిర్వహించారు. వైసిపి కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ తాసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగించి అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యు వి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బాబు పాలనలో ఇచ్చిన హామీలు మరిచి ప్రజలు నట్టేట ముంచి వెన్నుపోటు పొడిచారని, దీనికి నిదర్శనం మహిళలకు ఉచిత బస్సు తుస్ మనిపించారని, అమ్మబడి, విద్యా దీవెన విద్యార్థులను చదువులకు దూరం చేసే పరిస్థితి వచ్చింది, రైతు భరోసా సకాలంలో వేయకపోవడంతో రైతుకు పెట్టుబడి లేక అప్పులు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది, ఉచిత గ్యాస్ అని 30 కూడా అందజేయకపోవడంతో మహిళలు నిరాశతో ఎదురు చూస్తున్నారు, మహిళలకు చేయూత లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇవన్నీ లేకపోయినా ఎన్నికల్లో ప్రకటించిన ఆరు పథకాలైన సూపర్ సిక్స్ ఇప్పటికైనా అమలు చేసి ప్రజల్ని ఆదుకోవాల్సిందిగా కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని కనబాబు రాజు అన్నారు. ఈ ర్యాలీలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరావు, అర్రేపు గుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొద్దపు ఎర్రయ్య దొర, జడ్పిటిసి సంధ్యారాము, వైసిపి నాయకులు దాసరి కుమార్, పిల్ల రమణ, కొటారు కొండబాబు,కౌన్సిలర్లు రాపేటి సంతోష్, పిట్ట సత్తిబాబు, గణేష్, కో ఆప్షన్ సభ్యులు ధూళి నరసింహమూర్తి, నీయోజకవర్గంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులతో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అక్రిడేషన్ జర్నలిస్టులకు ప్రైవేట్ పాఠశాలల్లో రాయితీ కల్పించండి.. కలెక్టర్‌కు వినతి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అక్రిడిటేషన్ జర్నలిస్టులకు ప్రైవేటు పాఠశాలల్లో 50 ఫీజు రాయితీ కల్పించాలి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్‌కు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెంటకోట జోగినాయుడు, కోరాడ చంద్ర రావు, రాష్ట్ర నాయకులు సిహెచ్ఎల్బి స్వామి, చింతల కిషోర్ ,మద్దాల రాంబాబుల నాయకత్వంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కలసి వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి జిల్లాలో అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టుల ందరికీ ప్రైవేటు పాఠశాలల్లో 50 ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కు అందజేసిన ఆ వినతి పత్రంలో తెలియజేశారు. ఆ సందర్భంగా ఆమెను కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. గతంలో 50 శాతం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలని జారీ చేసిన ఆదేశాలను విద్యాసంస్థలు పాటించడం లేదని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. జర్నలిస్టులు పిల్లలు నాణ్యమైన విద్య బోధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అనకాపల్లిలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణానికి ఐదు సెంట్లు స్థలం కేటాయించి భవన నిర్మాణానికి తోడ్పాటును అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వై వి రమణాజీ, ఎలక్ట్రానిక్ మీడియా అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆళ్ల వెంకట అప్పారావు, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మళ్ళ భాస్కర్, భీమరశెట్టి గణేష్, జర్నలిస్టులు ఎం. శ్రీనివాసరావు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యమాంబ అమ్మవారి ఉత్సవాలు

- నేడు ముఖద్వారం మండప ప్రతిష్ట మహోత్సవం

**చోడవరం, జూన్ 3, ప్రభాతవార్త**



మండలంలోని గజపతినగరం గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ ముత్యమాంబ అమ్మవారి ఆలయం వద్ద నూతనంగా నిర్మాణం చేపట్టిన ముఖ ద్వారా మండపం, మండపంపై నూతనంగా నిర్మాణం చేపట్టిన అష్టలక్ష్మి దేవతల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఉత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం అమ్మవారి పాదముద్రికలు, కలశముల ఊరేగింపు మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చిటికెల భజనలు, కోలాటాలు, తీన్మార్ తో గ్రామంలోని పలు వీధులలోభారీ ఊరేగింపు నిర్వహించారు. కాగా అమ్మవారి ముఖ ద్వారా మండపం, అష్టలక్ష్మీ దేవత ప్రతిమల ప్రతిష్ట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి నుండి గురువారం వరకు ప్రత్యేక హోమ పూజలు, మహిళలచే సామూహిక కుంకుమార్చన, తోడపెద్ది సేవ, భారీ అన్న సమారాధన, కోలాటాలు, చిటికెల భజనలు, సాయంత్రం భజన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నామని, కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు కనీ శెట్టి సుబ్బారావు, శరగడం రామనాయుడు, కమిటీ సభ్యులు కోరారు.

## ఏడాది కాలంలోనే ప్రజలకు వెన్నుపోటు

**- కూటమి ప్రభుత్వంపై 420 కేసు - వైసిపి వెనుపోటు దినోత్సవానికి విశేష స్పందన**

**చోడవరం, జూన్ 4, ప్రభాతవార్త**




కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి ప్రజలను వెన్నుపోటు పొడిచిందని అనకాపల్లి పార్లమెంట్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మ శ్రీ మండిపడ్డారు. పార్టీ పిలుపు మేరకు బుధవారం చోడవరంలో నియోజకవర్గ స్థాయిలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో గల నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు హాజరై ప్రభుత్వ విధానాలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నుంచి కొత్తూరు జంక్షన్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తిరిగి కొత్తూరు జంక్షన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. దీనిలో భాగంగా కొత్తూరు జంక్షన్ లో గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ధర్మ శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను దగా చేసిందని మోసం చేసిందని విమర్శించారు. ఇచ్చిన హామీలు ఎక్కడున్నాయో చెప్పాలన్నారు.సూపర్ సిక్స్ అన్నారు అది సూపర్ బుస్‌గా మారిందన్నారు. చోడవరం విషయంలో రెండు నియోజకవర్గాల రైతులకు అన్నం పెట్టే గోవాడ ఫ్యాక్టరీని నిర్వీర్యం చేశారన్నారు. ఒక్క పైసా కూడా గ్రాంటు తెచ్చుకోలేని పరిస్థితుల్లో ఈ నియోజకవర్గ నాయకులు ఉన్నారని ఎద్దేవ్ చేశారు. తమ ప్రభుత్వం హయంలో కోట్లాది రూపాయలు గ్రాండ్ తెచ్చి అన్ని వర్గాలను ఆదుకున్నామన్నారు. మరి ఎన్నికల ముందు ఫ్యాక్టరీ గురించి ప్రగల్ బాల్ పలికిన నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. మరోపక్క చోడవరం నియోజవర్గంలో ఇసుక గ్రావెల్ దందాకు అదుపు అడ్డు లేకుండా పోయిందని కూటమి నాయకులే విమర్శిస్తున్నారని చెప్పారు. ఇక రహదారుల పరిస్థితి కూడా అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఈ విధంగా అన్ని రంగాలు నిర్వీర్యమై అన్ని వర్గాలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అందుకే కూటమి ప్రభుత్వంపై పోలీస్ స్టేషన్లో కూడా 420 కేసు ఫిర్యాదు చేశామన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అర్ధ నగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దారి దోపిడి దొంగలు అరెస్టు : సిఐ ధనుంజయ

**ఎలమంచిలి, జూన్ 4, ప్రభాతవార్త**



మార్చి నెలలో జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితుల్ని అదుపులోకి తీసుకున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు తెలిపారు. పట్టణంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు మాట్లాడుతూ మార్చి 12న ఇత్తంశెట్టి ప్రసాద్ కొత్తలి గ్రామంలో నివసిస్తూ అచ్యుతాపురం లోని ఒక ప్రైవేటు కర్మాగారంలో పనిచేస్తుండగా మార్చ్ 12వ తారీకు తెల్లవారుజామున తన విధుల్లో పాల్గొనేందుకు స్కూటీ పై బయలుదేరి వెళ్ళగా దారి మధ్యలో ఇద్దరు వ్యక్తులు అడ్డగించి బెదిరించి సెల్ఫోన్ లాక్కుని సెల్ఫోన్లోని 25 వేల రూపాయలు వేరే అకౌంట్ లోకి బదిలీ చేయించుకుని ప్రసాదు రూరల్ ఎస్సై ఉపేంద్రకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత రెండు నెలలుగా దొంగతనం కేసుపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టగా మండలంలోని పులపర్తి గ్రామానికి చెందిన తప్పెట్ల భగవాన్, ఇతని స్నేహితుడు కొప్పాన రవి వేమగిరి ఎస్ రాయవరం మండలం చెందిన వీరెవరు ప్రసాదను అడ్డగించి 25 వేల రూపాయలు సెల్ ఫోను తిరస్కరించినట్లు దర్యాప్తులో తేలిందని తెలిపారు. ప్రధానంగా వీరిలో ఒకరు భగవాన్ హైదరాబాదులో ఆర్టిస్టుగా జీవితం గడుపుతున్నాడని ఆన్లైన్లోనే బెట్టింగులకు అలవాటు పడి ఈ దోపిడీకి పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందని తెలిపారు. ఇరువురిని అదుపులోకి తీసుకుని వీరి వద్దనుండి 25 వేల రూపాయలు నగదు, బైక్ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఇద్దరు ముద్దాయిలను మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. రాత్రి వేళలను జాతీయ రహదారి మీద ప్రయాణం చేసేటప్పుడు ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఏదైనా సంఘటన జరిగినచో వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా సిఐ ధనుంజయరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దోపిడీ కేసును చేదించడంలో ప్రత్యేక చొరవ చూపిన రూరల్ ఎస్సై ఉపేంద్రను సిబ్బందిని అభినందించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు తెలిపారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏడాది పాలన సంబరాలు

**ఎలమంచిలి, జూన్ 4, ప్రభాతవార్త**



జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జూన్ 4వ తేదీ సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు సుఖసంతోషాలతోనూ రాష్ట్రం అభివృద్ధిలోనూ ముందుకు వెళుతున్న సందర్భంగా సంబరాలు నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం కోలాటాలు సంవత్సరం కాలం సంబరాలను నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రాజాన శేషు,జనసేన నాయకులు కర్రీ ఝాన్సీ, ఉటకూటి రమేష్ నాయుడు, కోటారు శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, మైదానం రమేష్, భారీగా మహిళలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూటమి ఏడాది పాలనపై హర్షతిరేకాలు.. కూటమి నాయకుల సంబరాలు



చింతూరు, జూన్ 4, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై హర్షతిరేఖాలు వెల్లి విరుస్తున్నాయి. సంవత్సరం పూర్తయిన సందర్భంగా కూటమి నాయకులు సంబరాలు చేసుకున్నారు. పార్టీ కార్యాలయం దగ్గర కేక్ కట్ చేశారు. ఈ ఏడాది పాలనలో తెలుగుదేశం పార్టీ కూటమి సాధించిన పథకాలు ఇలా ఉన్నాయి. నెలలో మొదటి తేదీలోనే వృద్ధాప్య పెన్షన్లు ఇంటి ఇంటికి ఇవ్వటం.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మూడు వేలను నాలుగు వేల రూపాయలు పెన్షన్ పెంపు చేసి ప్రతి నెల ఇంటికి ఇవ్వడం. ఉచిత ఇసుక ఎంతో మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తుంది. నాణ్యమైన మద్యం. స్థానిక సంస్థలకు పంచాయతీలు, ఎంపీటీసీలకు జడ్పిటిసిలకు నిధులు. వాహన ఓనర్లకు గ్రీన్ టాక్స్ రద్దు, 16 వేల టీచర్ పోస్టులు మొదటి సంవత్సరంలోని నింపడం, జీవో 3. నెంబర్ స్థానంలో కొత్త జీవోను తీసుకురావడం కోసం టిఏసి కమిటీ ఏర్పాటు చేయటం. పోడు భూము పట్టాల కోసం దరఖాస్తులు స్వీకరణ. రోడ్ల మరమ్మత్తుల కోసం నిధులను కేటాయించడం. పోలవరం నిర్వసితులకు గత ఐదు సంవత్సరంలో ఇవ్వనటువంటి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఒకేసారి 918 కోట్లు రిలీజ్ చేసి నిర్వసితుల ఖాతాలో జమ వేయడం జరిగింది. ప్రభుత్వాసుపత్రిలో నాణ్యమైన మెడికల్ విధానం తీసుకొచ్చి పేషంట్లకు అనేక రకాల మందులను అందుబాటులోకి తీసుకురావడం అందులో భాగంగా హార్ట్ ఎటాక్ సంబంధించి నలభై వేల రూపాయల ఖరీదైన ఇంజక్షన్ అందుబాటులో తీసుకురావడం, ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామాల్లో చెరువులు పశువుల కొట్టాల పశువులు మంచినీరు కోసం తొట్లు రకరకాల అభివృద్ధి కార్యక్రమాలు, కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు పుస్తకాలు ఎటువంటి అడ్వటైజ్మెంట్స్ లేకుండా ఇవ్వడం, ఈ విద్యా సంవత్సరం నుండి ఎంబైపిసి అనే కొత్త గ్రూపును ఏర్పాటు చేయడం, ఈ సంవత్సరంలో అమ్మినటువంటి ధాన్యం రైతులకు 24 గంటల్లోపే రైతుల ఖాతల్లో నగదు జమ చేయడం, వాట్స్ అప్ ద్వారా అన్నీ రకాల సేవలు అందుబాటులోకి తీసుకురావడం, జూన్ 12 తేదీ నుండి తల్లికి వదనం ద్వారా పిల్లల తల్లి బ్యాంకు ఖాతా 15000 జమ చేయడానికి సన్నాహాలు, జూన్ 12 నుంచి రైతు లకు 20 వేలు జమ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం, పోలవరం నిర్వసితులకు ఇంటి విలువ, కాలనీలతో పాటు ఆర్ అండ్ ఆర్ అతి త్వరలో జమ చేయడం వాటిపై నాయకులు ప్రజలకు వివరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి రమణ రెడ్డి తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర రావు క్లస్టర్ ఇంచార్జ్ ఓబిళ్ళనేని నరసింహారావు గడ్డం సురేష్ కుమార్ చౌదరి శీలం తమ్మయ్య పొదిలి రామారావు ముత్యాల శ్రీరామ్ వాస శ్రీరామ్ మూర్తి ఆకోజు నూక చారి తివారి మధుసూదన్ భూక్య మోహన్ జనసేన నాయకులు తీగల రవి కవిత కారం దుర్గారావు బేడే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఏడి పరిధిలో రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, జూన్ 4, ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్‌లో గల మాధవధార, కాకాని నగర్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల దృష్ట్యా నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బికె నాయుడు బుధవారం తెలిపారు. దీంతో మాధవధార, ఎస్‌వికె నగర్, కాకాని నగర్, సాకేత పురం, రెల్లి వీధి, వినోద్ నగర్, విమాన్ నగర్ ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై 35 కేసులు

### - ధూమపానంపై మరో 10 కేసులు

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



పెందుర్తి పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై 35 కేసులు, ధూమపానం సేవిస్తున్న మరో 10 మందిపై బుధవారం పోలీసులు కేసులు నమోదు చేశారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించే పరిస్థితులను నివారించేందుకు, ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక పోలీస్ బృందం రెండు రోజులుగా తనిఖీలు నిర్వహించింది. ఈ చర్యలో భాగంగా, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిపై 35 కేసులు, అలాగే ప్రజా ప్రదేశాల్లో ధూమపానం చేస్తున్న వారిపై 10 కేసులు నమోదు చేశారు. డ్రోన్ కెమెరాల సాయంతో ప్రధాన ప్రాంతాలలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, డ్రోన్ ద్వారా గుర్తింపు పొందిన అనుచిత చర్యలపై తక్షణమే స్పందించి పెందుర్తి పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ విధంగా పోలీసులు చేయడం వలన ప్రజలలో అవగాహన పెరిగిందని, బహిరంగ ప్రదేశాల్లో అలాంటి కార్యకలాపాలు తగ్గుముఖం పట్టినట్టు పరిశీలనలో తేలిందని పోలీసులు చెబుతున్నారు. పోలీసు శాఖ ప్రజలతో సహకరించి శాంతియుత సమాజ నిర్మాణానికి కృషి చేస్తోందని పబ్లిక్ గమనించి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం మరియు ధూమపానం చేయడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పెందుర్తి పోలీసులు తీసుకుంటున్న ఈ చర్యలకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తూర్పులో వెన్నుపోటు దినం నిరసన



ఆరిలోవ, జూన్ 4, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 11, 13 వార్డుల్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని నిర్వహించారు. 11వ వార్డ్ ఆరిలోవ నుండి మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 200 బైకులతో పాటు ఆటోలతో ర్యాలీగా తరలి వెళ్లారు, 13వ వార్డులో పార్టీ సీనియర్ నాయకులు సత్యాల సాగరిక వెంకట్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమములో భాగంగా ఆరిలోవ ఆఖరి బస్ స్టాప్ వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సుమారు 300 బైక్ లతో వెన్నుపోటు దినం ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం కోసం అమలు కాని హామీలు ఇచ్చి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని దుయ్య బట్టారు. 50 సంవత్సరాలకే పెన్షన్, ఇంట్లో ప్రతి స్కూల్ విద్యార్థికి 15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు వంటి సూపర్ సిక్స్ హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేకపోయారన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుడిపాటి విక్టర్, కే శిరీషా, బేతా దుర్గారావు, గోపాల్ పాల్గొన్నారు.

## జూ పార్క్ జాతీయ రహదారిలో కారు దగ్ధం

ఆరిలోవ, జూన్ 4, ప్రభాతవార్త



జూ పార్క్ జాతీయ రహదారిలో ఒక కారు అగ్నికి పూర్తిగా దగ్ధమైంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం నుండి నగరంలోకి ఓ ఆర్మీ ఉద్యోగి తన కుటుంబంతో కలిసి కారులో వస్తుండగా జూ పార్క్ జాతీయ రహదారిలో ఒక్కసారిగా కారు ముందు భాగం నుండి మంటలు వ్యాపించాయి. కారులో నుండి మంటలు ఎగిసి పడటంతో కారు మొత్తం అగ్నికి ఆహుతి అయింది. మంటలు వ్యాపించక ముందే కారులో ఉన్న వారందరూ కారులో నుండి దిగిపోవడంతో ప్రాణాలు కాపాడుకున్నారు. జాతీయ రహదారిలో ఎగిసిపడిన మంటలను చూసి వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆపే ప్రయత్నం చేశారు.

## కళ్యాణోత్సవాలకు పోర్టు వెంకన్న దేవస్థానం ముస్తాబు

విశాఖపట్నం, జూన్ 4,ప్రభాతవార్త



పోర్టు ఏరియాలోని శ్రీ శృంగమణి పర్వతంపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుక్కళ్యాణ మహోత్సవాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ముస్తాబైంది. ఈనెల 6 నుండి 12వ తేదీ వరకు శ్రీవారి కళ్యాణ వేడుకలు ఘనంగా జరుగుతాయని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాసరావు తెలియజేశారు. స్వామివారి కల్యాణోత్సవం 7వ తేదీ సాయంత్రం 7గంటలకు జరుగుతుంది.8వ తేదీ సాయంత్రం 6 గంటలకు గరుడ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ నిర్వహిస్తారు. 9వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పండిత గోష్ఠి మహదాశీర్వచన ఉంటుంది. 10వ తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీ స్వామి వారి తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో పైలెట్ లాంచీలో సముద్రంలో ఊరేగిస్తారు. 11వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు సముద్ర స్నానం,అన్నదానం ఉంటుంది సాయంత్రం 6 గంటలకు చోరోత్సవం,12వ తేదీ సాయంత్రం 6 గంటలకు పుష్పాంజలి సేవ ఉంటుంది. 22వ తేదీన 16రోజుల పండుగ పాలికా విసర్జనంతో ఉత్సవాలు ముగుస్తాయి. శ్రీ స్వామివారి కళ్యాణ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించాలని ఈఓ శ్రీనివాసరావు కోరారు. ఈ ఉత్సవాలను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభిస్తారు.

## వెన్నుపోటు పాలనకి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం!

### 41వార్డులో "వెన్నుపోటు దినం" భారీ ర్యాలీ -కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తిన కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్



విశాఖపట్నం, జూన్ 4,ప్రభాతవార్త

ఏడాది కూటమి వెన్నుపోటు, అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడడానికి సిద్ధంగా ఉన్నారని 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, వైఎస్ఆర్ సీపీ క్లస్టర్ ఇంచార్జ్ కోడిగుడ్ల శ్రీధర్ అన్నారు. జిల్లా అధ్యక్షులు కేకే రాజు ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి 41వ వార్డు నుండి 500 మంది కార్యకర్తలతో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ సమక్షంలో భారీ ర్యాలీ చేపట్టి విజయవంతం చేశారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్‌లు మాట్లాడుతూ అధికారం కోసం అమలు కానీ హామీలు ఇచ్చి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని దుయ్యబట్టారు. 50 సంవత్సరాలకే పెన్షన్, ఇంట్లో ప్రతి స్కూల్ విద్యార్థికి 15000 రూపాయలు, యువతకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు, వంటి సూపర్ సిక్స్ హామీలు ఏ ఒక్కటీ అమలు చెయ్యలేకపోయారన్నారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి సబ్సిడీతో ఇంటింటికి రేషన్ అందించే 9,800 వాహనాలను ఇస్తే వాటిని చంద్రబాబు నిలిపివేసి పరోక్షంగా 60 వేల మందికి పొట్ట కొట్టారన్నారు. జగన్ చేసిన మంచి కనపడకూడదని మళ్లీ పాత విధానాన్ని తీసుకువచ్చి రేషన్ దుకాణాల్లో లైన్లో కాసే విధంగా మహిళల ఆత్మ అభిమానంపై దెబ్బ కొట్టారన్నారు. పాకిస్థాన్‌పై మహిళ సింధూర్ పేరిట చేసిన యుద్ధం భారత్‌లో విజయవంతం అయితే, ఇక్కడ ఆంధ్రప్రదేశ్లో మహిళల ఆత్మవిమానంపై దెబ్బ కొడుతున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని కూడా ప్రజలు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వాన్ని గద్దె దింపాలని చూస్తున్నారన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి సుపరి పాలనను ప్రజలు కోరుకుంటున్నారని కోడిగుడ్ల పూర్ణిమా శ్రీధర్ తెలియజేశారు. రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు వేలంగిని రావు, కుమార్, శ్రీను, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 98 వార్డులో కార్పొరేటర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

సింహాచలం, జూన్ 4, ప్రభాతవార్త



98 వార్డ్‌లో పైడితల్లి అమ్మవారి పండగ సందర్బంగా టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ గంట రవితేజ ప్రారంభించారు. 98వ వార్డ్ కార్పొరేటర్ పి.వి.నరసింహం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వార్డ్ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాసరావు తెలిపారు. కార్పొరేటర్ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న టోర్నమెంట్ పాత అడివివరంలో ఘనంగా ప్రారంభం అయింది. ఈ టోర్నమెంట్‌లో 40 టీం లు పాల్గటున్నాయి అని, సుమారు 13 సంవత్సరములు నుండి ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కార్పొరేటర్ పీవీ నరసింహం తెలిపారు. యువకులకు క్రీడా నైపుణ్యం పెంచేందుకు ప్రతి ఏడాది ఈ మెగా టోర్నీ నిర్వహిస్తున్నట్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంచదార్ల శ్రీనివాసరావు, రాజనాల సత్యారావు, గుసిడి అవినాష్, దాసరి పైడిరాజు, బుర్లే కనకరావు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## చిత్ర సీమకు బాలు గానం అజరామరం



జగదాంబ, జూన్ 4, ప్రభాతవార్త

స్వర్గీయ గాన గంధర్వులు ఎస్‌పి బాల సుబ్రహ్మణ్యం 79వ జయంతి సందర్భంగా దొండపర్తిలో గల ఎస్‌పి బాల సుబ్రహ్మణ్యం అభిమాన సంఘం ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు శర్మ ఒప్టికల్స్ అద్దంకి వాసు, కబడ్డీ శ్రీను, సిబిఐ ఆనంద్, ఇంటీరియల్ మధు, బిల్డర్ రవికాంత్ ఎస్‌పి బాలు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా అద్దంకి వాసు మాట్లాడుతూ ఎస్‌పి బాలు గానం అజరామరం అన్నారు. జీవి రమణ, వెంకీపాగోటి, సాయి మురళీ (జూనియర్ బాలు సతీష్) సూర్యనారాయణ మూర్తి, రాజు, నర్సింగ్ తదితరులు పాల్గొని బీచ్ రోడ్‌లో బాలు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

## శభాష్ ఎస్ఐ భాస్కర్ -తప్పిపోయిన బాలికను క్షణాల్లో తల్లికి అప్పగించిన వైనం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



ఆరేళ్ల చిన్నారి తల్లితో పాటు బయటకు వచ్చింది. బాలిక అదృశ్యం కావడంతో ఫిర్యాదు అందుకున్న కొద్ది క్షణాల్లోనే పీఎంపాలెం ఎస్ఐ భాస్కర్ వెతికి ఆ చిన్నారిని తల్లికి అప్పగించి శభాష్ అనిపించుకున్నారు. పీఎంపాలెం పరిధిలోని వాంబే కాలనీలో నివాసం ఉంటున్న ఓ మహిళ, ఆధార్ కార్డు అప్డేట్ కోసం ఆరేళ్ల చిన్నారి యోగితతో కలిసి బుధవారం మధ్యాహ్నం 12.30 సమయంలో కార్ షెడ్ దగ్గర యూనియన్ బ్యాంక్ కు వెళ్ళారు. కొద్ది సమయం తర్వాత తన వెంట వచ్చిన కుమార్తె యోగిత కనిపించకపోవడంతో ఆందోళనకు గురై 112కు కాల్ చేసి తమ కుమార్తె కిడ్నాప్‌కు గురై ఉంటుందని భావించి స్థానిక పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అక్కడ ఎస్సై భాస్కర్ వెంటనే రంగంలోకి దిగి వెతకడం ప్రారంభించగా బాలిక ఒంటరిగా నడుచుకొని స్టేడియం వద్దకు వెళ్లడాన్ని పరిశీలించి మిస్ అయిన బాలిక యోగితగా గుర్తించారు. వెంటనే తల్లికి సమాచారం అందించి, ఆమెకు ఎస్సై భాస్కర్ యోగితను అప్పగించారు. ఫిర్యాదు చేసిన కొద్ది క్షణాల్లోనే బాలికను గుర్తించి అప్పగించినందుకు ఈ సందర్భంగా ఆమె ఎస్సై భాస్కర్, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి పద్మనాభం తరలివెళ్లిన కార్యకర్తలు



పద్మనాభం, జూన్ 4, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ సిఎం జగన్ ఆదేశాలు మేరకు భీమునిపట్నంలో వైసీపీ ఇనచార్జి మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించే వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి పద్మనాభం మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పద్మనాభం కూడలి నుండి సుమారు ఐదు వందల ఏభై ద్విచక్రవాహనాలపై మండే ఎండలను లెక్కచేయకుండా ఉత్సాహంగా అధిక సంఖ్యలో నాయకులు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు కె.లక్ష్మణరావు, నాయకులు బంగారప్పడు, సత్యనారాయణ, సన్యాసినాయుడు, ఈశ్వరరావు, ఆదిబాబు, శివరామకృష్ణ, చైతన్య, పద్దు, సర్పంచ్ మురళీరాజు పాల్గొన్నారు.

## ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలో కొత్త మైలు రాయి సాధించిన ఎంజిఎం సెవెన్ హిల్స్

జగదాంబ, జూన్ 4, ప్రభాతవర్త



విశాఖపట్నం ఎంజిఎం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డా.సుశాంత్ కుమార్ నేతృత్వంలో రెండు చారిత్రత్మక ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి జాయింట్ రీప్లేస్మెంట్‌లో కీలక ఘట్టాలను సాధించింది. ఆంధ్ర ప్రదేశ్‌లో తొలి సిరామిక్ మోకాలు సంయోజన శస్త్ర చికిత్స. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తికి కుడి మోకాళ్ళో అడ్వాన్స్ స్టేజి 4 పోస్ట్ ట్రామేటిక్ ఆస్ట్రేయోట్రా మాటిక్‌తో బాధపడుతున్న సందర్భంలో ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలి షోల్డర్ రీప్లేస్మెంట్ శస్త్ర చికిత్సను బోలంగిరికి చెందిన సునీల్ కుమార్ బిస్వాల్‌కి షోల్డర్ రీప్లేస్మెంట్ శస్త్ర చికిత్సను నిర్వహించి ఈ కీలక ఘట్టాలను సాధించింది. ఈ విలేఖరుల సమావేశంలో డాక్టర్ అషుతోష్ చందర్ శుడ్, మెడికల్ డైరెక్టర్, సందీప్ కుమార్ లెంక, జిఎమ్ మార్కెటింగ్, అశోక్ పట్నాయక్, డిజిఎమ్, వై.రమేష్ డిజిఎం తదితరులు పాల్గొన్నారు.

## అంతా అయోమయం... ఆందోళనకరం...!

### ఆర్ అండ్ బి స్థలాల గుర్తింపుతో బెంబేలెత్తిపోతున్న వ్యాపారులు



కొయ్యూరు జూన్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొయ్యూరు, రాజేంద్రపా లెం, సింగవరం గ్రామాల్లోని ఆర్ అండ్ బి రోడ్డుకు అటు ఇటు ఉన్న ఆర్ అండ్ బి, ప్రభుత్వ శాఖల స్థలాలను రెవెన్యూ అధికారులు గుర్తిస్తూ, మార్కింగ్ ఇవ్వడంతో వ్యాపారులు బెంబోలెత్తిపో తున్నారు. ఏళ్ల తరబడి ఆ స్థలాలనే నమ్ముకుని ఉన్న, బతుకుతున్న తమను ఉన్నఫలంగా స్థలాల ను ఖాళీ చేసి వెళ్లిపొమ్మంటే తమ బతుకు తెరువు అగమ్య గోచరం, అయోమయంగా మారిపోతుందంటూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అయితే రోడ్డు విస్తరణకు తాము వ్యతిరేకం కాదని, కానీ స్థలాల సేకరణలో వెసులుబాటు కల్పించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిసేందుకు వ్యాపారులంతా సమయుక్త మవుతున్నారు. కాగా బుధవారం మండల కేంద్రంలో జరిగిన స్థలాల గుర్తింపు ప్రక్రియ వద్దకు వచ్చిన డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి, సిబ్బంది, సర్వేయర్లు మాట్లాడుతూ తమకు ఎవరి మీద కక్షలు ఉండవని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఎఫ్ఎంబి ప్రకారం ఆర్ అండ్ బి స్థలాన్ని గుర్తిస్తున్నట్టు తెలిపారు. ఉన్నతాధికారుల తదుపరి ఆదేశాల మేరకు 6(1) నోటీసులు వ్యాపారులకు అందజేయనున్నట్టు ఆయన వివరించారు.




## ప్రతిరోజు 40 నిమిషాలు యోగా చేయండి- ఆరోగ్యంగా జీవించండి

### ఐదు వేల మందితో గిరిజన యోగ -జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

రంపచోడవరం, జూన్ 4, ప్రభాతవార్త



ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు యోగా చేయడం అవసరమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ 40 నిమిషాలు యోగా చేయడం ద్వారా అందరూ ఆరోగ్యంగా జీవించవచ్చని సూచించారు. బుధవారం గంగవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో సుమారు 5,100 మంది గిరిజనులతో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా%శీ%ధ్ర కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వివిధ శాఖల సిబ్బంది, మహిళా సంఘాలు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, డీఎఫ్ఓ రవీంద్ర ధామ, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ జ్యోతి ప్రజ్వలన చేసి యోగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 200 మంది మాస్టర్ యోగా ట్రైనర్ల ద్వారా సుమారు 3000 మంది ట్రైనర్లకు యోగా శిక్షణ అందించామని, వారి ద్వారా ప్రతి సచివాలయ పరిధిలో 50 మందికి ప్రత్యేకంగా యోగ శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజూ కనీసం 40 నిమిషాలు యోగా చేయడం ద్వారా అనేక రకాల శారీరక, మానసిక రుగ్మతల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో యోగా పై అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి సమక్షంలో నిర్వహించనున్న యోగా దినోత్సవంకు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కావాలాన్నారు. శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ, యోగా అనేది ప్రాచీన భారతీయ సంపదగా పేర్కొన్నారు. ఇది మానవ ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైన సాధనమని, ప్రతీ పౌరుడు ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలడని పేర్కొన్నారు. యోగా శిబిరానికి హాజరైనవారు తమ గ్రామాల్లో యోగా పై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.రుక్మాంగదయ్య, వెలుగు ఏపీడీ దేగలయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు అధికారులు పాల్గొన్నారు. ఈ యోగా ఆంధ్ర కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వారపు సంతలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల చర్యలు



చింతపల్లి జూన్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రం చింతపల్లి వారపు సంతలు ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం స్థానిక ఎస్సై ఎం వెంకట రమణ, పోలీసులు సంతకు కేటాయించిన స్థలాలలో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అలాగే హనుమాన్ జంక్షన్ నుండి డిగ్రీ కళాశాల వరకు ఎక్కడ వాహనాలు నిలపకుండా నివారణ చర్యలు చేపట్టారు. సర్వీస్ ఆటోలు భారీ వాహనాలను సంతప్రాంతానికి అనుమతించలేదు. దీంతో కొంతకాలంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతివారం సంతలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండగా వర్తకులు మరియు వాహన చోదకులు సర్వీస్ జీపులు ఆటోల యజమానులు పోలీసులకు సహకరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో సంతలో ఎమర్జెన్సీ వాహనాలైన అంబులెన్సులు వీఐపీల వాహనాలు చిక్కుకుంటున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

## కునుకూరులో మంచినీటి కుళాయిలు ప్రారంభం

కొయ్యూరు, జూన్ 4 ప్రభాతవార్త



మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయితీ కునుకూరు (పీవీటిజి వీధి)గ్రామంలో బుధవారం స్థానిక సర్పంచి సాగిన ముత్యాలమ్మ ఆధ్వర్యంలో కొళాయిలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ-స్వతంత్రం వచ్చి నేటికి కునుకూరు పివీటిజి వీధిలో రక్షిత మంచినీటి సదుపాయం లేక 1కిలో మీటర్ దూరం నుండి కలుషిత ఊటనీటిని సేకరించి, సేవించడం వలన వ్యాధుల బారిన పడి ఎంతోమంది గిరిజనులు అనారోగ్యంతో బాధపడి మరణించడం జరిగిందన్నారు. కాగా సర్పంచి సాగిన ముత్యాలమ్మ, వార్డ్ మెంబర్ సంజీవ్ ప్రత్యేక చొరవ తీసుకొని బేస్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి, బోర్ వెల్ తీయించడం జరిగిందని గ్రామస్తులు అర్థం హర్షం వ్యక్తం చేశారు. అలాగే పంచాయితీ నిధులతో గ్రామానికి డైరెక్ట్ పంపింగ్ ద్వారా 12 కొళాయిలతో రక్షిత మంచినీటి సదుపాయం కల్పించినందున గ్రామస్తులు సర్పంచ్ ముత్యాలమ్మ, వార్డ్ సభ్యులు సంజీవ్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సంజీవ్, సత్యవతి, కునుకూరు అంగన్వాడీ టీచర్, ఆయా, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి : మండల బీజేపీ అధ్యక్షుడు సంపరి శివకుమార్



కొయ్యూరు, జూన్ 4, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు అధ్యక్షతన మండల పదాధికారుల సమావేశాన్ని నిర్వహించారు. శివకుమార్ మాట్లాడుతూ -పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను రూపొందించి అమలుపరుస్తుందన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం దేశ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోది దేనన్నారు. మండలంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా ప్రతి నేత కార్యకర్తగా సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామస్థాయి నుండే పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణ విధి విధానాలపై సభ్యులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు పద్మరాజు (నాని), సన్యాసిరావు, పార్టీ జిల్లా నేతలు మేడిబోయిన చక్రారావు(చిన్న ), గాలి దేముడు శరభయ్య, అర్జున్ రెడ్డి, దారకొండ త్రినాథ్, మండల సహాయ కార్యదర్శి చిన్నిరాజు, నాగేష్, సిద్దు రాజవొమ్మంగి మండల బిజెపి మండల కార్యదర్శి శ్రీను తదితర పలువురు పాల్గొన్నారు.

### కూటమి పాలన ఏడాది పూర్తైన సందర్బంగా

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో జెకె సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 బెడ్ షీట్లు కవర్లు దిండు కవర్లు అందజేత

చింతూరు జూన్ 4 ప్రభాతవార్త




కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తిఅయిన సందర్బంగా చింతూరు ఆరోగ్య సామాజిక కేంద్రంలో బుధవారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగుల బెడ్‌లకు 100 బెడ్ షీట్లు కవర్లు100 పిల్లోకవర్లను ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఆసుపత్రి సూపరిండెంట్ కోటిరెడ్డికి అందజేయడం జరిగింది. రోగులకు బెడ్ షీట్లు పిల్లో కవర్స్ అందుబాటులో సరిపడా లేవని గతంలో జమాల్ ఖాన్ కు కోటిరెడ్డి విన్నవించగా జమాల్ ఖాన్ సానుకూలంగా స్పందించి 100 బెడ్ షీట్ కవర్లు 100 పిల్లో కవర్లు తమ ట్రస్ట్ లోగోతో చేయించి అందజేయడం జరిగింది. గతంలో ఆసుపత్రి ఆవరణలో ట్రస్ట్ ద్వారా లక్షా 50 వేల రూపాయల వ్యయంతో త్రాగునీటి బోరును అడిగిన వెంటనే వేయించడం జరిగింది. అడిగిన వెంటనే స్పందించి ఆసుపత్రికి ఉపయోగపడే వాటిని అందజేయడం పట్ల సూపరిండెంట్ కోటిరెడ్డి ఆసుపత్రి సిబ్బంది జమాల్ ఖాన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి స్టాప్ నర్స్ జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎండి జావేద్, ఎస్ కే రసూల్, మండల నాయకులు ఎండి జహంగీర్, మార్కెట్ కమిటీ సభ్యులు పి.సాల్మన్ రాజు, పాల్గొన్నారు.

# పాడేరులో ఘనంగా కూటమి ప్రభుత్వం

## సుపరి పాలనకు ఏడాది పూర్తి: కేకు కటింగ్.. మందుగుండు కాల్చుతు జనసేన శ్రేణులు సంబరాలు



పాడేరు,జూన్4, ప్రభాతవార్త

సుపరి పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా...పీడ విరగ డై ఏడాది పూర్తయిన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో జనసేన పార్టీ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య ఆద్వర్యంలో సుపరి పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా భారీ ఎత్తున జనసేన శ్రేణులు బుదవారం ఘనంగా జిల్లా వ్యాప్తంగా సంబరాలు నిర్వహించారు. పాడేరు జనసేన పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి మెయిన్ రోడ్డు మీదుగా పాడేరు అంబేద్కర్ జంక్షన్ చేరు కొన్నారు. ఈ ర్యాలీలో పీడ విరగడై ఏడాది ప్లాయి కార్డులను పట్టుకొని నినాదాలు చేస్తూ జంక్షన్ వద్దకు చేరుకున్నారు. ముందుగా ఇంచార్జి డా.గంగులయ్య, పార్టీ నేతలు డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం సుపరిపాలనకు ఏడాది పూర్తి సందర్భంగా భారీ కేకును ఏర్పాటు చేసారు. కెకును ఇంచార్జి గంగులయ్య కట్ చేసి పార్టీ జనసేన నాయకులకు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు సుపరిపాలనకు ఏడాది పురస్కరించుకొని భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి కాల్చుతూ ఘనంగా సంబరాలు జరుపు కున్నారు.ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ వైసిపి పాలన విరగడై ఏడాది పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారని.. అంధకారంలో ఉన్న రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ప్రధాన మంత్రి మోడీ ప్రత్యేక కృతజ్ఞతలు గంగులయ్య తెలిపారు. వెన్నుపోటు కేరాఫ్ అడ్రస్ వైసిపి అన్నారు.సొంత చెల్లిని,అమ్మను అస్తుల్లో వాటా ఎవ్వబడతాడని ఇంట్లో నుంచి గెంటి వేసి వెన్నుపోటు పొడిచిన ఘనత వైఎస్ జగన్దన్నారు. వైసిపి ప్రభుత్వంలో జి ఓ నెంబర్ 3 కొట్టివేసిన రివ్యూ పిటిషన్ కూడా వేయకుండా గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర అన్యాయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగ యువత కోసం మెగా డిఎస్సీ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని దీనిని చూసి వైసిపి ఓర్వలేక పోతున్నారన్నారు. జనసేన పార్టీ నాయకులు పద్మ,బొంకుల దివ్యలత, నందిలి మురళీ కృష్ణ, శివాజీ, ఈశ్వరరావు, నాగేష్, త్రిమూర్తులు, సురేష్, పవన్, రాజు, సుబ్బారావు, జనసేన పార్టీ వీరమహిళకు, జనసైనికులు పాల్గొన్నారు.

# సీలేరులో యోగా ఆంధ్ర శిక్షణ కార్యక్రమం

## యోగ మాసోత్సవ క్యాంపెయిన్ మండల లెవెల్లో మాస్టర్ ట్రైనర్స్‌కి శిక్షణ



చింతపల్లి, జూన్ 4, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర శిక్షణ తరగతులు 16 రోజు సీలేరు సిఆర్పిఎఫ్ 42 బెటాలియన్ క్యాంపులో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. జీకే వీధి మరియు కొయ్యూరు మండలాల యోగా క్యాంపెయిన్ కోఆర్డినేటర్ హోమియో విద్యాధికారి ని డాక్టర్ సుజనా రాయ్, సిఆర్పిఎఫ్ 42 బెటాలియన్ కంపెనీ కమాండెంట్ ఇన్స్పెక్టర్ సీవీ గౌడ, ఇన్స్పెక్టర్ కె ఎస్ కృష్ణ, సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ ఎం త్రినాధ రావు ఆధ్వర్యంలో యోగా గురువు ఏ సత్యనారాయణ యోగా శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హోమియో విద్యాధికారిని డాక్టర్ సృజనా రాయి మాట్లాడుతూ యోగ వల్ల మానసికంగా చాలా ఉపయోగాలు ఉన్నాయని ఒత్తిడిని తగ్గిస్తుందని, అన్ని అవయవాలకు రక్తప్రసరణ బాగా జరిగి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో జరిగే యోగా దినోత్సవం లో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు ఎన్ త్రినాధరావు ,హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రజలకు విముక్తి రోజు అంటూ టీడీపీ నేతలు సంబరాలు

రాజవొమ్మంగి, జూన్ 4, ప్రభాతవార్త



ఆంధ్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టి విలక్షణ తీర్పుని ఇచ్చిన రోజు జూన్ నాలుగో తేదీ అని మాజీ సొసైటీ అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు గణజాల తాతారావు అన్నారు. ఈసందర్భంగా జడ్డంగి గ్రామంలో మూడు రోడ్లు కూడలి వద్ద బాణ సంచాను పేల్చి సంబరాలు చేసుకొన్నారు. ఈసందర్భంగా తాతా రావు మాట్లాడుతూ 2019 – 24 సం.లో వై.యస్.ఆర్.సి.పి. విధ్వంసకర పాలన, విద్రోహ చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. సైకో పాలనకు స్వస్తి చెప్పి కూటమికి పట్టం కట్టరన్నారు. అడ్డతీగలలో వై.యస్.ఆర్.సి.పి ఆందోళన సిగ్గుచేటని అన్నారు. నియోజకవర్గంలో మంచి పాలనను అందిస్తున్న ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, విజయ్ భాస్కర్లను ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల తెలుగుయువత అధ్యక్షుడు బారంగి అనుదీప్, సీనియర్ నాయకులు చెక్కా పండుబాబు, జడ్డంగి నీటి సంఘ చైర్మన్ కాళ్ళకూరి సత్య సుందరరావు (సుందరం)తెలుగు దేశం పార్టీ నాయకులు చవల కుమార్ బాబు, కంఠపురెడ్డి వీరబాబు (శ్రీను),అమీనాబాద్ పార్టీ అధ్యక్షులు గంగిరెడ్ల బుజ్జి, పోసిన బాబురావు,మొండెం రాజుబాబు, సత్తిబాబు, రాటా సోమరాజు, సాగిన చిన్నమ్ములు, బత్తిన లక్ష్మి, నక్కా సీత, తెడ్ల లక్ష్మి, పూజారి సత్యవతి, లారీ ఓనర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు చిలకచర్ల వీరబాబు పాల్గొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు టీడీపీతోనే సాధ్యం

## డిఆర్ డిపో ప్రారంభంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు



కొయ్యూరు, జూన్ 4 ప్రభాతవార్త

మండలాల్లోని కొయ్యూరులో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు.సర్పంచ్ మాకాడ బాలరాజు ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల డిపోను పునర్ ప్రారంభించారు. పంచాయతీలో 65 సంవత్సరములు పైబడిన వృద్ధులు 40 కుటుంబాలు వారి ఇంటింటికి వెళ్లి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ వైసిపి నాయకులు టిడిపి ప్రభుత్వంపై ఎటువంటి విమర్శలు చేయలేక వారు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఎటువంటి వెన్నుపోటు పొడిచారో అవి కూటమి ప్రభుత్వంపై పెట్టాలని చూస్తున్నారు.రాజధాని నిర్మాణం చేయలేక మూడు ముక్కల రాజధానిగా మార్చి భూములు ఇచ్చిన యావత్తు అమరావతి రైతులను వెన్నుపోటు పొడిచింది గొడ్డలి పోటు జగన్ అనీ, గుంతల రోడ్ల రాష్ట్రంగా మార్చింది గొడ్డలి పోటు జగన్,దసలవారీగా మద్యాన్ని నివారిస్తామని చెప్పి కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా సరపర చేస్తూ ఎంతోమంది ప్రజల చావుకు కారణమైన వెన్నుపోటు జగన్ అని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మహిళలను అగౌరవపరిచి కౌరవ సభగా మార్చింది గొడ్డలి పోటు జగన్, వైసిపి అధికారంలోకి రాకముందు పెన్షన్ 3వేలు ఇస్తానని అధికారంలోకి వచ్చాక పెంచుకుంటూ పోతాను అని ప్రజలకు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి జగన్ అని తీవ్రంగా దుయ్యబట్టారు. కాగా రాజేంద్రపాలెంలో సర్పంచ్ పీట సింహాచలం, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, జనసేన నాయకులు సాగిన బుజ్జిబాబు, సిగ్గే భావన సాయి జయంతి, గూడపు శేష రెవెన్యూ అధికారులు డిటి కుమారస్వామి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ ప్రారంభించారు.

# ఈదురుపాలెంలో టీబీపై అవగాహన

పాడేరు,జూన్4, ప్రభాతవార్త

ఈదురుపాలెం ఆరోగ్య కేంద్రం గల ఈదురుపాలెం గ్రామంలో టీవీ 100 రోజుల ప్రోగ్రాం గురించి ప్రతి పంచాయతీ గ్రామాలలో ఎవరైతే రెండు వారాలకు మించి దగ్గు, దగ్గుతోపాటు కఫం, పంపడం రాత్రిపూట జ్వరం రావడం ఆకలి మందగించటం వంటి లక్షణాలు ఉన్నటువంటి ప్రతి గ్రామాలలో కూడా రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల టీవీ ముక్త పంచాయితీ ముక్తాభారత్ కార్యక్రమాన్ని బుదవారం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి కఫం పరీక్షలు చేయించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ జమల్ భాష, పి హెచ్ వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎవరైతే టీబీ లక్షణాలతో బాధపడుతుంటారు వాళ్లందరినీ ప్రతి పంచాయతీలో 104 మెడికల్ క్యాంపు లో కఫం, పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ విభాగం డాక్టర్ సూర్యనారాయణమ్మ,డాక్టర్ రేఖ డాక్టర్ శ్రీను, డాక్టర్ నర్సింగ్, రావు, ఆశ కార్యకర్తలు పి హెచ్ సి సిబ్బంది హాజరయ్యారు.



# శిశు మరణాలపై విచారణ.... పీహెచ్‌సిల్లో సమస్యలు గుర్తింపు

వార్త ప్రభావం





రాజవొమ్మంగి, జూన్ 04, ప్రభాతవార్త

వార్తలో 3వ తేదీన మాతృ మూర్తికి పుట్టెడు దుఃఖం 4వ తేదీన మరో శిశువు మృతి, రెండుకు చేరిన శిశు మరణాలు '' అంటూ వచ్చిన వార్తలపై 5వ తేదీన జిల్లా వైద్యాధికారి జమాల్ భాషా ఆదేశాలతో రంపచోడవరం అడిషనల్ డియంఅండ్ హెచ్. ఓ శిరీష విచారణను నిర్వహించారు. లాగరాయి పీహెచ్ సి పరిధిలో గల మొల్లిమెట్ల గ్రామంలో శిశుమరణంపై తల్లి ఎల్లం శిరీష, తండ్రి రామిరెడ్డిలను విచారించారు. లాగరాయి పీహెచ్ సిలొ ఏప్రిల్ 10న జన్మించిన శిశువు అనారోగ్యం, మార్గమధ్యంలో మృతిపై ఎఎన్ఎమ్, ఆశలు, అంగన్వాడి వర్కర్లు నుండి సమగ్ర నివేదికను లిఖితపూర్వకంగా తీసుకున్నారు. అనంతరం లాగరాయి పీహెచ్ సి లో తనిఖీ చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎందుకు అందుబాటులో ఉంచలేదని అన్నారు. ఆపరేషన్ థియేటర్ లో పరికరాల శుభ్రత లోపం, వినియోగించే విధంగా లేకపోవడంపై అసహనం వ్యక్తం చేసారు. ఆక్సిజన్ సిలిండర్లపై ఆరా తీశారు. లాగరాయి డా. నాగార్జున , యంపిహెచ్ ఓ ప్రసాదరావు, సీహెచ్ ఓ దైవ కృపాచార్యులు, హెల్త్ ఎడ్యుకేటర్లు ఝాన్సీరాణి, సుధాకర్, మణిదీప్, సుబ్బలక్ష్మి, భవాని, మంగరాజు, లక్ష్మమ్మ,ఆశ సత్యవతి, అంగన్వాడి టీచర్ రాజేశ్వరి పాల్గొన్నారు. రాజవొమ్మంగి పీహెచ్ సి నీ తనిఖీ చేశారు. అనంతరం జడ్డంగి పీహెచ్ సిలో వాతంగి గ్రామానికి చెందిన సంపంగి రాఘవ రెండో కాన్పుగా జన్మనిచ్చిన మూడునెలల ఆడశిశువు మృతికి శ్వాస సమస్య కారణమని శిరీష అన్నారు. జడ్డంగి గ్రామ కోడలు అయిన సంపంగి రాఘవ గర్భం దాల్చినపుడు జడ్డంగిలో నమోదు చేసుకుని వాతంగిలో నివాసం ఉండడంతో రెండు ప్రాంతాలకు చెందిన వైద్య సిబ్బంది, ఆశలు, అంగన్వాడీలను విచారించారు. ప్రసవానికి ముందు తరువాత అందించిన సేవలపై విచారణ చేశారు. లిఖిత పూర్వకంగా అందరి నుండి తీసుకొన్నారు వార్డులో చిరిగి ఉన్న బెడ్స్, ఆపరేషన్ థియేటర్, మందుల గదిని పరిశీలించారు. పీహెచ్ సి ఆవరణలో చేతిపంపు, అసంపూర్తి ప్రహరీగోడ, లొదొడ్డి సబ్ సెంటర్ కు మందులు లేకపోవడం వంటి సమస్యలను డా. నాగార్జున అడిషనల్ కు వివరించారు. కాంట్రాక్ట్ వైద్య సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు లేవని సత్యవేణి, కె.పాప, దుర్గ అర్జీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా. నాగార్జున, యంపిహెచ్ఇఓ కె.లక్ష్మణరావు , హెచ్. వి. చిన్నయమ్మ, ఎఎన్ఎమ్ లు లీలావతి, మంగ, ఆశలు అరుణకుమారి, చంద్రకళ, అంగన్వాడీ వర్కరు చింతల కాంతం, హెల్త్ ఎడ్యుకేటర్ ఝాన్సిరాణి, ప్రసాదరావు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

## ఒకే రోజు 3.45 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం : జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

పాడేరు,జూన్4, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ఈనెల 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఒకేరోజు 3.45 లక్షల మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల ఆ రోజు రెండు లక్షల మొక్కలు నాటడానికి కార్యాచరణ రూపొందించామని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒకేరోజు మూడు లక్షల 45 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ సామూహిక మొక్కల పెంపకం కార్యక్రమం వనం-మనం కార్యక్రమంలో భాగంగా, ప్రపంచ థీమ్ "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి"కి అనుగుణంగా, చర్యలు తీసుకోవాలని డివిజనల్ అటవీ అధికారి పి.వి.సందీప్ రెడ్డిని ఆదేశించారు. అటవీ శాఖ తరపున 1,73,000 మొక్కలు నాటాలని, అదే విధంగా అటవీ అభివృద్ధి సంస్థ 86 వేల మొక్కలు, ఐటీడీఏల ప్రాజెక్టు అధికారులు, డ్వామా సంయుక్తంగా 43 వేల మొక్కలు, సబ్ కలెక్టర్లు 17,200 మొక్కలు నాటాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. వనం మనం కార్యక్రమాన్ని అరకు మండలం జయపూర్ రోడ్‌లో గల అరకు పైనరీ వద్ద గురువారం ఉదయం 11.00 గంటలకు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిరుత్సాహపరుస్తూనే పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని సూచించారు. సిల్వర్ ఓక్ వంటి అన్యదేశ జాతుల కంటే దేశీయ జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో ఐటిడిఎ ల ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్లు, అటవీ, డ్వామా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహణ



పాడేరు,జూన్4, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల.దివ్యలత, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి.భీమన్న ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు బుదవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ, అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య పాల్గొన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం, మొండి కోట, ఉభలగరువు గ్రామంలో ముందుగా గ్రామంలో ఉన్న మహిళలు గిరిజన సంప్రదాయాలతో గంగులయ్యకి ఘనంగా ఆహ్వానం పలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి అరాచక పాలనను తరిమికొట్టి ప్రజాసౌమ్య పరిరక్షణకు నాంది పలికి ఏడాది సుపరిపాలన మొదలై ఏడాది... కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా కొణిదెల. పవన్ కళ్యాణ్ ఉపముఖ్యమంత్రి గా కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంలో జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు, జనసేన శ్రేణులందరూ ముగ్గుల పోటీలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జన సేన ఇంచార్జి డా. వంపూరు గంగులయ్య మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలోనే నిలిచిపోయే రోజు అని తెలిపారు.రాక్షస పాలన నుండి విముక్తి కలిగిన రోజు అని ఈ రోజు ప్రత్యేకంగా దీపావళి, సంక్రాంతి పండుగలా ఈ రోజు ప్రత్యేకమైనది వివరణ ఇచ్చారు.. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి వాళ్ళను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జి. మాడుగుల మండల గౌరవ అధ్యక్షులు తెరవాడ. వెంకట రమణ, ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ. హెచ్.అనిల్ కుమార్, జి. మాడుగుల మండల నాయకులు తల్లే. త్రిమూర్తులు, ఉమ్మడి జిల్లా కార్యనిర్వహణ సభ్యులు తాంగుల.రమేష్, ముదిలి. సుబ్బారావు, రాంబాబు, వీరమహిళ గండేరి పార్వతమ్మ, రాంబాబు, కోటిబాబు, పి.ప్రవీణ్ కుమార్, కె.రామానందం జనసేన శ్రేణులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలోని ఆర్ అండ్ బి స్థలాలను ఖాళీ చేయాలని 38 మందికి నోటీసులు

చింతపల్లి జూన్ 4 ప్రభాతవార్త



మండల కేంద్రమైన చింతపల్లిలో ఆర్ అండ్ బి స్థలాలు ఖాళీ చేయాలని రెవెన్యూ అధికారులు బుధవారం 38 మందికి నోటీసులు అందజేశారు. అక్రమంగా కట్టిన కట్టడాలను తక్షణమే తొలగించాలని లేదంటే ఆర్ అండ్ బి ,రెవెన్యూ శాఖ కట్టడాలను తొలగిస్తుందని ఆ నోటీసులో పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు మండల కేంద్రంలో ఆర్ అండ్ బి స్థలాలను ఆక్రమించుకుని దుకాణాలు ఇతర కట్టడాలను తొలగించేందుకు రెవెన్యూ శాఖ చర్యలు చేపడుతుంది. మండల కేంద్రంలో హనుమాన్ జంక్షన్ నుండి డిగ్రీ కళాశాల వరకు 160 మంది వ్యక్తులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టినట్లు రెవెన్యూ శాఖ అధికారులు గుర్తించారు. గత వారంలో అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టగా స్థానిక వర్తకులు, ప్రజాప్రతినిధులు వారం రోజులు సమయం ఇస్తే స్వచ్ఛందంగా తామే తొలగించుకుంటామని విజ్ఞప్తిని చేశారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు రెవెన్యూ అధికారులు వారం రోజులు గడువు ఇచ్చారు. ఇప్పటికే కొంతమంది వర్తకులు ఆర్ అండ్ బి స్థలాల్లో ఏర్పాటు చేసిన దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించుకుంటున్నారు. కొంతమంది ఆర్ అండ్ బి స్థలాలను పూర్తిస్థాయిలో ఖాళీ చేయడం లేదు. నామమాత్రంగా ఖాళీ చేసినట్లుగా ముందు భాగాన్ని తీసిచూపిస్తున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు అక్రమ దారులకు నోటీసులు అందజేస్తున్నారు. మూడు రోజులలో ఆర్ అండ్ బి స్థలాలను ఖాళీ చేయకపోతే కట్టడాలను కూల్చివేస్తామని తహసిల్దార్ టి. రామకృష్ణ నోటీసులో పేర్కొన్నారు. వీఆర్వోలు టీ. పండయ్య, విష్ణు రాజులు స్వయంగా అక్రమ దారుల వద్దకు వెళ్లి నోటీసులు అందజేస్తున్నారు.

# 6న పాడేరు డివిజన్‌లో విద్యుత్ అంతరాయం

పాడేరు, జూన్4, ప్రభాతవార్త

ఈ నెల 6వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు పాడేరు డివిజన్‌లోని జి.కే. వీధి సబ్ స్టేషన్‌లోని ఆర్వీ. నగర్ ఫీడర్ మరమతుల నిమ్ముతం ఆర్వీ నగర్, సిరిబాలా, గూడెం కాలనీ, పుజరిపాకలు తదితర గ్రామాలకు, జి.మాడుగుల సబ్ స్టేషన్ లో కొక్కిరపల్లి ఫీడర్ మరమతుల నిమ్ముతం కొక్కిరపల్లి, లువ్వాసింగి, కొత్తపల్లి, కులుపాడు, వంజరి, గెమ్మెలి, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించి సహకరిం చవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.క్ హెచ్ పాత్రుడు బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, DALAI LALITHA BHAVANI W/O DALAI MURALIDHAR previously called MADDU BHAVANI R/O 59-10-8, REDDY STREET, MALKAPURAM, VIZAG now changed my name from MADDU BHAVANI to DALAI LALITHA BHAVANI Henceforth I will be called as DALAI LALITHA BHAVANI for all purposes. (Ro.No.8861)

★ I, VAKAMULLU SOWNDARYA W/O VAKAMULLU LAKSHMINATH previously called ENDUVA SOUNDARYA R/O 27-19/291, FNO.302 SRI VARSHINI HOMES, APPANNAPALEM, VIZAG now changed my name from ENDUVA SOUNDARYA to VAKAMULLU SOWNDARYA Henceforth I will be called as VAKAMULLU SOWNDARYA for all purposes. (Ro.No.8862)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత చిరునామా: శ్రీ భూపతిరాజు శ్రీనివాసరాజు, తండ్రి : లేటు తిరుపతి రాజు, ఫ్లాట్ నెం.203, బ్లాక్-ఎ, కెఎస్ఆర్ కాంప్లెక్స్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. వేరొక చిరునామా: శ్రీ భూపతిరాజు శ్రీనివాసరాజు, తండ్రి : లేటు తిరుపతి రాజు, ఫ్లాట్ నెం.టిఎఫ్-1, సాయి రత్న ఎన్క్లేవ్, డి.నెం.1-46/14, పి.ఎమ్.పాలెం, విశాఖపట్నం – 530041. శ్రీమతి భూపతిరాజు సుధారాణి, భర్త : భూపతిరాజు శ్రీనివాసరాజు, ఫ్లాట్ నెం.203, బ్లాక్-ఎ, కెఎస్ఆర్ కాంప్లెక్స్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. వేరొక చిరునామా: శ్రీమతి భూపతిరాజు సుధారాణి, భర్త : భూపతిరాజు శ్రీనివాసరాజు, ఫ్లాట్ నెం.టిఎఫ్-1, సాయి రత్న ఎన్క్లేవ్, డి.నెం. 1-46/14, పి.ఎమ్.పాలెం, విశాఖపట్నం – 530041. (SBI Home Loan A/c No - 62114195159)

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.03-02-2025న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 03-02-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.21,60,032/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై వేల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + తేది.04.02.2025 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.10.04.2025న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 16-04-2025న (వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.03-02-2025 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ : విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మధురవాడ గ్రామం, ఎస్.నెం.360లోని సెంట్రల్ ఎక్సైజ్ & ఇతర సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ పేరున ఆమోదించబడిన లే అవుట్ వుడా ఎల్.పి.నెం.15/89 మరియు తేది. 28-12-89, వుడా ఆర్.సి.నెం.4397/86 హెచ్3 యొక్క ప్లాట్ నెం.13 & 14 లోని 533.33 చ॥గ॥లు లేదా 444.441 చ॥మీ॥లు (266.66 + 266.66 చ॥గ॥లు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. మొత్తం స్థలమునకు హద్దులు: తూర్పు : జయరామన్ వీధి, పడమర : ప్లాట్ నెం.6 &7, ఉత్తరం : ప్లాట్ నెం.12, దక్షిణం : 40 అ॥ల వెడల్పు రోడ్డు.

షెడ్యూలు-బి :విస్తీర్ణం 533.33 చ॥గ॥ల మొత్తంలో 266.66 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా మొత్తంలో 66 చ॥గ॥లు లేదా 54.999 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో నిర్మించిన సాయిరత్న ఎన్క్లేవ్ అను పేరు గల భవనం మూడవ అంతస్తు నందు 1600 చ॥అ॥లు ప్లింత్ ఏరియా (కామన్ ఓపెన్ ఏరియాలు మరియు బాల్కనీలు మొ॥ వాటితో సహా), సెల్లార్ ఫ్లోర్ నందు ఎక్స్‌క్లూజివ్ కార్ పార్కింగ్‌తో గల ఫ్లాట్ నెం.1 యావత్తు ఆస్తి. ఫ్లాట్‌నకు హద్దులు: తూర్పు: ఓపెన్ స్పేస్, పడమర : ఓపెన్ స్పేస్, ఉత్తరం : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ స్పేస్.

రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1896/2009, మధురవాడ, విశాఖపట్నం, తేది.13.11.2009 ప్రకారం శ్రీ భూపతిరాజు శ్రీనివాసరాజు గారి పేరున కలదు.

తేది: 04-06-2025 సం/- అధీకృత అధికారి

ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda 117 బ్యాంక్ ఆఫ్ బరోడా

మహారాణిపేట బ్రాంచ్

డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం, ఆం.ప్ర-530020

ఫోన్ : 0891-27406218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

ఋణగ్రహీతలు/హామీదారులకు డిమాండ్ నోటీసు

(సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : M/s శ్రీ వైష్ణవి ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : శ్రీ జనకుల సతీష్, తండ్రి : లేటు లక్ష్మణరావు, డి నెం.3-283/1, గాయత్రి నిలయం, 8వ లేన్, పాత డెయిరీ ఫామ్, ఆదర్శ నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530040.

విషయము: మా బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్ నుండి పొందిన ఋణసౌకర్యాలు గురించి

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిష్టర్ పోస్ట్ ద్వారా తేది.27.05.2025 న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామాకు జారీచేయడమైనది. మేము మీకు పంపిన రిజిష్టర్ నోటీసు యొక్క ఎక్నాలెడ్జ్‌మెంట్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా అందజేయబడలేదు కావున, మేము ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.30.04.2025 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్.పి.ఎ) వర్గీకరించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము తేది.24.05.2025 నాటికి రూ.87,87,953.18 (అక్షరాల ఎనభై ఏడు లక్షల ఎనభై ఏడు వేల తొమ్మిది వందల యాభై మూడు రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే) ప్లస్ వసూలు కాని వడ్డీ రూ.11,02,301.45 (అక్షరాల పదకొండు లక్షల రెండు వేల మూడు వందల ఒక రూపాయి నలభై ఐదు పైసలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ రూ.1,43,491.28 (అక్షరాల ఒక లక్ష నలభై మూడు వేల నాలుగు వందల తొంభై ఒక్క రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) ప్లస్ గడువు ముగిసిన మొత్తం రూ.1,43,745.91 (అక్షరాల ఒక లక్ష నలభై మూడు వేల ఏడు వందల నలభై ఐదు రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే) + తేది.25.05.2025 నుండి వర్తించని వడ్డీతో పాటు చట్టపరమైన మరియు ఇతర ఛార్జీలతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు పేర్కొన్న విధంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: విజయనగరం జిల్లా, భోగాపురం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, భోగాపురం మండలం, రామచంద్రపేట గ్రామ పంచాయితీ, కొంగవానిపాలెం రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నెం.89/1, ఉడా చే ఆమోదించబడిన ఎల్.పి.నెం.27/2015, "నీలాద్రి టౌన్‌షిప్-1" నందు ప్లాట్ నెం. 86 తో ఉన్న విస్తీర్ణం 200 చ॥గ॥లు లేదా 167.25 చ॥మీ॥లులోని స్థలం. హద్దులు : తూర్పు : 40 అ॥ల లే-అవుట్ రోడ్డు, పడమర : ప్లాట్ నెం.81, దక్షిణం : ప్లాట్ నెం.85, ఉత్తరం : ప్లాట్ నెం.87. ప్లాట్ కొలతలు : తూర్పు నుండి పడమర (ఉత్తరం వైపున) : 60 అ॥లు లేదా 18.28 మీటర్లు, తూర్పు నుండి పడమర (దక్షిణం వైపున) : 60 అ॥లు లేదా 18.28 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం (తూర్పు వైపున) : 30 అ॥లు లేదా 9.144 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం (పడమర వైపున) : 30 అ॥లు లేదా 9.144 మీటర్లు.

అమ్మకం డీడ్ డాక్యుమెంట్ నెం.4938/2015 తేది.26.06.2015 ప్రకారం శ్రీ జనకుల సతీష్, తండ్రి : లేటు జనకుల లక్ష్మణ రావు గారి పేరున ఉన్న ఆస్తి.

ఆస్తి నెం.2: తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం సబ్ రిజిస్ట్రార్, అమలాపురం మండలం, ఈదరపల్లి గ్రామ పంచాయితీ, ఈదరపల్లి గ్రామం, జిరాయితీ భూమి ఆర్ ఎస్ నెం.3-1A వద్ద విస్తీర్ణం ఎకరా 1-75 సెంట్లులోని ఎకరా 1-00 సెంట్లులో పడమర వైపున ఎకరా 0-14.28 సెంట్లు లేదా 691.15 చ॥గ॥లు స్థలంలోని నిర్మించిన డోర్ నెం.4-77 తో ఉన్న స్థలంతో పాటు ఆర్‌సిసి భవనం. హద్దులు : తూర్పు : డి మార్క్ షేర్ హోల్డర్ అనగా కొప్పుల భాస్కర రావు గారి భూమి, దక్షిణం : అడపా కృష్ణమూర్తి గారి భూమి, పడమర : బి మార్క్ షేర్ హోల్డర్ అనగా కొప్పుల ధన్వంతరి గారి భూమి, ఉత్తరం : పుంత.

పార్టీషియన్ డీడ్ డాక్యుమెంట్ నెం.2595/2010 తేది.18.05.2010 మరియు ఆ పార్టీషియన్ డీడ్ పేజీ నెం.5లో ప్రస్తావించబడిన శ్రీమతి కొప్పుల శ్రీలక్ష్మి, శ్రీమతి కొప్పుల వెంకట వనితా దేవి మరియు శ్రీమతి కొప్పుల సంతోషి పేర్లలో ఉన్న మొత్తం ఆస్తిలో 'సి' వాటాగా పేర్కొనబడిన ఆస్తి.

తేది : 27.05.2025 సం/- అధీకృత అధికారి

స్థలం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

# వడదెబ్బకు సొమ్మసిల్లిన మాజీ మంత్రి 'బొత్స'

చీపురుపల్లి, జూన్ 4 ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా మోసపూరిత హామీలతో ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని చీపురుపల్లిలో ప్రభుత్వానికి నిరసనగా వెన్నుపోటు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు బొత్స సత్యనారాయణ వెన్నుపోటు కార్యక్రమంలో మాట్లాడుతుండగా స్పృహ కోల్పోయి కిందకు పడిపోయారు. దీంతో అక్కడున్న మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, ఇప్పిలి అనంతం మీసాలు వరహాల నాయుడులతో పాటు అక్కడ ఉన్న నాయకులు బొత్స సత్యనారాయణ



హుటాహుటిన కారులోకి ఎక్కించి హాస్పిటల్‌కి తరలించారు. కాగా అంతకుముందు స్థానిక కొత్త పెట్రోల్ బంక్ నుండి సుమారు కిలోమీటరన్నర మేర మండుటెండలో జరిగిన ర్యాలీలో ఆయన కాలినడకన మూడు రోడ్ల జంక్షన్ వరకు తరలి వెళ్లారు అక్కడ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతుండగా ఒక్కసారిగా బొత్స సత్యనారాయణ కుప్పకూలి పోయారు. స్థానికంగా ప్రభుత్వ డాక్టర్ కుమార్ ప్రథమ చికిత్సల అనంతరం బొత్స సత్యనారాయణను విశాఖపట్నం తరలించారు. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు వివరించాయి.

## 'వరి పంటకు ముందుగా నవధాన్యాల సాగు రైతుకు మేలు'

పాచిపెంట, జూన్ 4 ప్రభాతవార్త: రైతులందరూ వరి పంటకు ముందుగా నవధాన్యాలు సాగు చేసి కలియదున్ని వరి నాట్లు వేసుకుంటే రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. మండలంలో విశ్వనాథపురం గ్రామంలో ప్రకృతి సేద్య ఎల్2 కొండేటి విజయ్ ఆధ్వర్యంలో రైతు కిర్ల ధనుంజయ్ పత్తి సాగుకు ముందుగా వేసిన నవధాన్యాల పంటను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ నవధాన్యాలు అన్ని పంటలకు ముందుగా సాగు చేసుకుని 30 నుండి 40 రోజుల తర్వాత రోటవేటర్ సహాయంతో కలియ దున్నితే భూమిలో సేంద్రీయ కర్బనం పెరుగుతుందని సేంద్రీయ కర్బనాన్ని ఒక్క శాతానికి పెంచగలిగితే రసాయన ఎరువులు పై ఖర్చు గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. ఎన్నో ప్రయోజనాలు ఉన్న ఈ నవధాన్యాల సాగును రైతులు తప్పకుండా చేపట్టాలని కోరారు.

**పాంచాలిలో ప్రకృతి సేద్య గ్రామస్థాయి ప్రణాళిక సమావేశం :**

సిఆర్పి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామస్థాయి ఖరీఫ్ ప్రకృతి వ్యవసాయ ప్రణాళిక సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ గూడపు యుగంధర్ మాట్లాడుతూ ప్రతి రైతు నవధాన్యాలు సాగు చేయాలని కొద్ది మొత్తంలో నైనా ప్రకృతి సాగు చేపట్టాలని ప్రభుత్వం ప్రకృతి సేద్యానికి ఎంతో ప్రాధా న్యత ఇస్తుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

గరివిడి, జూన్ 4 ప్రభాతవార్త : గరివిడి పట్టణంలో ముగ్గురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పంపిణి చేశారు. పట్టణానికి



చెందిన దొడ్డి వెంకట రమణకు లక్షా 17 వేలు, బాసిన సూర్యనారాయణకు లక్షా 17 వేలు, కలగర్ల దేవికా సౌర్యకు మూడు లక్షల 51 వేలు చెక్కులను ఆయన అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి పైకాన్ని మంజూరుకి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు కృషి చేయడం పట్ల బాధిత కుటుంబాలు ఎమ్మెల్యేకు, టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు సారేపాక సురేష్, నాయకులు తూట శ్రీను, శీరపు శ్రీను, గొట్టిముక్కల సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 'సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండేలా ప్రచారం చేపట్టాలి'

గరివిడి, జూన్ 4 ప్రభాతవార్త: సైబర్ నేరాలపై ప్రజలకు మహిళా పోలీసులు విస్తృత ప్రచారం చేపట్టాలని చీపురుపల్లి సిఐ శంకర్రావు సూచించారు. గరివిడి పోలీసు స్టేషన్‌లో మహిళాపోలీసులతో బుధవారం సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వలన కలిగే



దుష్పరిణామాలు యువతకు వివరించాలన్నారు. ఆస్తి నేరాలు, రాజకీయ నేరాలపై నిఘా పెట్టాలని ఆయన తెలిపారు. సమావేశంలో గరివిడి ఎస్.ఐ. బి.లోకేశ్వరరావు పాల్గొన్నారు.

## హనుమాన్ అవార్డులకు ఎంపికైన 'గరివిడి' పౌరాణిక పద్య నాటకం

గరివిడి, జూన్ 4 ప్రభాతవార్త: అభినయ ఆర్ట్స్ హనుమ అవార్డ్స్ 25వ వేడుకలకి పౌరాణిక పద్య నాటక విభాగంలో గరివిడి కళాకారులు పాత్రదారులుగా ఉన్న ఆది కవి నన్నయ్య భట్టు పద్యనాటకం ఎంపికైంది. ఈ మేరకు నిర్వాహకులు కళాకారులకు ఎంపిక సమాచారం అందించారు. ఆది కవి నన్నయ భట్టు నాటకంలో గరివిడి కళాకారులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు యజ్జిపురపు సత్యం,పైడి నాయుడు, వి.వి.ఎస్.ఎన్. గుప్తాలు పాత్రదారులుగా ఉన్నారు. జులై 19 నుండి 27 వరకు మహతి కళాక్షేత్రం లో పోటీలు జరుగనున్నాయి. గరివిడి కళాకారులు పాత్రధారులుగా ఉన్న ఆదికవి నన్నయ్య భట్టు నాటకం జాతీయ నాటకం పోటీలకు ఎంపికవ్వడం పట్ల కళాకారులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గరివిడిలో ఘనంగా ఎస్పీ బాలు జయంతి

గరివిడి, జూన్ 4 ప్రభాతవార్త : గరివిడి సహాయ్ పార్కులో గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. సహాయ స్వచ్ఛంద సంస్థ



ఆధ్వర్యంలో నిర్వహించిన బాలు జయంతి వేడుకల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్.ఎమ్.ఎస్. ఫ్లెరో అల్లాయిస్ పరిశ్రమ యూనిట్ హెడ్ వాకాద గోపి సహాయ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీను, గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీను బాలు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బాలు ప్రతిభను వక్తలు కీర్తించారు. కార్యక్రమంలో సహాయ్ ప్రతినిధులు ఏ.సత్య శ్రీనివాస్, బమ్మిడి కార్తీక్, సూర్యనారాయణ, రాంబాబు,ఎన్.శ్రీనివాస్, పి.కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా సహాయ్ సంస్థకు విశేష సేవలందించిన మాజీ రెడ్క్రాస్ డైరెక్టర్ వలిరెడ్డి లక్ష్మణకు ఈ సందర్భంగా దుశ్శాలువతో సత్కరించి సేవలను కొనియాడారు.

## 'వేసవి శిక్షణ తరగతులు విద్యార్థులకు వరంలా నిలుస్తాయి'

గరివిడి, జూన్ 4 ప్రభాతవార్త : వేసవి సెలవుల్లో అందిస్తున్న శిక్షణ తరగతులు విద్యార్థులకు వరంలా నిలుస్తాయని రిటైర్డ్ ఉపాధ్యాయులు వివిఎస్ఎన్ గుప్తా అన్నారు. స్థానిక శాఖాగ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా బుధవారం ఆయన విద్యార్థులకు గణితం, తెలుగుపై బోధన చేశారు. పలు మెళకువలు తెలిపారు.



కార్యక్రమంలో శాఖాగ్రంధాలయ అధికారి ఎం.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలను పరిశీలించిన ఆర్డీఓ



గరివిడి, జూన్ 4 ప్రభాతవార్త: గరివిడి పట్టణంలోని పలు నిత్యావసర సరుకుల పంపిణీ దుకాణాలను చీపురుపల్లి ఆర్డీవో బి.ఆశయ్య పరిశీలించారు. రేషన్ సరకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే 65 ఏళ్ల పైబడిన వృద్ధులు ఇంటికి రేషన్ సరకులు అందించే విధానాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గరివిడి తహశీల్దార్ చింత బంగార్రాజు, పౌర సరఫరాల ఉప తహసీల్దార్ మీసాల శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కంది అప్పుతరావు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏడాది'



చీపురుపల్లి, జూన్ 4 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏడాదికాలం పట్టిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు అన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జి వేసినగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గద్దె బాబురావు హాజరై కూటమి పాలనపై ప్రశంసలు జల్లు కురిపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గవిడి నాగరాజు, రౌతు కామ నాయుడు, రౌతు నారాయణరావు, జనసేన వీర మహిళలు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: బొబ్బిలి రూరల్ సిఐ



రామభద్రపురం, జూన్ 4 ప్రభాతవార్త : సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు అన్నారు. మండల పరిధిలోని శిష్ట సీతారాంపురం గ్రామంలో బుధవారం సాయంత్రం సంకల్పం కార్యక్రమంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలపై దాడుల విషయంలో కూడా నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.

## సంక్షేమం, అభివృద్ధి దిశగా 'కూటమి' ప్రభుత్వ పాలన: ఎమ్మెల్యే నాగమాధవి

నెల్లిమర్ల, జూన్ 4 ప్రభాతవార్త: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సంక్షేమం, అభివృద్ధి దిశగా సాగుతోందని ఎమ్మెల్యే లోకం నాగమాదవి అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఎంఎల్ఎ నాగమాధవి ఎంఎల్ఎగా విజయం సాధించి ఏడాది పూర్తయిన సందర్భంగా జనసేన ఆధ్వర్యంలో బుధవారం నెల్లిమర్లలో నిర్వహించిన విజయోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా అవినీతి రహిత పాలన అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నెల్లిమర్లలో గతంలో వైసిపి ప్రభుత్వం 1631 మంది పేదలకు కొండవాలు ప్రాంతం చూపించి కనీసం అప్పగించలేక పోయిందని విమర్శించారు. ఈ స్థలం చదును చేసి లబ్దిదారులకు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందుకోసం గృహ నిర్మాణశాఖ మంత్రిని నిధులు అడిగానని, నిధులు రాగానే చదును పనులు ప్రారంభమవుతాయని అన్నారు. విజయోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఆమె చేతుల మీదుగా బహమతులను అందజేశారు. నెల్లిమర్ల రెల్లి వీధికి చెందిన పలువురు పేదలకు ఎంఎల్ఎ చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. జనసేన నాయకుడు లోకం ప్రసాద్, చనమల్లు వెంకటరమణ, ఛైర్‌పర్సన్ బంగారు సరోజిని, రవ్వా నాని, అప్పికొండ రవికుమార్, జనా ప్రసాద్, బంటుపల్లి వాసుదేవరావు, తుమ్మి లక్ష్మీరాజ్యం, అయ్యప్పరెడ్డి, పలిశెట్టి దొరబాబు, మజ్జి రాంబాబు, బంగారు శంకరరావు బంగారు బాను ప్రకాష్, కరుమజ్జి గోవిందరావు, ఎం.ఎం.నాయుడు, పాండ్రంకి సత్యనారాయణ. ఎడ్ల గోవిందరావు, పతివాడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు'కు గురయ్యామని ప్రజలు గుర్తించారు: మాజీ ఎమ్మెల్యే 'కడుబండి'

శృంగవరపుకోట, జూన్ 4 ప్రభాతవార్త: 'కూటమి' ప్రభుత్వ పాలనలో తాము వెన్నుపోటుకు గురయ్యామని రాష్ట్ర ప్రజలు గుర్తించారని తాము ఎంతో నమ్మకంగా ఓటు వేస్తే ఈ ప్రభుత్వం తమను ఘోరాతి ఘోరంగా వెన్నుపోటు పొడిచిందని తీవ్రమైన బాధలో



ఉన్నారని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఎస్ కోట మండల కేంద్రంలో నియోజకవర్గ వైసిపి పార్టీ శ్రేణులతో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకొని అక్కడ డిప్యూటీ ఎమ్మార్వో మూర్తికి వినతిపత్రం ఇచ్చారు.నేతలు శోభ హైమావతి. వాకాడ రాంబాబు. మోపాడ కుమార్. షేక్ రెహమాన్. జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డు సభ్యులు వైసిపి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వేపాడ, జూన్ 4 ప్రభాతవార్త: వేపాడ విద్యుత్ ఉపకేంద్రం 11 కె వి లైన్లో బల్లంకి ఫీడర్ నిర్వహణ పనులు నిర్వహిస్తున్నామని, ఆ మేరకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచీ మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ను నిలిపివేస్తున్నట్లు ఇ.పి.డి.సి.ఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్ బాబు తెలిపారు. ఎం సింగవరం, బల్లంకి, బానాది, కెఆర్ పేట, కుమ్మపల్లి, నరసన్నపేట, నీలకంఠరాజపురం, చినగుడిపాల, పెదగుడిపాల, భర్తవానిపాలెం, రాయుడుపేట, బక్కు నాయుడు పేట, నల్లబిల్లి, సంజీవమెట్ట, గ్రామాలుకి విద్యుత్ అంతరాయము కలుగుతుందని , ఆయా గ్రామాల వినియోగదారులంతా సహకరించాలని ఆయన కోరారు.

## 'వెన్నుపోటు'కు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు: 'బొడ్డేడ'

కురుపాం, జూన్ 4 ప్రభాతవార్త: వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాదరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి చేసుకొని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి ప్రజలకు వెన్నుపోటు పొడిచిన



సందర్భంగా వైసీపీ అధిష్టానం పిలుపుమేరకు నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో వైసీపీ ప్రజా ప్రతినిధులు బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దూకేశ్వర ఆలయం నుంచి తహిసిల్దార్ కార్యాలయం వరకు వైసీపీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి తహిసిల్దార్ ఎం.రవణమ్మకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వినతిపత్రం అందించారు. ఎంపీపీలు శెట్టి పద్మావతి, కుంబరిక దీనమయ్య శెట్టి శ్యామల, జడ్పిటిసిలు జి.సుజాత, ఎం.శశికళ, జడ్పీ కో ఆప్షన్ షేక్ నిషార్, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, మండల కో ఆప్షన్ షేక్ జిలాని, వైసీపీ మైనార్టీ సంయుక్త రాష్ట్ర కార్యదర్శి షేక్ నూరుళ్ళ, మండల కన్వీనర్లు,వైసిపి సర్పంచ్లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు' పాలనను సాగనంపాలి'


పార్వతీపురం, జూన్ 4 ప్రభాతవార్త: వైసిపి అధినేత వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన వైసిపి శ్రేణులు, ప్రజల సమక్షంలో కూటమి ప్రభుత్వం వెన్నుపోటు దినం భారీ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా



ప్రజలను మోసం చేస్తుందని, సూపర్ సిక్స్ హామీలు, మ్యానిఫెస్టోలో 143 హామీలు అమలు చేయలేదని అన్నారు. అనంతరం స్థానిక వైఎస్ఆర్ కూడలి వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ నిరసన కార్యక్రమంతో పాటు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయమని కోరుతూ సబ్ కలెక్టర్ ఎస్ఎస్ శోభికకు వినతిపత్రం సమర్పించారు.

## మోసకారి 'కూటమి' ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే 'బొత్స' విమర్శ

గజపతినగరం, జూన్ 4 ప్రభాతవార్త: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయకుండా, ప్రజలను మోసం చేసిందని తాజా మాజీ శాసనసభ్యులు, వైకాపా నేత బొత్స అప్పలనరసయ్య విమర్శించారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అప్పల నరసయ్య



ఆధ్వర్యంలో బుధవారం గజపతినగరంలో 'వెన్నుపోటు దినం' పేరిట నిరసన కార్యక్రమాన్ని వైకాపా చేపట్టింది. స్థానిక వైకాపా పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ జాతీయ రహదారి, నాలుగు రోడ్ల జంక్షన్, సిమ్మెంటు రోడ్డు, బజారు వీధుల గుండా ఎమ్మార్వో కార్యాలయం వరకు సాగింది. అనంతరం తహశీల్దార్ రత్నకుమార్‌కు తమ వినతి పత్రాన్ని అప్పల నరసయ్య ఆధ్వర్యంలో వైకాపా నాయకులు అందజేశారు. ఎంపీపీలు బెల్లాన జ్ఞానదీపిక, చల్ల చ్నల్ల నాయుడు, సింహాద్రి అప్పలనాయుడు, జడ్పిటిసి గార తౌడు, రౌతు రాజేశ్వరి, వర్రీ నరసింహమూర్తి, పీర్ బండి జైహింద్ కుమార్, నారాయణ మూర్తి రాజు, ముత్యాల నాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు దినం' విజయవంతం

విజయనగరం, జూన్ 4 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేయటాన్ని నిరసిస్తూ బుధవారం తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమం విజయనగరం నియోజకవర్గంలో విజయవంతంగా జరిగింది. స్థానిక సీఎంఆర్ జంక్షన్ నుంచి ఎన్‌సీఎస్ థియేటర్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచి మీదుగా తహశీల్దార్ వరకు పార్టీ శ్రేణులతో కలిసి నిరసన ర్యాలీ చేపట్టిన అనంతరం ఇన్‌ఛార్జి తహశీల్దార్‌కు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.



కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఎంపీపీ మామిడి.అప్పలనాయుడు, జెడ్పీటీసీ కెల్ల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగంరెడ్డి బంగారునాయుడు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బొద్దాన అప్పారావు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గదుల సత్యలత, మండల పార్టీ అధ్యక్షుడు కెల్ల త్రినా ద్, పలు డివిజన్‌లకు చెందిన కార్పొరేటర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయనగరం వార్త

## పార్వతీపురం మన్యం

## 'వెన్నుపోటు'కు చిరునామా వైకాపా: ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, జూన్4, ప్రభాతవార్త: వెన్నుపోటు, గొడ్డలి పోటు పేటెంట్ జగన్మోహన్ రెడ్డిదేనని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకొని లక్ష కోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి, వైసిపి పార్టీని స్థాపించిన జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు గురించి



మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో ఇక వైసీపీ పార్టీని నమ్మే పరిస్థితి లేదని ప్రజలు స్పష్టంగా 11 తో తీర్పు ఇచ్చారని అన్నారు. రాబోయే కాలంలో సూపర్ సిక్స్ హామీలు అమలు అయిపోయిన తర్వాత వైయస్సార్ పార్టీ పేరు చెప్పడానికి కూడా ప్రజలు ఇష్టపడని అన్నారు. వైసిపి పార్టీ ప్రజలను ఒక్క అవకాశం అడిగిందని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి దుష్ప్రచారాలు తిప్పి కొట్టి అభివృద్ధి సంక్షేమంను నిలబెట్టుకోవాలి అని అన్నారు. టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## రాష్టానికి మంచి రోజులొచ్చాయి: మాజీ మంత్రి పడాల అరుణ

గజపతినగరం, జూన్ 4 ప్రభాతవార్త: ఏడాది క్రితం రాక్షస పాలన చెర నుంచి రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని జనసేన పిఎసి సభ్యురాలు, మాజీ మంత్రి పడాల అరుణ అన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై పడాల అరుణ ఆధ్వర్యంలో బుధవారం గజపతినగరంలో సంబరాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ



కళాశాల ప్రాంగణంలో ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సాయంత్రం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. జనసేన మండల అధ్యక్షులు మునకాల జగన్నాథరావు, రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం ప్రాజెక్టు కమిటీ డైరెక్టర్ తాళ్లపూడి సౌమిత్రి త్రివేది, ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, దత్తిరాజేరు మండల అధ్యక్షులు చప్ప అప్పారావు, మండల లక్ష్మనాయుడు, గేదల చంద్రశేఖర్, దాసరి యశ్వంత్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు' చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య: చిన్నప్పనాయుడు

బొబ్బిలి. జూన్ 4 ప్రభాతవార్త : వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు వెన్న తోటి పెట్టిన విద్యగా అభివర్ణించిన మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట చిన్నప్ప నాయుడు అభివర్ణించారు. నియోజకవర్గస్థాయిలో



రాష్ట్రస్థాయిలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు చేపట్టిన వెన్నుపోటు కార్యక్రమానికి బొబ్బిలి నియోజకవర్గస్థాయి మాజీ ఎమ్మెల్యేతో పాటు జిల్లా వైయస్సార్సీపి పార్టీ నాయకులు, జనరల్ సెక్రెటరీ ఎస్ వేణుగోపాల్ నాయుడు, వైయస్సార్సీపి బొబ్బిలి మండల అధ్యక్షులు ఎస్.లక్ష్మితో పాటు మండల పట్టణ పార్టీ నాయకులతో పాటు నాలుగు మండలాల నుంచి వచ్చిన వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు. జడ్పీటీసీలు ఎంపీపీలు వైసీపీ పార్టీ క్రింద పై స్థాయి నాయకులు 10,000 మందితో భారీ ర్యాలీ ఏర్పాటు చేసి స్థానిక ఎమ్మార్వోకి తెలుగుదేశం పార్టీలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

## సబ్సిడీపై పశువుల దాణా పంపిణీ

కురుపాం, జూన్ 4 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సబ్సిడీ పైన పశువుల దాణాను ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి పంపిణీ చేశారు. బుధవారం ఇటిక గ్రామంలో పాడి రైతులకు దాణాను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1110 రూపాయల విలువ చేసే 50 కిలోల ఈ దాణా బస్తా పాడి రైతులకు కూటమి ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై 555



రూపాయలకే అందించారు. ఎంపీపీ బొంగు సురేష్, టీడీపీ నాయకులు డొంకాడ రామకృష్ణ, నందివాడ కృష్ణ బాబు ,మూడడ్ల సత్యంనాయుడు, పల్లా రాంబాబు, గురానా శ్రీరామూర్తి నాయుడు, జోగి భుజంగారావు, కూటమి నాయుకులు, మండల పశువైద్యాధికారి డా. నందివాడ మునికుమార్ బాబు, పశువైద్య సిబ్బంది, లబ్ధిదారులు, పాడిరైతులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. జియ్యమ్మవలసలో జరిగిన టి.బి ముక్త్ భారత్ అభియాన్అవును మనం టి.బి ని అంతం చేయగలం అనే అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు.

## భూత, భవిష్యత్, వర్తమానాలపై అవగాహన


రామభద్రపురం, జూన్ 4 ప్రభాతవార్త: బుధవారం శాఖా గ్రంధాలయం రామభద్రపురంలో వేసవి విజ్ఞాన తరగతుల కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థినీ విద్యార్థులు పుస్తక పఠనం చేయడం జరిగింది. తదుపరి ఇంగ్లీష్‌లో ఎలా మాట్లాడాలి? మరియు భూత, భవిష్యత్, వర్తమాన కాలాల గురించి వాటితో వాక్యం ఎలా పూరించాలో? మొదలగు వాటి గురించి వివరించడం



జరిగింది. అనంతరం విద్యార్థుల శారీరక ఉల్లాసానికి వాలీ బాల్,మెదడుకు పదును పెట్టే కారమ్స్, లూడో, వైకుంఠ పాళీ వంటి ఆటలు ఆడించడం జరిగింది.

## 'వెన్నుపోటు దినం' నిర్వహించిన వైకాపా

సాలూరు, జూన్ 4 ప్రభాతవార్త : వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వెన్నుపోటు దినం ర్యాలీ జనాలను చూస్తే టిడిపి అండ్ కో నాయకులకు ఖచ్చితంగా గుండె పోటు



వస్తుందని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. బుధవారం ఉదయం ఆయన నివాసం వద్దకు నియోజకవర్గ వైసీపీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అభిమానులు వేలాదిగా చేరుకుని భారీ ర్యాలీగా బయలుదేరి జై జగన్ అలాగే రాజన్నదొర నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. బహిరంగ సభ తర్వాత ఎమ్మార్వో కార్యాల యానికి ర్యాలీగా వెళ్లి రాజన్నదొరచేతుల మీదుగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఎప్పుడు అమలు చేస్తారో అని క్లారిటీ ఇవ్వాలని వినపత్రం అందించారు. చైర్ పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, రంగునాయుడు, శ్రీనివాసనాయుడు, అప్పలనాయుడు, గిరి రఘు, పిరిడి రామకృష్ణ, రెడ్డి పద్మావతి, దండిఅనంత కుమారి,శ్రీనివాసరావు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.


## సాంబరాజు కుటుంబానికి ఎమ్మెల్యే కళా వెంకట్రావు పరామర్శ

గుర్ల, జూన్ 4 ప్రభాతవార్త: మండలంలో కెల్ల గ్రామంలో కులుకులూరి సాంబమూర్తి రాజు ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బుధవారం చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు గ్రామాన్ని సందర్శించి సాంబరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



మండల నేతలు వెన్నెల సన్యాసినయుడు గొర్లె రాము నాయుడు, సంచాన సన్యాసినాయుడు, మండల అప్పలనాయుడు, కెల్ల గోవిందు తదితర నేతలు పాల్గొన్నారు.

## 'ఏడాది స్త్రీ నిధి ద్వారా రుణాలు లక్ష్యం రూ.4.50 కోట్లు'



పాచిపెంట, జూన్ 4 ప్రభాతవార్త: పాచిపెంట మండలం మహిళా సంఘాలు సభ్యులు జీవనోపాధి కల్పనకు కోసం స్త్రీ నిధి పథకంలో రూ.4.50 కోట్లు రుణాలు మంజూరు చెయ్యడానికి లక్ష్యంగా నిర్ణయించామని మన్యం జిల్లా స్త్రీ నిధి ఎంజిఎం కామరాజు తెలిపారు. బుధవారం పాచిపెంట వెలుగు కార్యాలయంలో సీసీలకు, విఓఏలకు సమావేశం నిర్వహించారు. ఒక సంగమంలో రూ.50 వేలు చొప్పున 10 మందికి రూ.5 లక్షలు అప్పులు మంజూరు చేయవచ్చు అన్నారు. సిబ్బంది ప్రాజెక్ట్ నిర్ణయించిన లక్ష్యాలు చేరుకోవడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.

శ్రీకాకుళం వార్త



# 'జనసేన' ఆధ్వర్యంలో 'కూటమి' ఏడాది పాలన సంబరాలు

ఇచ్ఛాపురం, జూన్ 4 ప్రభాతవార్తం కూటమి ప్రభుత్వం ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. జనసేన నాయకులు దాసరి రాజు ఆధ్వర్యంలో బస్టాండ్‌లో ముగ్గుల పోటీ నిర్వహించారు. అనంతరం సాయంత్రం బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, దుర్గాశి నీలవేణి, డొక్కరి ఈశ్వరి, దూగాన దివాకర్, దాసరి శేఖర్, రోకళ్ల భాస్కర్, కర్రి నాగరాజు, కలియా గౌడో, రుక్మంగధర్, రఘు, బీన ప్రదీప్, రంజిత్, శ్యామ్, నవీన్, బన్నీ, ఓంకార్, మంగ సురేష్, దుంగు భాస్కర్, సంజయ్‌రౌళో, సంతోష్, సతీష్, జోగారావు, శ్రీను, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




## మలేరియా జ్వరాలపై ప్రత్యేక దృష్టి సారించండి

### -జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ

సీతంపేట, జూన్ 4 ప్రభాతవార్త: సీతంపేట మండలంలో మలేరియా జ్వరాలు వ్యాప్తి చెందకుండా వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా మలేరియా నివారణ అధికారి సత్యనారాయణ స్పష్టం చేశారు. మంగళవారం మండలంలో నిర్వహిస్తున్న వసతి గృహాల్లో దోమల నివారణ సంబంధించి



ఐఆర్‌ఎస్ స్ప్రేయింగ్ నిర్వహణ ఎలా చేపడుతున్నారా అనే దానిపై స్థానిక గురుకుల రెసిడెన్సి జూనియర్ కళాశాలలో నిర్వహించే స్ప్రేయింగ్‌ను పరిశీలించారు. వసతి గృహాల్లో స్ప్రేయింగ్ చేసేటప్పుడు అన్ని రూములు క్రమం తప్పకుండా స్ప్రేయింగ్ చేయాలన్నారు. అదే విధంగా ధోనిభాయ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ నమోదవుతున్న మలేరియా కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి మలేరియా కేసుకు సంబంధించి రక్త నమూనాలు సేకరించి వారికి అవసరమైన వైద్యం అందజేయాలన్నారు. పూర్తిస్థాయిలో మలేరియా మందులు కొరత లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా కన్సల్టెంట్ శ్రీకాంత్. సబ్ యూనిట్ అధికారి జే.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## వీరఘట్టం పిహెచ్‌సిలో పెరుగుతున్న ప్రసవాల సంఖ్య

వీరఘట్టం, జూన్ 4 ప్రభాతవార్త: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజురోజుకు గర్భిణీల ప్రసవాల సంఖ్య పెరుగుతున్నట్లు స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి జి.ప్రదీప్ కుమార్ విలేకరులకు తెలిపారు. బుధవారం పిహెచ్‌సిలో గాయత్రి, రమణమ్మ, సావిత్రి మూడు ప్రసవాలను చేసినట్లు ఆయన



తెలిపారు. గడిచిన మూడు రోజులలో 8 ప్రసవాలు చేసినట్లు ఆయన వెల్లడించారు. పై ప్రసవాలలో తనతోపాటు స్టాఫ్ నర్స్ కామేశ్వరి మరియు నాగమణి మరియు భాగ్యరాధ, శిరీష, ఏఎన్‌ఎం ఉమా స్వరాజ్యం, హెల్పర్ గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 'కూటమి' ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి: వైకాపా ఇన్‌చార్జి 'చింతాడ'

ఆమదాలవలస, జూన్ 4 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ చింతా రవికుమార్ అన్నారు. బుధవారం కూటమి ప్రభుత్వంపై వెన్నుపోటు కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ కార్యాలయం నుంచి నేరుగా ర్యాలీగా వెళ్లి తహశీల్దార్



కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 147 హామీలతో పాటు సూపర్ సిక్స్ అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రజలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఒక్క హామీ అమలు చేయబడలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా పేదల జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా విజయం తథ్యమని అన్నారు. అంతకు ముందు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి రమేష్ కుమార్, దుంపల శ్యామలరావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, అప్పలనాయుడు, బొడ్డేపల్లి పద్మజ, నియోజవర్గం ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, వైయస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం' విజయవంతం



కోటబొమ్మాళి, జూన్ 4, ప్రభాతవార్త: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి పిలుపు మేరకు టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్‌తో కలిసి బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతీ ఒక్క వైఎస్సార్‌సీపీ శ్రేణులకు, అభిమానులకు మండల పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు ప్రత్యేక ధన్యవాదులు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడు ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని, జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు ఇచ్చిన హామీలకు మోసపోయిన ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలని ఆయన తెలిపారు. వైకాపా పార్టీ ఎప్పుడు ప్రజాసమస్యలపై పోరాడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



కేబినెట్ సమావేశం: బుధవారం సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు, హాజరైన మంత్రులు, అధికారులు

## ఆగస్టు 15లోగా 15 లక్షల 'బంగారు కుటుంబాలు' దత్తత

అమరావతి, జూన్ 4, ప్రభాతవార్త : జీరో పావరీన పీ4 లక్ష్యంలో భాగంగా ఈ ఏడాది ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో 15 లక్షల కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా



-మరింత వేగవంతంగా 'మార్గదర్శి' నమోదు
-అధికారులకు లక్ష్యం నిర్దేశించిన సిఎం చంద్రబాబు
-రాజధాని భూసేకరణ పీ4కు కేస్ స్టడీగా పేర్కొన్న సిఎం
ఇప్పటి వరకు 70 వేల కుటుంబాలకు పీ4 సాయం

చూడాలని సిఎం చంద్రబాబునాయుడు అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన మార్గదర్శి రిజిస్ట్రేషన్, దత్తత ప్రక్రియ వేగవంతం చేయాలని చెప్పారు. నాడు ఆర్థిక సంస్కరణల తర్వాత చేపట్టిన పిపిపి విధానానికి కొనసాగింపుగానే నేడు పీ4 విధానం తీసుకువచ్చామని అన్నారు. బుధవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో జీరో పావర్టీ పీ4పై సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. స్మార్ట్ ఎపి ఫౌండేషన్‌ను స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌గా మార్చాలని నిర్దేశించారు. అమరావతి పీ4కి కేస్ స్టడీగా నిలుస్తుందని, రాజధాని నిర్మాణంలో 29 వేల మంది రైతులను భగస్వాములను చేయటం ద్వారా వారికి సంపద సృష్టి

## ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిన రోజు జూన్ 4

అమరావతి, జూన్ 4, ప్రభాతవార్త: ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఈ సర్వ ప్రత్యేక రోజున మనం ప్రజాస్వామ్యానికి నాంది పలికిన మహత్తర ఘట్టాన్ని గుర్తుచేసుకుంటున్నామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజాస్వామ్యానికి మార్గదర్శకంగా నిలిచిన రోజు అని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వ తపన, ప్రజల మద్దతుతో ఏర్పడిన విశ్వాసం విజయాల వనరుగా మారిందన్నారు. ఇది కేవలం పాలన కాదని, ఇది ఒక శ్రద్ధ ఒక సంకల్పం అని అన్నారు. ఒక ప్రజాపోరాటం ఫలితం అని వ్యాఖ్యానించారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం అభివృద్ధి, సమగ్ర ప్రగతి, ఆర్థిక పురోగతి, పారదర్శక పాలనతోఅనేక విజయాలను సాధించిందని అన్నారు. ఈఏడాది ప్రజల విశ్వాసానికి తగిన విధంగా రాష్ట్ర పున: నిర్మాణానికి ప్రభుత్వం పూనుకుందని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగించేందుకు ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుందన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిన రోజని అన్నారు. ఇది కేవలం 'కూటమి' ప్రభుత్వానికి పట్టం కట్టిన రోజు మాత్రమే కాదని, జన సామాన్యానికి సేవ చేయాలనే సంకల్పానికి స్వరం ఇచ్చిన రోజని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## 'కూటమి' పాలనలోనే ప్రజలకు సుపరిపాలన: 'జనసేన' ఇన్‌చార్జి 'పేడాడ'

ఆముదాలవలస, జూన్ 4 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏర్పడి ప్రజలకు సుపరిపాలన అందించి ఏడాది అయ్యిందని ఇది కూటమి ప్రభుత్వానికి విజయమని జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహనరావు అన్నారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మహిళలతో భారీ స్థాయిలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ



సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. సంక్రాంతి దీపావళి కలబోసిన వేడుకని అన్నారు. ఏపీలో అరాచక పాలన సాగించిన వైసీపీ పార్టీని రాష్ట్ర ప్రజల తరిమివేసి ఏడాది పూర్తయిందని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న చిన్నారులకు, మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఇంచార్జ్ పేడాడ సూరపనాయుడు, జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు, సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షులు పైడి మురళీమోహనరావు, ఎలకల రమణ, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు దినం' పాటించిన వైకాపా

నరసన్నపేట, జూన్ 4 ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నరసన్నపేటలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. బుధవారం నరసన్నపేటలో వైసిపి సమన్వయకర్త ధర్మాన కృష్ణ చైతన్య ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ



కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం నరసన్నపేట తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

## ఆంధ్ర రాష్ట్రంలో పండుగ వాతావరణం: 'జనసేన' నేత రాజేష్

కవిటి, జూన్ 4 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 సంవత్సరంలో జరిగే ఎలక్షన్‌లో విజయం సాధించి విజయకేతనం ఎగరేసిన ఎన్డీఏ కుటమీ ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సరం పూర్తి చేసుకున్న తరుణంలో ఆంధ్ర రాష్ట్రంలో పండగ వాతావరణం ఈరోజు చూడబోతున్న ప్రతి మండలములోనూ గ్రామపంచాయతీలోనూ ముంగిట్లో ముగ్గులు వేసి పండగ జరుపుకోవాలని



జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బుధవారం కవిటి మండలంలో జనసేన పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి లోళ్ల రాజేష్ ఆధ్వర్యంలో కళ్యాణి స్కూల్ ప్రాంగణం వద్ద విద్యార్థులు ముగ్గులు పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసి బహుమతులు అందుకున్నారు. పండగ వాతావరణంలో పాల్గొన్నందుకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జనసేన పార్టీ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం దీపారాధన దీపావళి పండగ జరుపుకునే విధంగా సాయంత్రం 6 గంటలకు బాణాసంచా కాల్చి దీపావళి జరుపుకుంటున్న జనసేన నాయకులు లోళ్ల రాజేష్ మరియు కార్యకర్తలు నాయకులు వీర మహిళలు. ఈ కార్యక్రమలో జనసేన పార్టీ నాయకులు, ఇచ్ఛాపురం మండల నాయకులు చీకటి కృష్ణయ్య, కవిటి మండలం నాయకులు ప్రశాంత్, బైపల్లి దాలయ్య, కిరణ్, సోంపేట మండల నాయకులు పెద్దింటి రవీంద్ర వర్ధన్, వెంకట్, ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

## కేశవరావు కుటుంబసభ్యులకు పరామర్శ

కోటబొమ్మాళి, జూన్ 4 ప్రభాతవార్త: మండలం జీయన్నపేట గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఇటీవల పోలీసులు కాల్పులలో మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులకు బుధవారం జీయన్నపేటలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పరామర్శించారు. ఈ



సందర్భంగా కేశవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పలువురు కేశవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరాడ రమేష్, కూన సూర్యం, బలగ సూర్యారావు, బోనెల యల్లయ్య, మోడి భాస్కర్ రెడ్డి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురంలో 'వెన్నుపోటు దినం'

ఇచ్ఛాపురం, జూన్ 4 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనతో ప్రజలకు నయవంచన చేసి వెన్నుపోటు పొడించిందని వైఎస్సార్ సీపీ నాయకులు ధ్వజమెత్తారు. పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గస్థాయి వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టి తహశీల్దార్ కార్యాలయం డిప్యూటీ తహశీల్దార్ శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్




కాంగ్రెస్‌పార్టీ జిల్లా పరిశీలకులు కుంభా రవిబాబు, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ డీసీసీబీ ఉపాధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలకరాజ్యలక్ష్మి, నియోజకవర్గ యువజన అధ్యక్షులు నర్తు ప్రేమ్‌కుమార్ యాదవ్, ఎంపీపీ బోర పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఖద్దరులో 'టింబక్టు వీవ్స్' మహిళలు !

**మల్లెపూవు తెల్లదనం వేడికి ఉపశమనం మనసు మెచ్చే మెత్తదనం..చలివేళ వెచ్చని కవచం పొందూరు ఖద్దరు అనగానే ఈ ఉపమానాలన్నీ గుర్తురావాల్సిందే! రాజసానికి ప్రతీకే..** అందుకే ఎంతోమంది రాజకీయ నాయకులు, తారల నేస్తంగానూ వెలుగొందింది. శ్రీకాకుళానికే మకుటమైన ఈ నేత ఇప్పుడు అనంతపురంలోనూ సిద్ధమవుతోంది. ఆదరణ కరవైన మహిళలకు ఉపాధినిస్తోంది. కొన్ని దశాబ్దాల క్రితం దేశంలో అందరూ నూలు వడించి దుస్తులను తయారుచేసుకునేవారు. బ్రిటిష్‌వారు అడుగుపెట్టాక వివిధ రకాల వస్త్రాలకు ఆదరణ పెరిగింది. నేటి తరంలో కూడా ఎన్ని రకాల దుస్తులున్నా ఆరోగ్యం, పర్యావరణంపై ప్రేమ లాంటి కారణాలతో సహజ ఖాదీ వస్త్రాల కోసం వెతుకుతోంది. దీన్నే



గమనించింది టింబక్టు కలెక్టివ్' సంస్థ. అనంతపురం జిల్లా చెన్నేకొత్తపల్లి వారి గ్రామాల్లో కుటుంబ సభ్యుల ఆదరణకు నోచుకోని, సమాజంలో హేళనకు గురవుతున్నారు. పూట గడవని స్థితిలో ఉన్న మహిళలను ఎంపిక చేసింది. వారికి 2007 నుంచి నేతలో శిక్షణనిచ్చింది. పూర్తయ్యాక ఆ మహిళలంతా 2011లో టింబక్టు భవానీ చేనేత సంఘంగా ఏర్పడ్డారు. ముడి నూలు, సహజ రంగులు, పర్యావరణహిత సాంకేతికతను అనుసరిస్తూ మగ్గాలపై పత్తి ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. చీరలు, దుప్పట్లు, చొక్కాలు, పంచెలు ఇలా పలు రకాలుగా తయారు చేసి, 'టింబక్టు వీవ్స్' పేరుతో విక్రయిస్తున్నారు. సహజ సిద్ధమైన 'టింబక్టు వీవ్స్' పేరిట విక్రయిస్తున్నారు. సహజ సిద్ధమైన వస్త్రాలతో ఆర్థిక ప్రగతివైపు అడుగులు వేస్తున్నారు. తయారు చేయాల్సిన డిజైన్లపై ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పిస్తున్నారు సంస్థ ప్రతినిధులు. ఆసక్తి ఉన్న మహిళలకు చేర్చుకొని శిక్షణనీ కొనసాగిస్తున్నారు. కావాల్సిన ముడినూలును పొందూరు నుంచి తెప్పిస్తున్నారు. దాన్ని పలు విధాలుగా శుభ్రపరిచి... చెట్లు, ఆకులు, బెరళ్లు, కాయలు, పండ్ల వంటి వాటితో తయారు చేసి రంగులు అద్దుతారు. తరవాత మగ్గంపై వస్త్రాలను నేస్తారు. దుస్తులుగానూ రూపొంది స్తున్నారు. చంటి పిల్లలకోసమూ ప్రత్యేక దుస్తులు, టవళ్లు, దుప్పట్లను తయారుచేస్తున్నారు. వీటిని వివిధ పట్టణాలు, నగరాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి సంఘ మహిళల విక్రయిస్తున్నారు. ముడినూలు దిగుమతి నుంచి వస్త్రాలు విక్రయించడం వరకు అన్నీ వీళ్లే చూసుకుంటారు. గతంలో వ్యవసాయ పనులకు వెళ్లేదాన్ని. కుటుంబమంతా కష్టపడినా పూట గడిచేది కాదు. తెలిసినవాళ్ల ద్వారా 2017లో చేనేత సంఘంలో చేరాను. పని నేర్పడమే కాదు, ఆత్మస్థైర్యాన్నీ అందించారు టింబక్టు ప్రతినిధులు. ఇప్పుడు పిల్లలను చక్కగా చదివించుకుంటున్నా. మహిళలం అంతా సంఘటితంగా సాగడం గొప్పగా అనిపిస్తుంది అని చెబుతారు రాజేశ్వరి. మరో సభ్యురాలు చంద్రకళ... 'కూలీ పనులకు వెళ్లేదాన్ని. పనులు లభించని రోజుల్లో కుటుంబ పోషణ కష్టమయ్యేది. ఇప్పుడు నేత పనితో నెలకు రూ.13500 వేతనం అందుకుంటున్నా. వస్త్రాల తయారీ మాత్రమే కాదు, మధ్యవర్తులు లేకుండా మేమే మార్కెటింగ్ చేసుకుంటున్నాం. ఇక్కడ అందరం సమానమే. భేదాభిప్రాయాలకు చోటివ్వం అంటారు.

# ప్రధాని మెచ్చిన రిషిక



**గ్రామీణ నేపథ్యం... మధ్యతరగతి కుటుంబం... గోగాడ రిషిక కలలకు ఇవేమీ అడ్డంకులు కాలేదు. కళల్లో రాణించాలంటే పట్టుదల, అమ్మ చెప్పిన మాటలే ఆమెకిప్పుడు. జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టాయి. ప్రధాని మోదీ ప్రసంగాలు అందుకునేలా చేశాయి. తాజాగా ముంబయిలో జరిగిన అంతరంగ ఉత్సవాల్లో వేలమందితో పోటీపడి బంగారు పతకాన్ని గెలుచుకున్న రిషిక అంతరంగమిది.**

మాది విజయనగరం దగ్గర ఎస్.కోట. ప్రస్తుతం విశాఖలోని కేంద్రీయ విద్యాలయంలో 12వ తరగతి చదువుతోంది. నాన్న అప్పారావు ప్రైవేటు కళాశాలలో గుమాస్తాగా పనిచేస్తున్నారు. అమ్మ బి. రామలక్ష్మి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్. ఇంట్లో ఎవరికీ సంగీతం, నాట్య రంగంతో సంబంధం లేదు. కానీ నాకు డాన్స్ అంటే ఇష్టం. దాన్ని గుర్తించి అమ్మే నాకు శిక్షణ ఇప్పించింది. తన ప్రోత్సాహంతోనే ఎనిమిదేళ్ల వయసు నుంచి కూచిపూడి నేర్చుకుంటున్నా. మొదట్లో రోజూ శిక్షణ తీసుకునేదాన్ని. కానీ ఇప్పుడు చదువునీ, నృత్యాన్నీ సమన్వయంతో వారానికి నాలుగు సాయంత్రాలు దీనికి కేటాయిస్తున్నా. ఇది నాకు వ్యాపకం మాత్రమే కాదు.. ఒత్తిడికి మంత్రం కూడా. అవకాశం అలా.. విశాఖ క్లాస్టర్ స్థాయిలో జరిగిన పోటీల్లో విజయం సాధించింది. తర్వాత హైదరాబాద్‌లో రీజియన్ లెవెల్లో పాల్గొన్నా... జాతీయ స్థాయికి ఎంపికయ్యా. ఢిల్లీ కళా ఉత్సవాల్లో పాల్గొని బంగారు పతకం సాధించాను. దీనితో దేశ రాజధానిలో గుర్తింపు లభించింది. దీని ద్వారానే విద్యార్థులతో ప్రధాని మోదీ ముఖాముఖి నిర్వహించే 'పరీక్షా పై చర్చా' కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కింది. అందులో నా ప్రత్యేక నృత్య ప్రదర్శనను ఏర్పాటు చేశారు. అక్కడ ప్రధాని మోదీ బాగా చేశావు అని



ప్రశంసించడం మరచిపోలేను. చదువు కుంటూ, నృత్యరీతులపై అధ్యయనం చేయడమే నా లక్ష్యం. బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో జరిగిన కూచిపూడి జాతీయ పోటీల్లో నృత్య ప్రయాగ్ అవార్డు సాధించా. మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ ఆధ్వర్యంలో 2023లో రూట్స్ టు రూట్స్ సాంస్కృతిక నృత్య విభాగంలో రెండో స్థానంలో నిలిచా. 2019లో ఆల్ ఇండియా ఇంటర్ స్కూల్ పోటీల్లో ప్రతిభా అవార్డును గెలుచుకున్నా.

ఫ్యాషన్ ఫ్యాషన్

# కెంపుల అందం కొత్తగా..









అమ్మమ్మల కాలంలో ఓ వెలుగు వెలిగిన కెంపులు, తెల్ల రాళ్ల నగలు గుర్తున్నాయా? నిన్న మొన్నటి వరకూ వీటిని ఓల్డ్ ఫ్యాషన్ అని చిన్న చూపు చూశాం. కానీ, కాలంతోపాటు అభిరుచులూ మారిపోతాయి కదా! అలా కాలచక్రం గిర్రున తిరిగొచ్చింది. ఇప్పుడు మళ్లీ వీటి హవా మొదలైంది. ముఖ్యంగా ఇవి జత కట్టి మరీ చూపరులను కట్టిపడేస్తున్నాయి. అందుకే, ఇటు సంప్రదాయ వేడుకలైనా, అటు ప్యూజన్ పార్టీలైనా రూబీవైట్ స్టోన్స్ చేసిన కాంబినేషన్‌కే మా ఓటు అంటోంది యువతరం. సింపుల్ చోకర్‌లు, గాజులు మొదలగునవి... కళాత్మకంగా తీర్చిదిద్దిన పూలు, లతలతో డిజైన్ చేసిన నెక్లెస్‌లు, ఉంగరాలు, హారాలు ఒకటేమిటి అన్నింటా వీటిపై చేయి. మరి ఇంకెందుకాలస్యం... వీటిని ఎంచుకుని ధరించి మురిసిపోవడమే తరువాయి.

బాగా ఉన్నాయి కదూ!











# బద్ధకాన్ని తగ్గించే ఆసనం



అశ్వం అంటే గుర్రం.. సంచలం అంటే కదలడం. ఈ ఆసనం వేయడం వల్ల తొడల నుంచి ఛాతీ భాగం వరకు శరీరం దృఢత్వాన్ని సంతరించుకుంటుంది. మెదడూ చురుగ్గా మారుతుంది. ఇందుకోసం..నిటారుగా నిలబడి శరీరాన్ని ముందుకు వంచాలి. రెండు చేతులను పాదాలకు ఇరువైపులా ఆనిస్తూ.. కుడికాలిని వీలైనంత వెనకకు చాపి, నేలపై ఆనించాలి. ఎడమమోకాలిని మాత్రం ఫొటోలో చూపిన విధంగా చేతులకు సమాంతరంగా ఉంచాలి. శరీర బరువు రెండు చేతులూ, కుడికాలిపై సమానంగా పడేలా చూసుకోవాలి. చివరిగా తలను కొంతపైకి ఎత్తి వెనకకు వాల్చి నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ, కంటి చూపును రెండు కనుబొమల మధ్య నిలిపి ఉంచాలి. ఈ భంగిమలో ఇరవై సెకన్లపాటు ఉండాలి. మకరాసనంలో కాసేపు విశ్రాంతి తీసుకుని, మరోవైపు ప్రయత్నించాలి. చివరిగా శవాసనంలో విశ్రాంతి తీసుకోవాలి. బద్ధకం, అలసట, నీరసం వంటివి దూరం అవుతాయి. సయాటికా, నెలసరి సమస్యలు, ఉన్నవారికి ఈ ఆసనం బాగా పనిచేస్తుంది. వాతపు నొప్పులను దూరం చేస్తుంది. మోకాళ్ల సర్జరీలూ, మెడకు గాయాలైనవారు, ప్రెగ్నెన్సీ సమయంలోనూ ఈ ఆసనానికి దూరంగా ఉండాలి. దీంతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఆకుకూరలు, కాయగూరలను ఎక్కువ తీసుకోవాలి. చిలగడదుంప, డ్రైఫ్రూట్స్, నట్స్.. వంట వాటిలో ఇవి ఎక్కువ ఉంటాయి. చల్లటి ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలి.

## చెలి చిట్కా

- వేపపూత బెల్లం కొంచెం ఉప్పు కారం వేసి కొద్దిగా నీరు కలిపినూరండి పచ్చడిలా ఆహారములో తింటే కడుపులో క్రిములో పోవడమేకాక జీర్ణశక్తిని కలిగించి ఆకలిని పుట్టిస్తుంది.
- అన్నం మెత్తబడినపుడు కొద్దిగా క్యారెట్‌కోరు వేయండి. పొడిపొడిగా ఉంటుంది.

# వ్యాధినిరోధక శక్తినిచ్చే బెల్లం !



శీతలంలో బెల్లానికి మించిన దివ్యౌషధం మరొకటి ఉండదేమో! వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉండే ఈ కాలంలో బెల్లం వ్యాధులు రాకుండా అడ్డుకుంటుంది. శ్వాసకోశ ఇబ్బందులు రాకుండా ఉండేందుకూ ఉపకరిస్తుంది.

- బెల్లం శరీరంలోని వ్యర్థాలను బయటకు నెట్టేస్తుంది. కాలేయంపై భారం పడకుండా చేస్తుంది. అందుకే భోజనం తర్వాత ఒక చిన్నబెల్లం ముక్క తింటే మంచిదనేది.
- జలుబు దగ్గువంటివి చికాకు పెట్టే రోజులివి. ఆ సమస్య నుంచి ఉపశమన పొందాలంటే టిలో పంచదారకు బదులు బెల్లాన్ని వాడి చూడండి.
- బెల్లానికి రక్తాన్ని శుద్ధి చేసే గుణం ఉంది. రోజూ ఓ చిన్నముక్క తింటే రక్తంలోని దోషాలు తొలగిపోతాయి. బిపిని అదుపులో ఉంచుతుంది.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు రక్తహీనతను తగ్గించి, ఇన్‌ఫెక్షన్లను దరిచేరకుండా చూస్తాయి. కీళ్లనొప్పులు రాకుండా ఉంటాయి.
- ఫ్యాక్టరీలు, కాలుషియం ఎక్కువగా ఉండే చోట్ల పనిచేసేవాళ్లు బెల్లాన్ని తింటే ఊపిరితిత్తుల్లో ఉన్న వ్యర్థాలు బయటకు పోయి శరీరానికి మేలు జరుగుతుంది.
- నెలసరి రోజుల్లో తీవ్రమైన కడుపునొప్పితో బాధపడేవారు రోజూ బెల్లం తింటే నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది.

# వ్యథ దృక్పథం మార్చుకోండి




**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి సైకాలజిస్టు**

**ప్రశ్న** : నా వయస్సు 45 సంవత్సరాలు. నిత్యం నాలో ప్రతికూల భావాలు చెలరేగుతుంటాయి. మా బంధువులు అందరికంటే మాకు ఆస్తి పాస్తులు ఆధాయం తక్కువ. మా వారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నప్పటికి వచ్చే జీతం ఖర్చులకే చాలడం లేదు. మాకు ఇద్దరు అమ్మాయిలు పెద్దమ్మాయి బి.టెక్, చిన్నమ్మాయి ఇంటర్ చదువుతున్నది. ఇప్పటి వరకు వారికోసం పదిగ్రాముల బంగారం కూడ కొనలేదు. భవిష్యత్తులో వారికి మంచి సంబంధాలు చూసిపెళ్ళి చేయడం కూడ కష్టమే. నేను డిగ్రీ వరకు చదివినా ఉద్యోగం చేయకుండా గృహిణిగా మిగిలిపోయాను. మా కాలనీలో కొందరు మహిళలు ఒంటి నిండా నగలు ధరించి పెళ్ళిళ్ళు పేరంటాళ్లకు వస్తుంటారు. అలాంటి సమయంలో కొంత బాధకలుగుతుంది. నేను దురదృష్టవంతురాలినని బాధ కలుగుతుంది. సంపాదన చేతకాని నా భర్త మీద కోపం వస్తుంది. ఇలా ఆలోచించడం తప్పని అనిపించినా ఆపుకోలేక పోతున్నాను. యోగ, ధ్యానం సాధన చేసే ఇలాంటి ఆలోచనలు తగ్గిపోతాయని నా స్నేహితురాలు ఒకామె చెప్పారు. దీనితో గత పదిహేను రోజులుగా ఒక యోగ కేంద్రంలో ఆసనాలు సాధన చేస్తున్నాను. దీనివల్ల రాత్రుల్లో ముందుకంటే బాగా నిద్రపడుతున్నది. మానసిక ఆందోళన, ఒత్తిడికూడా తగ్గింది. అయితే ఆలోచనలు మాత్రం అలాగే ఉన్నాయి. దీనితో తగిన ఆందోళన, ఒత్తిడి మళ్లీ పెరుగుతున్నది. ధ్యానం చేసే సమయంలో ఆలోచనలు నియంత్రించుకోమని గురువు చెప్పారు. అయినా కళ్ళు మూసుకున్నప్పటికి ప్రతికూల భావాలు మనసులో మెదలుతున్నాయి. విసుగు, చిరాకు కోపం అలాగే ఉంది. మరొక స్నేహితురాలి సలహాతో డాక్టరును కలసి పరీక్షలు చేయించాను. రక్తపోటు మధుమేహం బార్డర్‌లో ఉందని చెప్పారు. అనవసర ఆలోచనలు తగ్గించుకుని, యోగ, ధ్యానం సాధన చేయమని సలహా ఇచ్చారు. ఇంకొద్ది రోజులు చూసి మార్పు రాకపోతే సైకియాట్రిస్టును కలసి మందులు వాడమని చెప్పారు. ఈ దశలో నాలో కలిగే ప్రతికూల భావాలు తగ్గించుకునే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, విశాఖపట్నం.**



**జవాబు** : అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. ప్రతికూల ఆలోచనలు భయం, ఆందోళన, ఒత్తిడికి కారణంగా పరిణమిస్తాయి. ప్రతికూల భావాలకు దృక్పథంలో లోపం కారణం అనవచ్చు. ఆశలు, ఆకాంక్షలు, లక్ష్యాలు, ఆలోచనలు, ప్రవర్తన లాంటి పలు అంశాలకు దృక్పథమే మూలం. పెంపకం, పెరిగిన వాతావరణం, జ్ఞానం, అనుభవం, హార్మోన్లు తదితర అంశాలు దృక్పథాన్ని ప్రభావితం చేస్తుంటాయి. మనం ఎంత వద్దనుకున్నా, కాదనుకున్నా పరిసరాలు, హార్మోన్లు మన మనసుపై స్వారీ చేస్తాయి. మనకు ప్రతికూల పరిస్థితులు ఎదురుకాగానే ఒత్తిడి కలిగించే హార్మోన్లు విడుదల అవుతాయి. దీనితో శారీరక మానసిక స్థితిలో మార్పులు వస్తాయి. అయితే నడక, వ్యాయామాలు, యోగ, ధ్యానం వల్ల ఉపశమనం కలుగుతుంది. అయితే పరిస్థితులను బట్టి మళ్లీ సమస్య మొదలవుతుంది. పొంగుతున్న పాలపై కొన్ని నీళ్ల చిలకరిస్తే పొంగు తగ్గుతుంది. కద్ది సేపటికి క్రింద ఉన్న మంటవల్ల మళ్లీ పాలు పొంగుతాయి. మంట తగ్గించినా, మంట ఆర్పేసిన పాలు పొంగవు. యోగ, ధ్యానం, వ్యాయామాలు పొంగే పాలపై నీళ్ళు చల్లినట్టుగా భావించాలి. అయితే దృక్పథం మార్చుకుని, వివేకం పెంచుకోవడం ద్వారా మంట ఆర్పేసినట్టు అవుతుంది. కాబట్టి ముందు మీరు వాస్తవికంగా మీ సమస్యలను విశ్లేషించండి. సామాజిక దృష్టికోణంతో పరిశీలించండి. ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించండి. సానుకూల పరిస్థితులను సృష్టించుకోండి మొత్తంగా దృక్పథం మార్చుకుంటే ప్రతికూల ఆలోచనలు అగ్గిపోతాయి.

# సాయిని దర్శించగా..





ఆధ్యాత్మికం

గణపతి **డోండ్ కదం కుటుంబంలో** సహా నాసిక్‌నుండి మన్మాడ్ పోతున్నాడు షిరిడీలో సాయిని దర్శించాలని. ఆ రైలు పెట్టెలో వీరు తప్ప మరెవ్వరూ లేరు. అడవి గుండా పోతోంది రైలు. భిల్లులు ఒకరి తరువాత ఒకరు పరుగెత్తిరైలు ఎక్కారు ప్రయాణికులను దోచుకోవటానికి వారు దొంగలని ఆ కుటుంబానికి తెలియదు. గణపతి భక్త మార్గ ప్రదీప్‌ను పెద్దగా చదువుతున్నాడు, భజనలు కూడా చేయసాగాడు, వచ్చిన వారు కూడా భజనలో పాలుపంచుకుంటారని. అయిదు నిమిషాలు గడిచాయి. ఆ భిల్లులు అందరూ ఒకరి తర్వాత ఒకరు ఎవరో తరుముతున్నట్లు రైలు దిగి పారిపోయారు. ఏమి జరిగిందో గణపతికి అర్థంకాక వెనుతిరిగి చూడగా ఒక ఫకీరు గంభీరంగా కూర్చుని ఉన్నాడు. ఎక్కేముందులేని ఫకీరు ఇప్పుడు ఎలా వచ్చినట్లు? అని ఆరశ్చర్యపోయాడు. మరలా చూడగా ఫకీరు అక్కడలేదు. ఇదంతా కల కాదు కదా? అని ఆశ్చర్యపోయాడు గణపతి. షిరిడీ చేరి సాయిని దర్శించగా సాయి క్షేమంగా ప్రయాణించారా? అని అడిగాడు. అప్పుడు అవగతమైంది గణపతికి సాయియే ఆ ఫకీరుని. ఇది సాయి మహా సమాధికి పూర్వం జరిగిన లీలఅహమ్మదాబాద్ నివాసి రతి చిమన్‌లాల్‌కు మే 22, 1948న జరిగిన సంఘటన. ఆయన ఇంకా మరి కొంతమంది స్నేహితులతో అహమ్మదాబాద్ పోవటానికి రైలు ఎక్కారు పేకాడుతూ మాట్లాడుకుంటున్నారు. రైలు నిజాం ప్రాంతం దాటింది. గుల్బర్గా చేరింది. రతిలాల్ మెదడులో ఆందోళన మొదలైంది. భారత దేశమంతా విభజన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఆ ప్రదేశమంతా తీవ్రవాద కార్యకలాపాలకు కేంద్రం. తోటి వారితో ఏదో ప్రమాదం జరగబోతోందని చెప్పాడు. అందరూ నవ్వారు.కాని రతిలాల్ సాయి నామ సమస్మరణ ప్రారంభించాడు. అరగంట గడచింది. రైలు గాణుగాపూర్ చేరింది. సాయుధులైన గుంపు ప్రయాణికులను దోచుకోవటం ప్రారంభించింది. రతీలాల్ మాత్రం సాయి నామ స్మరణ ఆపకుండా చేయసాగాడు. ఎక్కడి నుండో ఒక పఠాన్ వచ్చి రతిలాల్ పెట్టే ముందు నిలబడ్డాడు. దోపిడీ దారులెవరు అతనితో తలపడ లేదు. రైలు కదలి షోలాపూర్ చేరింది. రతీలాల్ ఉన్న కంపార్టుమెంటు తప్ప మిగిలిన కంపార్టుమెంట్లలోని వారు ఫిర్యాదు చేశారు దోపిడీ గురించి. ఇక ఆ పఠాన్ ఎవరు? ఇంకెవరు సాయియే! అనే మాట కేవలం రతిలాల్‌దే కాదు, వారందరిది కూడా! సాయి ప్రయాణములలో కూడా మనను కాపాడు గాక !

- యం.పి.సాయినాథ్

# 'షష్టిపూర్తి' టీమ్‌కు మ్యూజిక్ మాస్ట్రో అభినందనలు



షష్టిపూర్తి చిత్రానికి ఇంత క్రేజు, గుర్తింపు లభించడానికి ప్రధాన కారణం ఇళయరాజా. ఆయన ప్రోత్సాహాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. ఇదే ఊపుతో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్‌లో మరిన్ని మంచి సినిమాలు తీస్తాను. హీరోగా, నిర్మాతగా చాలా వృద్ధిలోకి వస్తావని ఆయన నన్ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఇంతకన్నా నాకేం కావాలి అని సంబరపడి పోయారు రూపేష్. నటకిరీటి డా.రాజేంద్ర ప్రసాద్, అర్చన, రూపేశ్, ఆకాంక్ష ప్రధాన పాత్రల్లో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్ పై రూపేశ్ నిర్మించిన చిత్రం షష్టిపూర్తి. పవన్ ప్రభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదలై, ప్రజాదరణ పొందుతోంది. ఇళయరాజా పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఉదయం చెన్నై వెళ్లి మరీ ఇళయరాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసింది షష్టిపూర్తి బృందం. డా.రాజేంద్ర ప్రసాద్, ఇళయరాజాకు పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంలో డా.రాజేంద్ర ప్రసాద్ ఏప్రిల్ 1 విడుదల, ప్రేమించు పెళ్ళాడు చిత్రాల్లోని పాటల్ని పాడితే, బాగా పాడుతున్నావ్ ప్రసాద్ అని మెచ్చుకున్నారు. ఇళయరాజా గంటసేపు రాజేంద్ర ప్రసాద్, రూపేష్, పవన్ ప్రభ, పాటల రచయిత చైతన్య ప్రసాద్, కెమెరామెన్ రామ్‌తో ముచ్చటించి, షష్టిపూర్తి లాంటి మంచి ప్రయత్నం చేసినందుకు అభినందించారు.

# 6న 'ప్రీ-లుక్' ఫస్ట్ లుక్

బన్నీ వాస్ వర్క్స్‌తో కలిసి నవతరం నిర్మాణ సంస్థలు సప్త అశ్వ క్రియేటివ్స్ మరియు వైరా ఎంటర్టైన్మెంట్స్ ఒక ఆసక్తికర చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి కట్టిపడేసే ప్రీలుక్ పోస్టర్ విడుదలైంది. ఈ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారి, ట్రేడ్‌తో పాటు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ తొలిసారిగా సినిమాను సమర్పిస్తుండటం.. ఈ ప్రాజెక్ట్‌పై నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది. ఈ చిత్ర నిర్మాతలలో ఒకరైన భాను ప్రతాప గతంలో బన్నీ వాస్‌తో కలిసి తండేల్‌కి పని చేసి, బ్లాక్ బస్టర్‌ను అందించారు. ఈ ద్వయం ఆయ్, సింగిల్ వంటి సినిమాలతో తమ విజయ పరంపరను కొనసాగిస్తూ, ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను పెంచుతున్నారు. హాయ్ నాన్న వంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని అందించిన వైరా ఎంటర్టైన్మెంట్స్ సంస్థ చేతులు కలపడం ఈ ప్రాజెక్ట్‌కి అదనపు బలాన్ని చేకూరుస్తుంది. తాజాగా ఆవిష్కరించబడిన ఆసక్తికరమైన ప్రీలుక్ పోస్టర్.. ఉత్సుకతను రేకెత్తించడంతో పాటు, నవ్వులను చిందించేలా ఉంది. ఎరుపు రంగు టోపీలు, నీలిరంగు ముసుగులు ధరించి వరుసగా నిల్చొని ఉన్న కొందరు వ్యక్తులతో కూడిన ఈ పోస్టర్.. ఫన్, మిస్టరీ, మ్యాడ్ నెస్‌తో రోలర్‌కోస్టర్‌ను సూచిస్తుంది. జూన్ 6న ఫస్ట్ లుక్‌ని విడుదల చేయనున్నట్లు పోస్టర్ లో ప్రకటించిన నిర్మాతలు.. సరికొత్త వినోదాత్మక చిత్రాన్ని అందించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ చిత్రంతో విజయేంద్ర ఎస్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా.విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ సినిమాకి సోమరాజు పెన్మెత్స సహ నిర్మాత. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే, ఆర్ట్ డైరెక్టర్‌గా గాంధీ నడికుడికర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రాజీవ్ కుమార్ రామా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా శిల్పా టంగుటూరు వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఒక ప్రత్యేకమైన కథన శైలితో వినోదం యొక్క సరికొత్త రుచిని అందించడానికి సిద్ధమవుతోంది. ఆసక్తికరంగా రూపొందించిన ప్రీ లుక్ పోస్టర్ ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఫస్ట్ లుక్ విడుదలైన తర్వాత ఈ చిత్రంపై అంచనాలు మరో స్థాయికి వెళ్ళడం ఖాయమని చెప్పవచ్చు. జూన్ 6న ఫస్ట్ లుక్ విడుదల కానుంది. ప్రేక్షకుల ఎదురు చూపులకు తగిన ఫలితం అన్నట్టుగా నటీనటులను ఆవిష్కరిస్తూ ఉండే ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ అసలుసిసలైన మ్యాడ్ నెస్‌ను అందించనుంది.



# 'డకాయిట్' ఫైర్ థీమ్ రిలీజ్



అడివి శేష్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్‌ఇండియన్ థ్రిల్లర్ డకాయిట్. ఇటీవలే విడుదలైన ఫైర్ గ్లింప్స్ ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్ తో అదిరిపోయింది. నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. విజువల్‌గా ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. తాజాగా ఫైర్ థీమ్ రిలీజ్ చేశారు మేకర్స్. భీమ్స్ సిసిరోలియో ఫైర్ థీమ్‌ని పవర్ ఫుల్‌గా కంపోజ్ చేశారు. ఇది ఆడియన్స్‌కి ఒక మ్యూజికల్ ఫీస్ట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తోంది. అన్ని మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్‌లో వుంది. ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్. షానియల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని సుప్రియా యార్లగడ్డ నిర్మాతగా, అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం ఈ క్రిస్మస్, డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ విడుదల కానుంది. ఈ హాలిడే బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోందని చెప్పడం ఎలాంటి సందేహం లేదు. శేష్‌కు ఇది తొలి హాలిడే రిలీజ్ కావడం విశేషం.

# 'కుబేర' నుంచి సెకండ్ సింగిల్



ధనుష్, నాగార్జున హైలీ యాంటిసిపేటెడ్ యాక్షన్ ప్యాక్డ్ డ్రామా కుబేర టీం దూకుడుగా ప్రమోషన్స్ చేస్తోంది. తాజాగా రిలీజ్ చేసిన సెకండ్ సింగిల్ అనగనగ కథ సినిమా పవర్ ఫుల్ మోరల్ కోర్‌కి పర్ఫెక్ట్ మ్యూజిక్ ప్రజెంటేషన్‌ని అందిస్తోంది. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై అంచనాలని పెంచుతూ కొత్త సాంగ్ సినిమా సారాంశాన్ని తెలియజేస్తోంది. ఇది దురాశ, అవినీతి మధ్యలో చిక్కుకున్న దుర్బలమైన మానవత్వం ఇతివృత్తాలతో డీప్‌గా కనెక్ట్ అయ్యే సాంగ్. చార్ట్‌బస్టర్ మాస్ నంబర్‌లకు పేరు గాంచిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ అనగనగ కథని మనసుని కదిలించే ట్రాక్‌గా కంపోజ్ చేశారు. గేయ రచయిత చంద్రబోస్ ఆర్థిక అసమతుల్యత, డబ్బు అవినీతి ప్రభావం వంటి సమస్యలను పరిష్కరించడానికి లోతైన పదాలతో అందించిన సాహిత్యం అద్భుతంగా వుంది. ఈ పాట నైతిక దిక్సూచిగా, ప్రేక్షకులకు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతోంది. హైదే కార్తీ, కరీముల్లా వోకల్స్ ట్రాక్‌కు మరింత ఎనర్జీ నింపాయి. ధనుష్, నాగార్జున డిఫరెంట్ అవతార్స్‌లో కనిపించడం ఆకట్టుకుంది. వారి ఎక్స్‌ప్రెషన్స్ డిఫరెంట్ ఐడియాలజీని ప్రజెంట్ చేస్తున్నాయి. సంపద, హోదాపై వ్యామోహంతో ఉన్న సమాజం ఒత్తిళ్ల ద్వారా రూపొందించబడిన కాంప్లెక్స్ క్యారెక్టర్స్‌ని సూచించే స్నిప్పెట్‌లలో వారి పెర్ఫార్మెన్స్ ఎమోషనల్‌గా వుంది. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా, జిమ్ సర్బ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు నిర్మించిన ఈ చిత్రం జూన్ 20న థియేటర్లలోకి వస్తోంది.

# 'ప్రొడక్షన్ నంబర్ 3' షూటింగ్ పూర్తి

టిఎస్ఆర్ మూవీ మేకర్స్ సమర్పణలో ప్రొడక్షన్ నంబర్ 3గా రూపొందిన కొత్త చిత్రం షూటింగ్ విజయవంతంగా ముగిసింది. తిరుపతి శ్రీనివాసరావు నిర్మాణ సారథ్యంలో, ఆదినారాయణ పినిశెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకోనుంది. నటుడు హరికృష్ణ హీరోగా, భవ్యశ్రీ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా ప్రేమ, త్యాగం, కుటుంబ విలువలను ఆవిష్కరిస్తూ భావోద్వేగాలతో నిండిన కథాంశంతో రూపొందింది. సినిమాటోగ్రఫీ బాధ్యతలను ప్రభాకర్ రెడ్డి నిర్వహించగా, గౌతమ్ రవిరామ్ సంగీతం సినిమాకు ప్రాణం పోసింది. విజయ్ కందుకూరి రచించిన సంభాషణలు కథను మరింత బలపరిచాయి. ప్రేమ, త్యాగం, కుటుంబ బంధాలను ఆలంబనగా చేసుకున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక భావోద్వేగ అనుభవాన్ని అందించనుంది. షూటింగ్ పూర్తయిన సందర్భంగా నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మా బృందం అంకితభావంతో పని చేసింది. ఈ సినిమా అందరి హృదయాలను తాకుతుందని ఆశిస్తున్నాం అన్నారు. దర్శకుడు ఆదినారాయణ మాట్లాడుతూ, ప్రేక్షకులకు ఒక అర్థవంతమైన కథను అందించడమే మా లక్ష్యం అని తెలిపారు. త్వరలో విడుదల తేదీని, ఆసక్తికరమైన టైటిల్‌తో ప్రకటించనున్న చిత్ర బృందం, ప్రేక్షకుల నుంచి గొప్ప ఆదరణ ఆశిస్తోంది. బ్యానర్: టిఎస్ఆర్ మూవీ మేకర్స్, ప్రొడ్యూసర్: తిరుపతి. శ్రీనివాసరావు.







# ఒటిటికి 'దేవిక అండ్ డానీ'

జియోహాట్‌స్టార్, డిస్నీ+ హాట్‌స్టార్ నుంచి జియో హాట్ స్టార్‌గా పున: నిర్మితమై ఎప్పటికప్పుడు ప్రేక్షకులకు తిరుగులేని, బెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా హాట్‌స్టార్ స్పెషల్స్‌లో భాగంగా, ఈ ఓటీటీ ప్లాట్‌ఫామ్ దేవిక అండ్ డానీ అనే వెబ్ సిరీస్‌ను జూన్6 నుంచి అందిస్తుంది. ఈ వెబ్‌సిరీస్‌లో రీతూ వర్మ, సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, కోవై సరళ, సోనియా సింగ్, గోకరాజు రమణ, శివన్నారాయణ, వివా హర్ష, షణ్ముఖ్, అభినయ శ్రీ, మోనికా రెడ్డి, ఈశ్వర్య వుల్లింగల తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. బి.కిషోర్ దర్శకత్వంలో సుధాకర్ చాగంటి దీన్ని నిర్మించారు. జూన్6 నుంచి ఈ సిరీస్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హీరోయిన్ రీతూవర్మ మాట్లాడుతూ, వెబ్ సిరీస్ చేయాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నాను. ఔట్ ఆఫ్ ది బాక్స్ కాన్సెప్ట్ వస్తే చేద్దామనుకున్నాను. ఆ సమయంలో దేవిక అండ్ డానీ వంటి నిజాయతీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇలాంటి ఓ కథను నమ్మి ప్రొడ్యూస్ చేసిన మా సుధాకర్‌గారికి థాంక్స్. ఆయన మంచి సినిమాలను, సిరీస్‌లను అందించాలనే ఉద్దేశంతో జాయ్ ఫిల్మ్స్ బ్యానర్‌ను స్టార్ట్ చేశారు. ఇంకా ఇలాంటిసిరీస్‌లు, సినిమాలను ఎన్నింటినో చేయాలని కోరుకుంటున్నాను. డైరెక్టర్ కిషోర్‌గారు చాలా సరదాగా ఉండే వ్యక్తి. ఫోకస్‌గా ఉంటారు. వెంకట్ దిలీప్‌గారు మిస్టర్ పర్‌ఫెక్ట్. ఇప్పుడు స్క్రీన్‌పై చూస్తుంటే ఆయన ఎంత గొప్పగా ఆలోచించారో అర్థమవుతుంది. మా డానీ సూర్య ఎంతో హార్డ్ వర్కింగ్ పర్సన్. చాలా ఇన్‌వాల్వ్ అయ్యి నటించాడు. సుబ్బు పాత్రలో నటించిన శివ కందుకూరి తన పాత్రలో ఒదిగిపోయారు. సుబ్బరాజు, కోవైసరళ సహా ఎంటైర్‌టీమ్‌కు థాంక్స్. నందిని ఎంతో హార్డ్ వర్క్ చేసింది. తనకు స్పెషల్ థాంక్స్. చాలా మంది అమ్మాయిలకు చుట్టు పక్కల ఉండేవాళ్లు నువ్వు ఇది చేయలేవు అని చెప్పి డిస్కరేజ్ చేస్తుంటారు. కానీ అలాంటి వారికి ఈ సిరీస్ ఓ నమ్మకాన్ని కలిగిస్తుంది. మా సిరీస్ దేవిక అండ్ డానీ జూన్6 నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది అన్నారు. సూర్యవశిష్ట మాట్లాడుతూ, సాధారణంగా ఊర్లలో ఉండే అమ్మాయిలకు చాలా ఇబ్బందులుంటాయి. ఈ పని చేయాలని, ఆ పని చేయకూడదని అంటుంటారు. అలాంటివాళ్లు బయటకు వెళితే ఎలా మారుతారనే ఓ విషయాన్ని చక్కగా దేవిక అండ్ డానీలో చూపించారు. దేవిక అనే అమ్మాయి జీవితాన్ని డానీ, సుబ్బు లాంటి పాత్రలు ఎలా మార్చాయనేది కూడా ఇందులో చూడొచ్చు. తప్పకుండా ఈ సిరీస్ అందరికీ నచ్చుతుంది. నిర్మాత సుధాకర్ అరుదైన వ్యక్తి. మా డైరెక్టర్ కిషోర్‌గారు మా ఫ్యామిలీ మెంబర్‌లా మాతో కలిసిపోయారు. సినిమాటోగ్రాఫర్ దిలీప్ ఫ్రేమింగ్, లైటింగ్ సూపర్బ్. నందినిగారు బిహైండ్ ది సీన్స్ ఎంతో కష్టపడ్డారు. ఫ్రెష్ కంటెంట్‌ను అందిస్తోన్న జియో హాట్‌స్టార్‌కి థాంక్స్. రీతూవర్మ చాలా మంచి కోస్టార్. శివ కందుకూరి అయితే నా బ్రదర్‌లా మారిపోయారు. తను అద్భుతంగా నటించాడు. డానీ పాత్రలో చాలా షేడ్స్ ఉంటాయి. ఆడియెన్స్‌కు అన్నీ పాత్రలు చక్కగా కనెక్ట్ అవుతాయి అన్నారు. శివ కందుకూరి మాట్లాడుతూ, వెబ్ సిరీస్ అంటే సాధారణంగా ఎంత వల్గర్ ఉందనే దాని గురించి మనం మాట్లాడుతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో దేవిక అండ్ డానీ వంటి క్లీన్ స్క్రిప్ట్‌ను యాక్సెప్ట్ చేయటం గొప్ప విషయం. మంచి వేల్యూస్ ఉన్న స్క్రిప్ట్‌ను ఒప్పుకున్నందుకు జియో హాట్‌స్టార్ వారికి ధన్యవాదాలు. మంచి కంటెంట్‌ను అందించటానికి వారు ముందుకొచ్చారు. మా నిర్మాత సుధాకర్‌గారికి థాంక్స్. సినిమాకు ఏమాత్రం తగ్గకుండా గొప్ప టెక్నికల్ వేల్యూస్‌తో సిరీస్‌ను రూపొందించారు. ఇందులో నేను సుబ్బు అనే పాత్రను పోషించాను. దేవిక అనే అమ్మాయి జీవితంలో వచ్చే ప్రతీ పాత్ర ఎలా ట్రావెల్ చేసిందో ఇందులో మనం చూడొచ్చు. సుబ్బుఅనే ఫన్నీ పాత్రను చేయటాన్ని ఎంజాయ్ చేశాను. నాపై నమ్మకంతో నాకు ఇంత మంచి పాత్ర ఇచ్చిన మా డైరెక్టర్ కిషోర్‌గారికి థాంక్స్. మా అందరినీ ఇంత బాగా చూపించిన మా సినిమాటోగ్రాఫర్ వెంకట్ దిలీప్‌గారికి థాంక్స్. దేవికపాత్రను రీతూవర్మ గొప్పగాచేసింది. ఆమె ఇంతకుముందు చాలా మంచి పాత్రల్లో మనకు కనిపించింది.



# యష్ రాజ్ ఫిల్మ్స్ 'సయ్యారా'

యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణంలో మోహిత్ సూరి తెరకెక్కించిన చిత్రం సయ్యారా. వైఆర్ఎఫ్ బ్యానర్ నుంచి వచ్చే ప్రేమ కథా చిత్రాలకు ఉండే ఫాలోయింగ్, క్రేజ్ అందరికీ తెలిసిందే. ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగానే ఈ సయ్యారా చిత్రాన్ని రూపొందించారు. అహాన్ పాండేను హిందీ చిత్ర పరిశ్రమకు తోనే హీరోగా పరిచయం చేయనున్నారు. రీసెంట్‌గా టీజర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. టీజర్ విడుదలైనప్పటి నుంచి 2025లో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదరుచూసే రొమాంటిక్ మూవీగా మారింది సైయారా. ఓ వైపు మోహిత్ సూరి, మరోవైపు యష్‌రాజ్ ఫిల్మ్స్ ఇద్దరూ అద్భుతమైన ప్రేమకథలను రూపొందించటంలో సుప్రసిద్ధులు. వీరిద్దరి కలయికలో ఇప్పుడు వస్తున్న ప్రేమకథా చిత్రం సైయారాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. హీరోహీరోయిన్ మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటోంది. ఈరోజున యష్‌రాజ్‌ఫిల్మ్స్ సయ్యారా మూవీ నుంచి టైటిల్ ట్రాక్‌ను విడుదల చేసింది. ఐదేళ్ల నుంచి ఎంతో జాగ్రత్తగా సేకరించి, శ్రద్ధగా రూపొందించిన పాటలు, ఆలోచనలు, స్వరాలన్నీ ఈ సినిమాలో ఉన్నాయని డైరెక్టర్ మోహిత్ సూరి పేర్కొన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, నాకు ఎంతో దగ్గరైన స్నేహితులకు మాత్రమే తెలిసిన విషయమేమంటే నేను కొత్త మ్యూజిక్ డైరెక్టర్స్, సింగర్స్‌ని కలవటానికి ఇష్టపడుతుంటాను. పుస్తకాలను ఎంతో ఇష్టంగా చదివేవాళ్లు పుస్తకాలను ఎలాగైతే సేకరిస్తారో నేను అలాగే పాటలను, స్వరాలను సేకరిస్తుంటాను. సయ్యారా సినిమా విషయానికి వస్తే నేను ఐదేళ్లుగా సేకరించిన పాటలు, ఆలోచనలు, స్వరాలన్నీ ఈ ఆల్బమ్‌లో ఉన్నాయి. మనసుని తాకేలా, సరికొత్త, ఆహ్లాదకరమైన ఆల్బమ్‌ను సయ్యారా సినిమాతో అందించాలనుకుంటున్నాను. కొత్తవారితో చేస్తున్న ఈ సినిమాలో పాటలన్నీ.. సరికొత్త రొమాంటిక్ ఆల్బమ్‌ను సిద్ధం చేయాలనుకుని చేసినవే. ఈ పాటలు నా హృదయానికెంతో దగ్గరైనవి. ప్రతీ పాట నాకెంతో ప్రత్యేకమైనది. ప్రమోషన్స్‌లో భాగంగా ముందుగా సయ్యారా టైటిల్ ట్రాక్‌ను విడుదల చేశాం. ఈ పాటలో ప్రేమ, ఆర్ద్రత, ఓ ఆత్మ ఉంటుంది. ఈ పాటతో నేను వెంటనే ప్రేమలో పడ్డాను. సయ్యారా టైటిల్ ట్రాక్‌తో పాటు ఫహీమ్ అబ్దుల్లా, అర్సలాన్ నిజామి అనే ఇద్దరు అత్యంత ప్రతిభావంతమైన భారతీయ సంగీత దర్శకులు, గాయకులను (కాశ్మీర్ నుండి) బాలీవుడ్‌కు పరిచయం చేయబోతున్నాం. ఈ ట్రాక్‌ను ప్రతిభాశాలి తనిష్క్ బాగ్చీ స్వరపరిచారు. ఫహీమ్, అర్సలాన్‌ను పరిచయం చేసినందుకు ఆయనకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇర్షాద్ కామిల్ ఈ పాటకు అందమైన సాహిత్యాన్ని అందించారు. సయ్యారా మొదటి పాటపై పని చేసిన వాళ్లంతా అద్భుతమైన ప్రతిభ కలిగిన కళాకారులు.



## మహిళల హాకీ టోర్నీలో..

# భారత్ విక్టరీ

### ఉరుగ్వేపై 1-3తో గెలుపు

**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల నాలుగు దేశాల హాకీ టోర్నమెంట్‌లో భారత్ జట్టు ఘన విజయం సాధించింది. తమ ఐదవ మ్యాచ్‌లో 2-2తో డ్రాగా ముగిసిన తర్వాత, నిర్ణీత సమయంలో ఉరుగ్వేపై షూటౌట్‌లో భారత్ 3 -1 తేడాతో విజయం సాధించింది. అర్జెంటీనాలోని రోసారియోలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో వైస్ కెప్టెన్ హినా (10వ నిముషం) మరియు లాల్రిన్‌పుయి (24వ నిముషం) మ్యాచ్ ప్రారంభంలోనే భారత్‌ను నియంత్రణలోకి తెచ్చారు, గీతా, కనికా, లాల్తాంట్లుగి షూటౌట్‌లో తమ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విజయాన్ని ఖాయం చేశారు. 10వ నిమిషంలో హినా గోల్ చేయడంతో భారత్ బలమైన ఆరంభాన్ని అందించింది. ఆ తర్వాత 24వ నిమిషంలో లాల్రిన్‌పుయి ఆధిక్యాన్ని రెట్టింపు చేసి హాఫ్ టైం ముగిసే సమయానికి భారతదేశానికి 2-0 ఆధిక్యాన్ని అందించింది. అయితే, చివరి క్వార్టర్‌లో ఉరుగ్వే తిరిగి పుంజుకుంది. 54వ నిమిషంలో ఇనెస్ డి పొసాడాస్ ఒక గోల్ కొట్టింది. మూడు నిమిషాల తర్వాత మిలాగ్రోస్ సీగల్ గోల్ చేసి స్కోరును 22తో సమం చేసింది. షూటౌట్‌లో, గీత, కనికా మరియు లాల్తాంట్లుగి వరుసగా మూడు గోల్స్ చేయడంతో భారత్ విజయపథకంలో నడిచింది. ఉరుగ్వే కేవలం ఒక గోల్ గోల్స్‌కు పరిమితం అయింది. ఇక ఆదివారం జరిగే మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు ఆతిథ్య అర్జెంటీనాతో తలపడనుంది.



# సెమీఫైనల్స్‌కు స్వియాటెక్

### ఎలినాపై 6-1, 7-5 తేడాతో గెలుపు




**న్యూఢిల్లీ:** ప్రపంచ ఐదవ నంబర్ ర్యాంకర్, పోలెండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్ వరుసగా నాలుగోసారి రోలాండ్ గారోస్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. 2020 తర్వాత తొలిసారి క్లే టైటిల్ లేకుండా రోలాండ్ గారోస్‌లోకి అడుగుపెట్టినప్పటికీ స్వియాటెక్ ఇప్పుడు ఐదవ ఫ్రెంచ్ ఓపెన్ కిరీటానికి రెండు విజయాల దూరంలో ఉంది. దీంతో పారిస్‌లో తన విజయ పరంపరను 26వ మ్యాచ్‌కు విస్తరించింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఉక్రెయిన్‌కు చెందిన ఎలినా స్విటోలినాను 6-1, 7-5 తేడాతో క్వార్టర్ ఫైనల్ పోరులో అద్భుతమైన ఆటతో ఓడించింది. ఈ విజయంతో ఫ్రెంచ్ ఓపెన్‌లో వరుసగా 25 కంటే ఎక్కువ సింగిల్స్ విజయాలు సాధించిన ఐదవ క్రీడాకారిణిగా స్వియాటెక్ నిలిచింది. మొదటి సెట్‌లో స్విటోలినాకు 3 బ్రేక్ పాయింట్లు ఉన్నప్పటికీ స్వియాటెక్ వెనక్కి తగ్గింది. రెండో సెట్‌లో మాత్రం పూర్తిగా భిన్నమైన పోరాటం చేసింది. ఈ సీజన్‌లో 16 విజయాలతో రూయెన్, మాడ్రిడ్, రోమ్‌లలో క్లే కోర్ట్ మ్యాచ్ విన్ లీడర్‌గా మ్యాచ్‌లోకి ప్రవేశించిన ఉక్రెనియన్ స్విటోలినా స్వియాటెక్‌ను చివరి వరకూ తీసుకెళ్లింది. ఆమె 3-1తో ఆధిక్యంలో కొనసాగింది. రెండవ సెట్‌ను 5-4తో కైవసం చేసుకుని రెండు పాయింట్లు సాధించింది. కానీ గేర్ మార్చిన స్వియాటెక్ రెండవ సర్వ్‌ను క్రాస్‌కోర్ట్ ఫోర్ హ్యాండ్ రిటర్న్‌తో 6-5తో బ్రేక్ చేసింది. కొన్ని క్షణాల తర్వాత మ్యాచ్ తన రాకెట్‌పై ఉండగా, ఆమె వరుసగా రెండు ఏస్‌లను సంధించి మ్యాచ్‌లో రెండవ, మూడవ టర్న్‌లో 1 గంట 41 నిముషాల్లో పోటీని ముగించింది. ఆమె బలీయమైన ప్రత్యర్థిని ఎదుర్కోనుంది. ప్రస్తుత ప్రపంచ నెంబర్ 1 అరినా సబలెంకాతో స్వియాటెక్ తలపడనుంది.

## ఇండోనేసియా ఓపెన్‌లో

# సతీష్-ఆద్య జోడీపై భారత్ ఆశలు

### రోహన్-రుత్విక, ఆశిత్-అమృత, కపిల-తనీషా ఓటమి

**న్యూఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో సతీష్ కుమార్ కరుణాకరన్-ఆద్య వరియత్ జోడీ మినహా మిగిలిన భారత్ జట్లన్నీ నిష్క్రమించాయి. దీంతో మిక్స్‌డ్ డబుల్స్‌లో కరుణాకరన్-వరియత్ జోడీ భారత్ ఆశలను సజీవంగా ఉంచింది. బుధవారం జరిగిన ఈ ఈవెంట్‌లో ఇతర భారతీయ జంటలు తదుపరి రౌండ్‌కు చేరుకోలేకపోయారు. ఇండోనేషియా ఓపెన్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్ జంట సతీష్ కుమార్ కరుణాకరన్-ఆద్య వరియత్ మిక్స్‌డ్ డబుల్స్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది, అయితే ప్రారంభ ఓటములతో డ్రాలో ఉన్న ఇతర భారత జంటలన్నీ నిష్క్రమించాయి. 45 నిమిషాల పాటు జరిగిన కఠినమైన తొలి రౌండ్ పోటీలో సతీష్ మరియు వరియత్ 15-21, 21-16, 21-17 తేడాతో చైనీస్ తైపీకి చెందిన యే హాంగ్‌వీ మరియు నికోల్ గొంజాలెస్ చాన్‌ను ఓడించారు. కానీ ఈ ఈవెంట్‌లో ఇతర భారత జంటలు తదుపరి రౌండ్‌కు చేరుకోకపోయాయి. అదేవిధంగా మరో భారత్ ద్వయం రోహన్ కపూర్-గద్దె రుత్విక శివాని 14-21, 9-21 తేడాతో జపాన్ జోడీ యుచి షిమోగామి-సయాకా హోబారా చేతిలో ఓడిపోయారు. ఇక డెన్మార్క్‌కు చెందిన మ్యాడ్స్ వెస్టర్‌గార్డ్-క్రిస్టిన్ బుష్‌ల చేతిలో 15-21, 9-21తో భారత్ జంట ఆశిత్ సూర్య, అమృత ప్రముతేష్‌లు ఓడిపోయారు. అలాగే ఇంకో భారత్ ద్వయం ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో కూడా అదే విధిని ఎదుర్కోవలసి వచ్చింది, వారు మలేషియాకు చెందిన రెండవ సీడ్ టాంగ్ జీ చెన్-ఈ వీ తోహ్ చేతిలో 11-21, 21-16, 14-21 తేడాతో ఓడిపోయారు.






## ఐపిఎల్

# హీరోస్

### ఆరెంజ్ క్యాప్ విజేతగా సుదర్శన్

### పర్పుల్ క్యాప్ దక్కించుకున్న ప్రసిద్ధ్

### చెన్నై సూపర్ కింగ్స్‌కు ఫెయిర్ ప్లే అవార్డు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025 సీజన్ అద్భుతంగా ముగిసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ తొలి ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. ఈ సీజన్‌లో వ్యక్తిగత ప్రదర్శనలతో మెరిసిన పలువురు ఆటగాళ్లకు, అలాగే కొన్ని జట్లకు అవార్డులు లభించాయి. అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్, అత్యధిక వికెట్లు తీసిన బౌలర్, అలాగే అత్యంత విలువైన ఆటగాడు, ఎమర్జింగ్ ప్లేయర్ వంటి వివిధ అవార్డులను పలువురు ఆటగాళ్ళు, టీమ్‌లు దక్కించుకున్నాయి. గుజరాత్ టైటాన్స్ తరపున ఆడిన సాయి సుదర్శన్, ఈ సీజన్‌లో తొలిసారి ఆరెంజ్ క్యాప్ విజేతగా నిలిచాడు. అతను 15 ఇన్నింగ్స్‌లలో 759 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. గుజరాత్ టైటాన్స్ ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ తొలిసారిగా పర్పుల్ క్యాప్ విజేత అయ్యాడు. ఈ సీజన్ లో అత్యధికంగా 25 వికెట్లు పడగొట్టాడు. గుజరాత్ టైటాన్స్‌కు చెందిన సాయి సుదర్శన్ ఎమర్జింగ్ ప్లేయర్‌గా ఎంపికయ్యాడు. ఈ సీజన్‌లో అతను అత్యధిక పరుగులు సాధించాడు. అత్యధిక ఫోర్లు కొట్టాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఫెయిర్ ప్లే అవార్డును గెలుచుకుంది. ఈ సీజన్‌లో ఈ జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచినప్పటికీ, ఫెయిర్‌గా ఆడటంలో ముందంజలో ఉంది. ముంబై ఇండియన్స్‌కు చెందిన సూర్యకుమార్ యాదవ్ అత్యంత విలువైన ఆటగాడిగా నిలిచాడు.
అతను 16 మ్యాచ్‌ల్లో 717 పరుగులు చేశాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ జాబితాలో రెండవ స్థానంలో ఉన్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన వైభవ్ సూర్యవంశీ సూపర్ స్ట్రైకర్‌గా ఎంపికై అవార్డును గెలుచుకున్నాడు ఈ బ్యాట్స్‌మన్ 206.55 స్ట్రైక్ రేట్‌తో 252 పరుగులు చేశాడు. కేవలం 14 ఏళ్ల వయసులో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టిన వైభవ్, గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లో సెంచరీ చేసి చరిత్ర సృష్టించాడు. అతని స్ట్రైక్ రేటు 207గా నమోదైంది. ఈ అవార్డుతో పాటు అతనికి ఒక కారు కూడా బహుమతిగా లభించింది. గుజరాత్ టైటాన్స్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అత్యధిక డాట్ బాల్స్ వేసిన ఘనతను పొందాడు. ఈ సీజన్‌లో అతను 15 మ్యాచ్‌ల్లో 151 డాట్ బాల్స్ వేశాడు. లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడిన నికోలస్ పూరన్, అత్యధిక సిక్సర్లు కొట్టినందుకు అవార్డును అందుకున్నాడు. ఈ సీజన్‌లో అతను 40 సిక్సర్లు కొట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన కమిందు మెండిస్ అత్యుత్తమ క్యాచ్‌గా అవార్డును అందుకున్నాడు.అతనుచెన్నై సూపర్ కింగ్స్‌కు చెందిన డెవాల్డ్ బ్రెవిస్ క్యాచ్‌ను ఒంటి చేత్తో పట్టుకున్నాడు. ఈ ఐపీఎల్-2025లో అత్యధిక ఫోర్లు బాదిన ఆటగాడిగా సాయి సుదర్శన్ అవార్డును అందుకున్నాడు. ఈ సీజన్‌లో అతను 88ఫోర్లు బాదాడు. ఈసీజన్‌లో అత్యధిక ఫాంటసీ పాయింట్లు సేకరించినందుకు అవార్డును కూడా అందుకున్నాడు.

# నార్వే చెస్‌లో గుకేష్ ఓటమి

### మహిళల్లో ఆధిక్యంలో హంపి




**న్యూఢిల్లీ:** నార్వే చెస్-2025 టోర్నమెంట్‌లో అమెరికన్ గ్రాండ్‌మాస్టర్ హికారు నకమురా ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ క్లాసికల్ విజయాల పరంపరను బద్దలు కొట్టాడు. మహిళల విభాగంలో కోనేరు హంపి ఏకైక ఆధిక్యంలో ఉంది. నార్వేలో బుధవారం జరిగిన టోర్నీలో గుకేష్‌ను ఓడించి 3 పాయింట్లు సాధించాడు. మాజీ నార్వే చెస్ ఛాంపియన్ నకమురా తన ప్రత్యర్థిపై విజయాన్ని సాధించాడు. దీంతో భారత ఆటగాడి చేతిలో రౌండ్ 3లో ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నాడు. టోర్నమెంట్‌లో నిరాశాజనకమైన ప్రారంభం తర్వాత తిరిగి తన ఉత్సాహాన్ని పొందిన గుకేష్, వరుసగా 6 మరియు 7 రౌండ్లలో ప్రపంచ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సెన్ మరియు ఎరిగైసిలను ఓడించాడు. అయితే ఈ సారి మాత్రం ఇంకా రెండు రౌండ్లు మిగిలి ఉండగా, గుకేష్ 11.5 పాయింట్లతో నకమురాతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికన్ గ్రాండ్ మాస్టర్ కరువానా, ఎరిగైసి చేతిలో ఓడిపోయినప్పటికీ, 12.5 పాయింట్లతో ఆధిక్యంలో ఉన్నాడు. ఆర్మగెడాన్ టైబ్రేక్‌లో చైనాకు చెందిన వీయి చేతిలో ఓడిపోయిన కార్ల్‌సెన్ 12 పాయింట్లతో రెండవ స్థానంలో ఉండగా, ఎరిగైసి 10.5 పాయింట్లతో ఐదవ స్థానంలో ఉన్నాడు. మరోవక్క కోనేరు హంపి రెండు రౌండ్లు మిగిలి ఉండగానే ఆధిక్యాన్ని పొందింది. స్పానిష్ ఇంటర్నేషనల్ మాస్టర్ సారా ఖాడెమ్‌ను ఓడించింది. దీంతో హంపి 13.5 పాయింట్లతో, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ చైనాకు చెందిన జు వెంజున్ కంటే ఒక పాయింట్ ముందంజలో ఉంది. ఇక జు యొక్క ఆరు మ్యాచ్‌ల విజయాల పరంపరను ఆర్మగెడాన్ టైబ్రేక్‌లో 9.5 పాయింట్లతో ఐదవ స్థానంలో ఉన్న ఆర్. వైశాలి బద్దలు కొట్టింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## వాణిజ్యం

**ముంబై, జూన్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల మధ్య ఉద యం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు రోజంతా లాభాల్లోనే ట్రేడయ్యాయి. దీంతో వరుసగా మూడురోజులు నష్టాల్లో ముగి సిన సూచీలకు బుధవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 80,777.65 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఓ మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచి ఇంట్రాడేలో 80,705.18 81,087.29 మధ్య కదలాడింది. ప్రధాన షేర్లలో కొనుగోళ్లతో రాణించిన సూచి చివరకు 260 పాయింట్ల లాభంతో 80,998 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 24,644.25 వద్ద గరిష్ఠాన్ని తాకిన నిఫ్టీ చివరకు 77 పాయింట్ల లాభంతో 24,620.20 వద్ద ముగిసింది. ఎటర్నల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టాటా స్టీల్, హెచ్‌యూఎల్, ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. బజాజ్‌ఫిన్ సర్వ్, యాక్సిస్ బ్యాంక్, టీసీఎస్, టైటాన్, ఎల్అండ్‌టీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎస్‌బీఐ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.93 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 3,387 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ప్రధాన బోర్డు నుంచి వచ్చిన స్కోడా ట్యూబ్స్ ఐపీఓకు షేర్లు నేడు స్టాక్ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. ఇష్యూ ధర 140 కాగా ఆ ధర వద్దే షేర్లు లిస్ట్ అయ్యాయి. ఇంట్రాడేలో 5 శాతం షేర్లు రాణించాయి. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్‌ఎస్ఈలో కంపెనీషేర్లు 5శాతం లాభంతో రూ.147 వద్ద ముగిశాయి. ఎస్ఎంఈ విభాగం నుంచి వచ్చిన నెప్ట్యూన్ పెట్రో కెమికల్ షేర్లు దలాల్‌స్ట్రీట్‌లో లిస్ట్‌అయ్యాయి. ఎన్‌ఎస్ఈలో 9 శాతం ప్రీమియంతో స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఎంట్రీ ఇచ్చా యి. ఇష్యూ ధర రూ.122 కాగా ఎన్‌ఎస్ఈలో రూ.132.75 వద్దట్రేడింగ్ మొదలు పెట్టాయి. ఇంట్రాడేలో రాణించిన షేర్లు మార్కెట్ ముగిసే సమయానికి ఎన్‌ఎస్ఈ లో 14శాతం లాభం తో రూ.139 వద్ద ముగి శాయి.



## సరిహద్దు దేశాలకు ఎఫ్‌డిఐలో ఎలాంటి మార్పుల్లేవ్!

**న్యూఢిల్లీ, జూన్ 4:** భారత్‌తో సరిహద్దులు పంచుకుంటున్న దేశాలకు సంబంధించి విదేశీ ప్రత్యేక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) కేంద్ర ప్రభుత్వం మరో సారి స్పష్టతనిచ్చింది. ఈ పెట్టుబడులకు సంబంధించి ప్రస్తుతం అనుసరిస్తున్న విధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదని సంబంధిత అధికారిక వర్గాలు వెల్లడించాయి. చైనా నుంచి ఎఫ్‌డీఐ దరఖాస్తులను ఎలాంటి పరిశీలన లేకుండానే అనుమతిస్తున్నారంటూ వార్తలు వస్తోన్న వేళ కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఈ మేరకు స్పందించాయి. భారత్‌తో భూ సరిహద్దు పంచుకుంటున్న దేశాల నుంచి పెట్టుబడులకు సంబంధించి 2020లో కేంద్రం ఓ నోట్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం.. ఆయా దేశాల పెట్టుబడిదారులు ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాతే పెట్టుబడులు పెట్టేలా షరతు విధించింది. భారత్‌తో భూ సరిహద్దు పంచుకుంటున్న చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భూటాన్, నేపాల్, మయన్మార్, ఆఫ్ఘనిస్థాన్‌లకు సమానంగా వర్తిస్తుందని నోట్‌లో పేర్కొంది. ఈ దేశాల నుంచి వచ్చే అన్ని ఎఫ్‌డీఐ ప్రతిపాదనల పరిశీలన, అనుమతుల మంజూరు అంతా ఒకే




ప్రక్రియలో జరుగుతుందని తెలిపింది. ఈ నోట్ విడుదల చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఎఫ్‌డీఐలో ఎలాంటి సవరణలు చేయలేదు. ప్రస్తుతం పెట్టుబడుల విషయంలో ఎలాంటి మార్పుల్లేవని సమాచారం. విదేశీ పెట్టుబడిదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించేందుకు హోం కార్యదర్శి నేతృత్వంలోని మంత్రిత్వ కమిటీ బాధ్యత వహిస్తోంది.

## వికసిత్ భారత్‌కు 9శాతం వృద్ధి తప్పదు: రఘురామ్ రాజన్

**ముంబై, జూన్ 4:** 2047 నాటికి భారత్ వికసిత్ దేశంగా మారాలనుకుంటే 8, 8.5నుంచి 9శాతం వృద్ధి అవసరమని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ ఆర్థిక వేత్త రఘురామ్ రాజన్ తెలిపారు. అందుకు కారణంగా మనది ఇప్పటికీ పేద దేశమేనని అన్నారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, అనేక అంశాల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థ అనిశినచతిని ఎదుర్కొంటోంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ భారత్ బలమైన జిడిపి గణాంకాలను నమోదు చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం నాలుగవ త్రైమాసికంలో భారత జిడిపి 7.4శాతంగా ఉంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి 6.5శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ గణాంకాలు అనేక దేశాల ఆర్థికవ్యవస్థల కంటే చాలా ఎక్కువ. ప్రస్తుత ఈ వృద్ధి చాలా ముఖ్యమైనదే, కానీ ఎన్నికల వల్ల ప్రభుత్వ వ్యయానికి అవాంతరాలు ఎదురవడం, ఇతర గణాంకాల్లో ఒడుదుడుకులు ఉండడం వల్ల ఇది సరిపోదు. ఇంకా చాలా సాధించాల్సి ఉంది. పెట్టుబడులు వచ్చేందుకు మరిన్ని చర్యలు, వినియోగం పెంచే నిర్ణయాలు, దేశీయ-విదేశీ వ్యాపారాలు భారత్‌వైపు చూసే ధోరణిని కొనసాగించే ప్రయత్నాలు, అధిక వృద్ధిని కొనసాగించే వ్యూహం అవసరమని ఆయన వెల్లడించారు. భారత జిడిపి జపాన్‌ను దాటి నాలుగవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించడంపై స్పందించిన రఘురామ్ రాజన్, ఈ మైలురాయిని అందుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. కానీ మరింత స్థిరమైన లక్ష్యాలు ఏర్పరచుకోవాలని అన్నారు. ఇతర దేశాలను దాటి అతిపెద్ద జిడిపి దేశంగా మారుతుండడం గర్వంగా ఉంది. రాబోయే సంవత్సరాలలో జర్మనీని కూడా దాటగలం. బహుశా మరో 1-2 యేళ్లలో ఇది సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో జిడిపి ర్యాంకింగ్‌లను నిజమైన ఆర్థిక పురోగతిగా భావించవద్దని ఆయన హెచ్చరించారు. మారకపు రేటు ఈ హెచ్చుతగ్గులను ప్రభావితం చేస్తాయి. జపనీస్ యెన్ బలంగా ఉంది. ఈ అంశాన్ని తేలిగ్గా తీసుకోవడానికి లేదు. మనం ఈదేశాల కంటే చాలా పేదవాళ్లం. సగటు పౌరుడికి మనం ఎంత ధనవంతులు అనేది ముఖ్యం. జిడిపి గణాంకాల హెచ్చు తగ్గులు కాదు. ఎందు కంటే మనం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశం. కాబట్టి సామాన్య పౌరుడు పేదవాడిగా ఉన్నా సరే, మొత్తం జిడిపి ఎక్కువగా ఉంటుంది.



## మైక్రోసాఫ్ట్‌ను దాటేసిన ఎన్విడియా..

**వాషింగ్టన్, జూన్ 4:** ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా ఎన్విడియా అవత రించింది. మెరుగైన త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో షేర్లు రాణిస్తున్నాయి. మంగళవారం ట్రేడింగ్‌లో కంపెనీ షేర్లు 3.4 శాతం లాభపడ్డాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 3.45 లక్షల కోట్ల డాలర్లకు (సుమారు రూ.296.22 లక్షల కోట్లు) చేరింది. ఇప్పటివరకు ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీల్లో మొదటి స్థానం లో ఉన్న మైక్రోసాఫ్ట్ ప్రస్తుతం రెండో స్థానంలో నిలిచింది. కృత్రిమ మేధ రంగంలో బలమైన స్థానాన్ని కొనసాగిస్తూ మార్కెట్ విలువను గణనీయంగా పెంచుకోవడంతో ఎన్విడియా ఈ ఘనత సొంతం చేసుకుంది.ఎన్విడియా ఏప్రిల్‌తో ముగిసిన తొలి త్రైమాసిక ఫలితాల్నిప్రకటించింది. కంపెనీ ఆదాయం 44.1 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ.3.78 లక్షల కోట్లుగా) నమోదైంది. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే 12 శాతం, గతేడాది ఇదే సమయంలో నమోదైన ఆదాయంతో పోలిస్తే 69 శాతం వృద్ధి చెందింది. వాణిజ్య ఆంక్షలు, కఠిన నిబంధ నలు ఉన్నప్పటికీ ఎన్విడియా మెరుగైన వృద్ధిని నమోదు చేసింది. కేవలం చిప్‌ల తయారీకే పరిమితం కాకుండా ఏఐకి సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా నిర్మిస్తోంది. రానున్న నాలు గేళ్లలో సుమారు అర ట్రిలియన్ డాలర్ల విలువైన ఏఐ సూపర్ కంప్యూటర్లు, డేటా సెంటర్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.